RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 | సంచిక : 43 | గుంటూరు | సోమవారం, ఏప్రిల్ 08, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

# ప్రపంచ ప్రఖ్యాత రాజకీయ నాయకుడు చంద్రబాబు.

- దేశ విదేశాల్లో ఐటి ఉద్యోగులకు పునాదులు వేసింది టీడీపీ.
- యువతను పెడదోవ పట్టిస్తున్న చెవిరెడ్డి కుటుంబం.
- అరాచక శక్తులు నుంచి చంద్రగిరిని కాపాడుకోవాలి.
- మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమంలో పులివర్తి నాని వెల్లడి.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి): ప్రపంచ ప్రఖ్యాత రాజకీయ నాయకుడు పుట్టిన గడ్డ చంద్రగిరి అని అలాంటి చోట నుండి పోటీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆదివారం బెంగుళూరులో నిర్వహించిన "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమానికి పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి ప్రవాసాంధ్రులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐటీ సంస్థల్లో ఎందరో ఉద్యోగాలు చేస్తున్నారంటే కారణం ఆనాడు ఐటి రంగానికి ఆయన వేసిన పునాదులే కారణమన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా చంద్రబాబు నాయుడు ను జైలుకు తరలిస్తే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటి ఉద్యోగులు ఎలా స్పందించారో అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకపోయినా బస్సు లో పర్యటిస్తూ పాలన సాగించిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచి ఆయనను ఫాలో అవుతూ వచ్చానని తెలిపారు. 28 సెప్టెంబర్ 2018లో నన్ను చంద్రగిరి అభ్యర్థిగా ప్రకటించారు. ఎన్నికలకు 30 రోజులు ఉన్నా నియోజకవర్గం మొత్తం పర్యటించి ప్రజల సమస్యల్ని తెలుసుకున్నాను. దొంగ ఓట్లు, విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ఓడించారు. ఓటమి చెందినా కృంగిపోకుండా ఆ నాటి నుండి ప్రజల్లోనే తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని చెప్పారు. నా సతీమణి, నా కుమారుడు అండగా నిలబడ్డారు. ఎమ్మెల్యే దగ్గర ఎన్ని కోట్లు ఉన్నా కార్యకర్తల ప్రేమను పొందలేక పోతున్నాడు. కార్యకర్తలు చూపిస్తున్న ప్రేమే నా బలం, నా ఆస్తి అని పేర్కొన్నారు. తుడా ను అడ్డం పెట్టుకున్న ఎమ్మెల్యే వేల కోట్లు దోచేశారని ఆరోపించారు. కాంట్రాక్టర్ల దగ్గర అక్రమంగా వసూళ్లు చేసి తాయిలాలు పంపిణీ చేశారని అన్నారు. చెవిరెడ్డిని రాజకీయాలకు పరిచయం చేసి ఆయన విజయాలకు కారణమైన వైసీపీ నేతలనే పక్కన పెట్టడంతో వారంతా పార్టీని వీడి టీడీపీలో చేరడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని మొత్తం ప్రకృతి వనరులను దోచుకుని ఓటమి భయంతో ఒంగోలుకు మకాం మార్చారన్నారు. రామయ్య పోర్ట్, వాక్ పిన్ ల్యాండ్స్, గెల్యాక్సీ క్వారీల కోసమే ఒంగోలుకు మకాం మార్చినట్లు తెలిసిందన్నారు. సేవ చేయడానికి కాకుండా కేవలం డబ్బు కోసమే ఒంగోలుకు వెళ్లారని స్పష్టం చేశారు. ఎవరైతే గంజాయి వ్యాపారులు చేస్తుంటారో వారికే ఆ కుటుంబ సభ్యులు అండగా ఉంటారని అన్నారు. యువతను పెడదోవ పట్టిస్తున్న కుటుంబం చెవిరెడ్డి కుటుంబం అని విమర్శించారు. అలాంటి వ్యక్తుల నుంచి చంద్రగిరిని కాపాడుకోవాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలన్నారు. మనందరి భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ ని గెలిపించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడిపాటి లోకనాథం నాయుడు, ఆదికేశవుల నాయుడు, మోహన్, రుక్మంద నాయుడు, దాము, శ్రీహరి నాయుడు, గురు, బెంగళూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

# బోణీ కొట్టిన ముంబయి ఇండియన్స్



వాంఖడే స్టేడియంం వేదికగా ఢిల్లీతో జరుగుతున్న ఐపిఎల్ మ్యాచులో ముంబయి ఇండియన్స్ బోణీ కొట్టింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 29 పరుగుల తేడాతో గెలిచింది.. సొంతగడ్డపై జరుగుతున్న ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ 5 వికెట్ల కోల్పోయి 234 పరుగుల టార్గెట్ ఇచ్చింది. రన్ చేజింగ్ కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 8 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసి ఓటమి చవిచూసింది. ముంబయి బ్యాంటింగ్ లో రోహిత్ శర్మ(49), డేవిడ్ (450), ఇషాన్(42), షెఫర్డ్(39) నాటౌట్, హర్దిక్(39) పరుగులు చేశారు. ఈ మ్యాచ్ లో అక్షర్, నోర్జేకు చెరో రెండు వికెట్లు దక్కాయి. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచులో ఢిల్లీ బ్యాటింగ్ లో స్టబ్స్ (71), (పృథ్వీ షా 66), అభిషేక్ పొరెల్ (41) పరుగులు చేశారు.

ముంబయి బౌలింగ్ లో కొయెట్జీ అద్భుత ప్రదర్శనతో 4 వికెట్లు తీయగా, బూమ్రా 2 వికెట్లు పడగొట్టాడు.

# ఎన్నికల్లో రూ.12,62,41,220 నగదు సీజ్



హైదరాబాద్: పార్లమెంటరీ ఎన్నికల తనిఖీల్లో హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన వాహనాల తనిఖీల్లో రూ. 12,62,41,220 నగదు పట్టుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషన్ రోనాల్ రోస్ తెలిపారు. వాటితోపాటు కోటి 73 లక్షల 60 వేల 502 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 19,380.87 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన 141 మందిపై కేసులు నమోదు చేసి 136 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 280 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామనిని, 185 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశామని, లైసెన్సు గల 2,409 ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు రోనాల్ రోస్ తెలిపారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 13,13,950 నగదు, 34,159 రూపాయలు విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్స్ సైజ్ శాఖ ద్వారా 22.44 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, ఇద్దరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 11 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, నలుగురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. 38 లైసెనస్డ్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,76,58,400/-, పోలీస్ శాఖ ద్వారా రూ. 9,70,03,130, ఎస్ఎస్‌టి బృందాల ద్వారా రూ. 15,79,690 నగదు సీజ్ చేశామని తెలిపారు.

# ప్రజలకు అభయహస్తమిచ్చిన జన జాతర..

తుక్కుగూడ సభతో బీఆర్ఎస్, బీజేపీల తుప్పు వదిలించిన అగ్రనేతలు
కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం
గెలుపు సంకేతాలనిచ్చిన జన జాతర
అభ్యర్థుల్లో గెలుపుపై ధీమా
క్యాడర్ లో నయా జోస్
జాతీయ స్థాయి మ్యానిఫెస్టో విడుదలతో దేశం దృష్టిని ఆకర్షించిన కాంగ్రెస్



హైదరాబాద్,ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ సమరానికి సై అన్నది. బీజేపీ, బీఆర్ఎస్ లకు తుక్కుగుడ సభ నుంచి సవాల్ విసిరింది. రాష్ట్రంలో అత్యధిక సీట్లను గెలుచుకుంటామనె ధీమాను వ్యక్తం చేసింది. నాయకుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపింది. క్యాడర్ నూతనోత్సాహానికి నాంది పలికింది. అసెంబ్లీ ఎన్నికలకు అచ్చొచ్చిన తుక్కుగూడ నుంచే హస్తం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు జంగ్ సైరన్ మోగించింది. కొద్ది నెలల క్రితం గెలిచి తీరతాం.. అధికారంలోకి వస్తామంటూ ఆ సభ సాక్షిగా ప్రతినబూనిన ఆ పార్టీ అగ్రనేతలు, మరోసారి అదే రకంగా ఇండియా కూటమి అధికారంలోకి రావటం ఖాయమంటూ నొక్కి చెప్పారు. ప్రధాని మోడీ, ఆయన పార్టీ బీజేపీ వద్ద సీబీఐ, ఈడీలాంటి సంస్థలుంటే, తమ వద్ద ప్రజల పట్ల ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయనీ, అవే తమకూ తమ పార్టీకి కొండంత అండంటూ వారు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారు. సమభావన, సమన్యాయమే తమ అసలు సిసలు సిద్ధాంతాలనీ, ఆ విజయ రహస్యాల ఆధారంగానే ఈసారి ఢిల్లీ పీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగరేయబోతున్నామని వారు జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నేతృత్వంలో శనివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆ పార్టీ నిర్వహించిన జన జాతర బహిరంగ సభకు జనం లక్షలాదిగా తరలొచ్చారు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ, భద్రాచలం నుంచి సంగారెడ్డి వరకూ హస్తం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున వాహనాల్లో జన జాతరకు తరలారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొని ప్రసంగించారు. జన జాతరలో ముఖ్య వక్తగా ప్రసంగించిన రాహుల్ గాంధీ... తుక్కుగూడ నుంచే న్యాయపత్రం పేరిట కాంగ్రెస్ జాతీయ స్థాయి మ్యానిఫెస్టోను విడుదల చేయటం ద్వారా యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు. యువ న్యాయం, భాగస్వామ్య న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, కార్మిక న్యాయం... అనే ఐదు అంశాలను ఇందులో ప్రస్తావించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినట్టుగానే జాతీయ స్థాయిలోనూ ప్రకటించిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేసి తీరతామంటూ ఆయన భరోసానిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైనా, ప్రధాని మోడీపైనా ఈ సందర్భంగా ఆయన వ్యంగ్యాస్త్రాలను సంధించారు. బీజేపీని ఆయన ఒక వాషింగ్ మిషన్‌గా అభివర్ణిస్తూ ఆయన ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రతిపక్ష నేతలు, విపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులందర్నీ కాషాయ పార్టీ అవినీతి పరులంటూ ముద్ర వేస్తోందీ, కానీ వారిలో ఎవరైనా ఆ పార్టీలో చేరితే మాత్రం మరకలన్నీ పోయి పవిత్రులవుతున్నారంటూ సైటైర్లు విసిరారు. సీఎం రేవంత్ సైతం... బీజేపీపై విరుచుకుపడ్డారు. నమో అంటే నమ్మించి మోసం చేయటమేనని ఘాటుగా విమర్శించారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఆపార్టీ, తెలంగాణకు ఒరగబెట్టింది గుండు సున్నా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విజభన చట్టంలోని హామీలేమయ్యాయంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఏపీలో కలిపి అన్యాయం చేశారంటూ వాపోయారు. అందువల్ల ఎంపీ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని బీజేపీ వాళ్లు ఓట్లడుగుతారంటూ సీఎం నిలదీశారు. జూన్ నాలుగున హస్తినలో ఇండియా కూటవే అధికారంలోకి రాబోతోందని ఆయన జోస్యం చెప్పి, కాంగ్రెస్ శ్రేణులను ఉత్సాహ పరిచారు. వారిలో జోష్ నింపారు. మొత్తం మీద అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్‌కు జవసత్వాలిచ్చిన తుక్కుగూడ... ఇప్పుడు జాతీయ స్థాయిలో ఆ పార్టీకి మరింత బలాన్ని ఇచ్చింది. ఇప్పటికే తెలంగాణలో అధికారం చేపట్టి, మాంచి ఊపులో ఉన్న ఆ పార్టీ, ఇప్పుడు ఈ సభ ద్వారా అత్యధిక లోక్‌సభ సీట్లను గెలుచుకోగలననే విశ్వాసాన్ని నింపుకుంది. ఎన్నికల షెడ్యూల్, విపరీతమైన బిజీ వల్ల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత ప్రియాంకా గాంధీ సభకు గైర్హాజరైనా ఆ లోటును భర్తీ చేస్తూ రాహుల్, రేవంత్ ప్రసంగాలు కొనసాగాయి. ఏ రకంగా చూసినా ఈ సభ రాష్ట్ర కాంగ్రెస్‌కు మరింత బూస్టును ఇచ్చిందని చెప్పక తప్పదు

# ఎన్నికల హడావిడి లేని మణిపూర్

## -పోలింగ్‌కు 2 వారాలే ఉన్నా ర్యాలీలు, సభలు లేవు

ఇంఫాల్ : మైతేయ్, కుకీ తెగల మధ్య పోరుతో అట్టుడికిన మణిపూర్‌లో రెండు లోక్‌సభ నియోజకవర్గాలకు ఈనెల 19న పోలింగ్ ప్రారంభం కానున్నప్పటికీ ఇంకా ఎలాంటి ప్రచారాల హడావిడి లేకుండా మౌనంగా ఉంది. రెండు నియోజక వర్గాల్లో ఒక నియోజకవర్గంలో సగ భాగానికి ఈనెల 19న పోలింగ్ జరగనుండగా, మిగతా సగభాగానికి 26 న పోలింగ్ జరగనుంది. అంటే దాదాపుగా పోలింగ్‌కు ఇంకా రెండు వారాలే ఉంది. ఇప్పటివరకు ఎక్కడా ర్యాలీలు, సభలు లేవు సరికదా, కనీసం పోస్టర్లు కూడా కనిపించడం లేదు. ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు వేయాలని ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన హోర్డింగులే కనిపిస్తున్నాయి. భారీ ప్రచారంతో మళ్లీ ఘర్షణలు చెలరేగే ప్రమాదం ఉందని, శాంతిభద్రతలు తప్పుతాయని భయం పొంచి ఉందని , అందుకే ఏ పార్టీ రిస్కు తీసుకోవడానికి సిద్ధంగా లేదని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఏదైనా ప్రచారం భారీగా చేస్తే ప్రజల మనోభావాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ఈసారి ఎన్నికలంటే ప్రజలు ఇళ్లకు దూరంగా ఉన్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఏ .శారదాదేవి అభిప్రాయ పడ్డారు.

### ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు

వేలమంది పునరావాస శిబిరాల్లో తలదాచుకుంటుండడంతో వారంతా ఓటు వేసేలా ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శిబిరాల వద్దే ఓటేసేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే అభ్యర్థులు ఈ శిబిరాల వద్దకు వచ్చే ధైర్యం చేయలేక పోతున్నారు. వస్తే తమ దారుణ స్థితిగతులపై బాధితులు నిలదీస్తారనే భయం వారిని వెంటాడుతోంది. మైతేయ్‌లు ఉండే లోయ ప్రాంతాలతోపాటు కుకీలు ఉండే కొండ ప్రాంతాల్లోనూ ప్రచారం చేయలేని పరిస్థితి నెలకొంది. కొన్ని కుకీ గ్రూపులు ఇప్పటికే ఎన్నికలను బహిష్కరించాయి.

### భిన్నమైన ప్రచారం

బీజేపీ , కాంగ్రెస్ , రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా , మణిపూర్ పీపుల్స్ పార్టీల అభ్యర్థులు సంప్రదాయానికి భిన్నమైన ప్రచార పద్ధతులను ఎంచుకున్నారు. ఇళ్లు, పార్టీ కార్యాలయాల వద్ద సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. బహిరంగ సభలు, ర్యాలీల్లో పాల్గొంటే బాగుండేది కానీ, అలాంటి పరిస్థితి లేదు. దీంతో గుట్టుచప్పుడు కాకుండా ప్రచారం చేసుకుంటున్నాం" అని ఒక అభ్యర్థి తెలిపారు. ఇంటింటి ప్రచారానికి కార్యకర్తలను నియమించుకున్నామని ఆయన వెల్లడించారు. బీజేపీ అభ్యర్థి రాష్ట్ర విద్యామంత్రి బసంత్ కుమార్ సింగ్ తన ఇల్లు, పార్టీ కార్యాలయం దాటి బయటకు రావడం లేదు. అక్కడే సమావేశాలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అకోయిజాంది అదే పరిస్థితి. రాహుల్ గాంధీ జోడో యాత్ర పోస్టర్లను కేవలం పార్టీ కార్యాలయం వద్దే ఏర్పాటు చేశారు.

### అనంత్ నాగ్ నుంచి పోటీచేయనున్న మెహబూబా ముఫ్తీ



శ్రీనగర్: లోక్ సభ ఎన్నికల్లో పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ(పిడిపి) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ అనంత్ నాగ్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. పిడిపి ఆదివారం తమ అభ్యర్థులను మూడు సీట్లకు ప్రకటించినప్పుడు ఆమె పోటీ చేసే స్థానాన్ని స్పష్టం చేసింది. కాగా వహీద్ పర్రా శ్రీనగర్ నుంచి, రాజ్యసభ సభ్యుడు మీర్ ఫయాజ్ బారాముల్లా నుంచి పోటీ చేయనున్నారని పిడిపి పార్లమెంటరీ బోర్డ్ చీఫ్ సర్తాజ్ మదని తెలిపారు.

ముఫ్తీ, మదనీ సంభాషించిన విలేకరుల సమావేశం లో పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. కాగా ఉధంపూర్, జమ్మూ స్థానాలలో పిడిపి, కాంగ్రెస్ కు మద్దతు ఇస్తోంది.

# సంపాదకీయం

## అరుదైన విలక్షణ నేత

ఎటువంటి కుటుంబపరమైన పూర్వరంగం లేకుండా కేవలం తన నిబద్ధత కారణంగా ఎటువంటి ప్రయత్నం చేయకుండానే అత్యున్నత పదవులు అధిష్టించి దేశాభివృద్ధి దిశనే మార్చివేసిన యోధుడిగా చరిత్రలో నిలిచిపోగల అరుదైన విలక్షణ నేత డా. మన్మోహన్ సింగ్. రాజ్యసభ సభ్యునిగా 33 సంవత్సరాల అనుబంధం గత వారమే ముగించుకున్న ఆయన ఎదగడం ఒక విచిత్రమే అని చెప్పాలి. 'మౌనముని'గా, ఆయన ప్రభుత్వంలో అసలైన అధికార కేంద్రం సోనియా గాంధీ అని విధంగా మీడియా దృష్టిలో అవహేళనకు గురైన ఆయన 'నా పట్ల మీడియా కన్నా చరిత్ర ఎంతో కనికరం చూపింది' అంటూ తన గురించి ఎక్కువగా అపోహలు ప్రచారంలో ఉన్నాయని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. 'ప్రధాన మంత్రిగా నేను సిగ్గుపడే పని ఏదీ చేయలేదు' అని ఎంతో ఆత్మవిశ్వాసంతో గత ఏడాది ఓ ప్రముఖ పాత్రికేయురాలు నీరజ చౌదరితో చెప్పగలడం దృఢమైన ఆయన వైఖరికి నిదర్శనం అని చెప్పవచ్చు. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పశ్చిమ పంజాబ్‌లో బాగా వెనుకబడిన 'గా' అనే ఊరిలో జన్మించారు. ఉర్దూ పాఠశాలలో చదివేందుకు మైళ్ళ దూరం నడిచి వెళ్లేవారు. చదువుకునేందుకు విద్యుత్ లేక చమురు దీపాలతోనే చదువుకున్నారు. పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలతో చదువుకున్నారు. అయితే, మన దేశంలో ప్రధాన మంత్రి పదవి చేపట్టిన వారిలో ఆయనకున్నంత పరిపాలనానుభవం మరెవ్వరికీ లేదని చెప్పాలి. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారునిగా, రిజర్వు బ్యాంకు బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక కార్యదర్శిగా, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునిగా, యుజిసి చైర్మన్‌గా%ా% ఈ విధమైన అనుభవం గల రాజకీయనేతలు ఎవ్వరూ లేరు. పైగా, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలలో కూడా పని చేశారు. నిటారుగా నిలబడి కూలిపోయే చెట్టులా కాకుండా తుఫాను వచ్చినప్పుడు వంగిపోయే గడ్డితో ఆయనను పోల్చవచ్చు. ఆయన ప్రధానిగా పదేళ్ల పాటు నిలదొక్కుకోవడానికి అది కూడా ఒక కారణం అని చెప్పవచ్చు. ప్రధానిగా ఒకవైపు సోనియా గాంధీకి తగు మర్యాద ఇస్తుండటమే కాకుండా, ఇప్పటి వరకు తాను 'సర్' అని పిలుస్తున్న ప్రణబ్ ముఖర్జీ వంటి సీనియర్ నేత మంత్రివర్గంలో కీలకంగా ఉండటం ఆయనకు ఇబ్బందికర అంశమే. అయితే, అలా పిలవద్దని స్వయంగా ప్రణబ్ కోరడంతో విరమించుకున్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అప్పులు పుట్టక, రోజులు గడవడం కూడా కష్టంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలబెట్టే విధంగా చేయడానికి ఆయనను ప్రధాన కారకుడిగా చరిత్ర చెబుతుంది. ఈ ప్రయాణం లో పివి నరసింహారావు సైతం ఆయనకు కొండంత అండగా ఉంటూ కీలక భూమిక వహించారు. అయితే విచిత్రం ఏమిటంటే వీరిద్దరూ పదవులలోకి రాకముందు ఎప్పుడూ ఆర్థిక సంస్కరణల పట్ల విశ్వాసం ప్రకటించ లేదు. వాస్తవానికి రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే అటువంటి ఆలోచనలు చేశారు. అయితే అప్పటికే ఎన్నికలు సమీపించడంతో అమలు వాయిదా వేశారు. రాజీవ్ గాంధీ హత్యకారణంగా అనుకోకుండా ప్రధాని పదవి చేపట్టిన పివికి దివాళా స్థితిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను దారిలోకి తెచ్చుకోవడం పెద్ద సవాల్‌గా మారింది. అందుకు ఓ ఆర్థిక నిపుణుడిని మంత్రిగా తీసుకోవాలని ప్రయత్నించారు. ఈ సందర్భంగా ముందు రోజు సాయంత్రం యుజిసి చైర్మన్‌గా ఉన్న మన్మోహన్ సింగ్ పేరును ఆయనకు సూచించారు. వెంటనే ఫోన్ చేసి మంత్రిగా ఆహ్వానించారు. ఈ లోగానే ఆర్థిక రంగంలో తేవలసిన మార్పులు గురించి ఓ జాబితా సిద్ధం చేసుకున్నారు. ఆర్థిక సంస్కరణలకు కాంగ్రెస్ మంత్రుల నుండే తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దానితో ఒకటి రెండు సార్లు మంత్రి పదవికి రాజీనామాకు సిద్ధపడ్డారు. అప్పుడు పివి పిలిచి 'నన్ను తిట్టలేక నిన్ను తిడుతున్నారు. మన పని మనం చేసుకుపోదాం' అంటూ నచ్చచెప్పారు. ప్రధాన మంత్రి పదవి కూడా అనూహ్యంగా లభించింది. 'ప్రమాదవశాత్తు ప్రధాని' అంటూ ఆయనవద్ద మీడియా సలహాదారునిగా పని చేసిన వ్యక్తే అవహేళన చేశారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సోనియాగాంధీని తమ నాయకురాలిగా, అంటే ప్రధాని అభ్యర్థిగా ఎన్నుకున్నారు. అయితే అందుకు సాంకేతిక అంశాలు అడ్డురావచ్చనే ప్రచారం జరగడంతో, ఆమె మన్మోహన్‌ను ఆ పదవికి ఎంచుకొని అందరినీ ఆశ్చర్య పరచారు. ప్రధాని అంటేనే రాజకీయ నేత అని అర్థం. కానీ ఇక్కడ ప్రభుత్వరాజకీయ వ్యవహారాలు సోనియా చూసుకొనే విధంగా, పాలనా వ్యవహారాలు మన్మోహన్ చూసుకొనే విధంగా ఓ అనధికార అవగాహనకు వచ్చారు. అప్పచెప్పిన పనిని నిబద్ధతతో చేస్తుడే ఆయన ధోరణి నచ్చే సోనియా ఆయనను ప్రధాని పదవికి ఎంపిక చేసారని చెప్పవచ్చు. 1998లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టిన సోనియా గాంధీ ఆయన నిబద్ధత పట్ల ఆకర్షితులై రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఆయనను నియమించారు. ముఖ్యంగా సెప్టెంబర్ 2023లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఓ ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ మీడియా సమావేశంలోకి చొరబడి చించివేయడం ప్రధానిగా ఆయనకు అత్యంత అవమానకరమైన క్షణాలని చెప్పవచ్చు. అందుకనే ఆయనను 'బలహీనుడైన' ప్రధానిగా ఇప్పటికీ చాలా మంది అభివర్ణిస్తున్నారు. అయితే అవసరమైనప్పుడు ఆయన తన రాజకీయ విజ్ఞతను, దృఢమైన పట్టుదలను ప్రదర్శించడం, రాజీనామాకు సైతం వెనుకాడకపోవడం మరచిపోలేము. ఈ సందర్భంగా భారత్ అమెరికా అణు ఒప్పందం సందర్భంగా ఆయన తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. ఈ ఒప్పందంపై యుపిఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న వామపక్షాలు వ్యతిరేకత తెలపడంతో సోనియా గాంధీ కూడా మొదట్లో వ్యతిరేకించారు. ప్రభుత్వం పడిపోతుందని ఆమె భయపడ్డారు. ఈ విషయమై వామపక్షాలతో బిజెపి కూడా చేతులు కలిపింది. అయితే, ఈ ఒప్పందం కాదంటే ప్రధాని పదవికి రాజీనామా చేస్తానని మన్మోహన్ చెప్పడంతో సోనియాకు ఒప్పుకొనక తప్పలేదు. అదే సమయంలో వామపక్షాలకు వ్యతిరేకంగా సమాజవాది పార్టీ నేతలను సంప్రదించి, వారి మద్దతును కూడదీసుకోవడంలో మన్మోహన్ చాణక్య నీతి ప్రదర్శించారు. దానితో సోనియా రాజకీయ సలహాదారుడు అహ్మద్ పటేల్ అసహనం వ్యక్తం చేశారు. 'ఎవ్వరీ డాక్టర్ కాంగ్రెస్ మిత్రపక్షాలను ఎంచుకొనే పని కూడా తన భుజాలపై వేసుకుంటున్నాడు' అంటూ ఓ విధమైన ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. ఈ అణు ఒప్పందంతోనే అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాదులు ఏర్పడటం, అంతరిక్ష రంగంలో కూడా నేడు మనం అమెరికాతో భాగస్వామిగా ఉండటం సాధ్యమైనదని గ్రహించాలి. అందుకు నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో మన్మోహన్ ఏర్పర్చుకున్న వ్యక్తిగత సంబంధం కూడా ఎంతో తోడ్పడింది. ఈ ఒప్పందం పట్ల మన దేశంలోనే కాకుండా అమెరికాలో సైతం తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. భారత్‌కు ఆ విధమైన గౌరవం ఇవ్వడాన్ని ప్రభుత్వంలో అనేక మంది వ్యతిరేకించారు. అందుకు బుష్ ఒకే మాట చెప్పారు. 'మన్మోహన్ చాలా మంచివారు. ఆయన ఏది కావాలంటే మనం అది చేద్దాం' అని స్పష్టం చేశారు. మన్మోహన్ కాకుండా మరెవ్వరు ప్రధానిగా ఉన్నా ఈ ఒప్పందం సాధ్యమయ్యేది కాదు. ఆర్థిక సంస్కరణల తర్వాత మన్మోహన్ సాధించిన మరో ఘనతగా దీనిని చెప్పవచ్చు. ఓ మేధావిగా, నిబద్ధత కలిగిన నేతగా ఆయన అంతర్జాతీయంగా కీర్తి పొందారు. కేవలం ఆయన వ్యక్తిత్వం కారణంగా అమెరికాతో అణు ఒప్పందం చేసుకో గలిగారు. తనపై వచ్చిన విమర్శల పట్ల స్పందించడం గాని, తాను సాధించిన విజయాల గురించి చెప్పుకోవడం గురించి గాని ఎప్పుడూ చేయరు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఓ ప్రధాన మంత్రి తన పనితీరు కారణంగా ఎన్నికల్లో తన పార్టీకి విజయం చేకూర్చడం 2009లో మాత్రమే సాధ్యమైందని గమనించాలి. అయితే ఆయన ఏనాడూ ఆ విజయాన్ని తన ఘనతగా చెప్పుకోలేదు. చివరకు ఆయన ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ కూడా అటువంటి ప్రయత్నం చేయలేదు. ఆయన ఏనాడూ పేరు ప్రతిష్ఠలకు పాకులాడలేదు. తన ప్రభుత్వం విధానాలపై ప్రచారం కోసం ఆరాటపడలేదు. అవమానాలను, అభినందనలను ఒకే విధంగా స్వీకరించగల మహోన్నతమైన వ్యక్తిత్వం ప్రదర్శించారు. ఆర్థిక సంస్కరణల ద్వారా పారిశ్రామిక రంగం పెరిగేందుకు దోహదపడినా ఏనాడూ వారిని తన ఇంటివరకు రానీయలేదు. రెండోసారి ప్రధానిగా ఆయన ప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా ఆ మచ్చలు ఆయనను తాకలేదు. అంతేకాకుండా, చరిత్ర సృష్టించిన కొన్ని చట్టాలు ఆయన ప్రభుత్వం తీసుకు రాగలిగింది. భారత ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ఎంతగానో దోహదపడిన సమాచార హక్కు చట్టం ఆయన హయాంలోనే కార్యరూపం దాల్చింది. ఈ చట్టం కారణంగానే 75 ఏళ్లుగా ఏనాడూ పార్లమెంట్ ముందుకు రాని అనేక కీలక అంశాలు నేడు ప్రజల ముందుకు వస్తున్నాయి. అట్టడుగున ఉండే గిరిజన ప్రజల సాధికారికతకు ఎంతగానో తోడ్పడిన అటవీ హక్కుల చట్టం కూడా ఆయన ప్రభుత్వమే తీసుకొచ్చింది. రాజ్యసభలో మన్మోహన్‌కు వీడ్కోలు పలుకుతూ ఆయన భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు.

# పోషకాహార లోపం...వ్యాధులకు మూలం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని యొక్క విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించ డానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%), ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో జరుపుకునే ప్రపంచ ఆరోగ్య అవగాహన దినం. 1948లో, WHO మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించింది. 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించింది. %ఔనూ% స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్యానికి ప్రధాన ప్రాముఖ్యత ఉన్న అంశంపై ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించేటట్లు ఈ సంస్థ చూస్తుంది. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కొరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు,



విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహా వృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ప్రజారోగ్యాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు..!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యమే జీవన సుగంధం. ఆరోగ్యమే అసలైన సంపద. సంపదలన్నింటిలోకి ఉత్తమమైనది సంపూర్ణ ఆరోగ్యమే. ఆరోగ్యమే జీవితానికి పరమార్థం. నేటి వాతావరణ ప్రతికూల మార్పులు, నవ్య జీవనశైలి పోకడలు, పోషకాహారలోపాలు, పేదరికాలతో ప్రజారోగ్య సంక్షోభం రానున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మహమ్మారుల విపత్తులతో పాటు సీజనల్ వ్యాధుల సునామీలు, ఫ్లూ జ్వరాలు, పర్యావరణ కాలుష్య సంబంధ అనారోగ్య సమస్యలపై అవగాహన, ఆలోచనల్ని మరో సారి మననం చేసుకోవడానికి 1948లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌజన్యంతో 1950 నుండి ప్రతి ఏటా ఐరాస సభ్యదేశాల్లో డబ్ల్యూహెచ్ఓ వ్యవస్థాపక దినమైన 07 ఏప్రిల్ రోజున 'ప్రపంచ ఆరోగ్య దినం (వరల్డ్ హెల్త్ డే)' నిర్వహించు కోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఐరాస నిర్వహించే 09 అధికారిక ప్రపంచ ప్రజారోగ్య సంబంధ వేదికల్లో ప్రపంచ ఆరోగ్య దినం ప్రధానమైందని తెలుసుకోవాలి.

"నా ఆరోగ్యం – నా హక్కు" మన నినాదం:

అన్ని ఐశ్వర్యాల్లోకి ప్రథమమైనది సంపూర్ణ ఆరోగ్యమే. ఆరోగ్యమే మహాభాగ్యం. వ్యక్తి శారీరక, మానసిక, భావోద్వేగ సంతులిత జీవన స్థితినే అసలైన ఆరోగ్యమని ఐరాస నిర్వచించింది. కాలానుగుణంగా ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రజారోగ్య సమస్యలు, సవాళ్ళకు సమయానుకూలంగా సూచనలు, సలహాలు, హెచ్చరికలను చేయడానికి ప్రపంచ ఆరోగ్య దినం వేదిక ఉపయోగపడుతోంది. కరోనా మహమ్మారి దుష్ప్రభావాలతో పాటు ఉక్రెయిన్ రష్యాల మధ్య భీకర యుద్ధం పుండు మీద కారం చల్లినట్లు మానవాళి ఆర్థిక చక్రం గాడి తప్పడం, చమురు ధరలు చుక్కలనంటడం, నిత్యావసరాల ధరలు అటకెక్కడం, ఉద్యోగ ఉపాధులు తగ్గి పోవడం, వేతన కోతలు అమలు కావడం, పేదరికం పెరగడం, పోషకాహారలోపాలతో ప్రాణాలు గాల్లో దీపాలుగా మారిపోయిన దీనస్థితిలో మానవ సమాజం ఉన్నది. వ్యక్తి ఆరోగ్య పరిరక్షణకు కావలసిన ప్రథమ ఔషధం సంపూర్ణ అవగాహన మాత్రమే అని గమనించాలి. ప్రపంచ ఆరోగ్య దినం-2024 నినాదంగా 'నా ఆరోగ్యం – నా హక్కు (మై హెల్త్ : మై రైట్)' అనబడే సముచిత అంశాన్ని తీసుకుని ప్రచారం చేస్తున్నారు.

అనారోగ్య సమస్యల భారతం:

భారత దేశంలో ఆరోగ్య పరిరక్షణకు సవాళ్ళుగా ఆర్థిక వెనకబాటుతనం, గృహ/ఆవాస పరిసరాల అపరిశుభ్రత, అవిద్య, ఉపాధి లేమి, అధిక జనాభా, సామాజిక/ఆరోగ్య అసమానతలు, పేదరికం, లింగ అసమానతలతో మహిళాలోకం నలిగి పోవడం, ఆరోగ్య పట్ల అవగాహనా లేమి, పర్యావరణ గాలి/నేల/జల కాలుష్యం, సురక్షిత నీటి కొరత, ఆహార అభద్రత, వైద్య సదుపాయాల కొరత లాంటి పలు సమస్యలు నిలుస్తున్నాయి. దశాబ్దాలుగా మానవ సమాజాన్ని వెంటాడుతున్న మానసిక అనారోగ్యం, మాతాశిశు సంక్షేమ సవాళ్ళు మరియు వాతావరణ మార్పులు ముఖ్యమైన ఆరోగ్య అంశాలుగా గుర్తించారు. ఇండియాలో సాధారణ ఆరోగ్య సమస్యలుగా కాన్సర్, వంధ్యత్వం, కంటి శుక్లాలు, పుట్టుకతో వచ్చే అనారోగ్యాలు, వినికిడి సమస్యలు, మధుమేహం, గుండె జబ్బులు, అంటువ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, టిబి, విరోచనాలు, బిపి, స్థూలకాయం లాంటివి గుర్తించబడ్డాయి.

ఆరోగ్యకర జీవనశైలి అలవర్చుకుందాం:

వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం, క్రమశిక్షణ కలిగిన జీవనశైలి, శారీరక వ్యాయామం, శారీరక శుభ్రత, దురవాట్లు లేక పోవడం, మానసిక ప్రశాంతతకు సదాలోచనలు చేయడం లాంటివి వస్తాయని మరువరాదు. ఆరోగ్యవంతులే అభివృద్ధి రథాన్ని పరుగులెత్తించే రథసారథులని గమనించాలి. ప్రాణం ఉంటేనే జీవితమని, జీవితంలో ఆరోగ్యమే మహాభాగ్యమని భావించి మన ఆరోగ్యన్ని మనమే కాపాడుకుందాం. ఆరోగ్య భారత నిర్మాణంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం.

# భగత్ సింగ్ విధాన సభలో బాంబులు విసిరిన దినం

1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్ తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమము లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడ బడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరక లను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ " తుపాకులు నాటుతున్నా" అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజపత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహెూర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహెూర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంట్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహరచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు.

కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు. సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. '%ఝొతీతీఖత్ శీట జుఇ– వఎబ్అశీఅ ౌఅ ౌవత్వఅఎవ ౌట ఐమఫ్ష్ట్ర%' అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.



# క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన సంబరాలు

'యుగం(వయస్సు లేదా కాలం)' మరియు 'ఆది(ప్రారంభం)' అనే పదాల కలయికతో ఉగాది లేదా యుగాది (నవ యుగానికి నాంది) పండుగ ఉద్భవించింది. విశ్వ సృష్టి తొలి రోజుగా ఉగాదిని నమ్ముతారు. ఉగాది అంటే గతాన్ని విడిచి పెట్టి, సానుకూల మనస్సుతో జీవితంలో నూతన దశకు నాంది పలకడం. చాంద్రమాన క్యాలెండర్ లేదా పంచాంగం ప్రకారం నూతన సంవత్సర మొదటి రోజును ఉగాది పర్వదినంగా ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక, గోవా రాష్ట్రాల ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. హిందూ క్యాలెండర్ ప్రకారం చైత్ర మాస తొలి రోజును ఉగాదిగా ఈ ఏడాది గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం 09 ఏప్రిల్ 2024 రోజున నిర్వహించుకుంటారు. ఇదే రోజున మహారాష్ట్ర, ఎంపీ, దాద్రా నగర్ హవేలి, డమన్ – డయ్యూలలోని హిందువులు 'గుడి పడ్వా' అనే పేరుతో పండుగ జరుపుకుంటారు.

ఉగాది షడ్రుచుల పచ్చడి:

ఉగాది పండుగ రోజున సూర్యోదయానికి పూర్వమే తైల స్నానాలు చేయడం, కొత్త వ్యాపారాలు ప్రారంభించడం, మామిడి ఆకులతో తోరణాలు కట్టడం, సంస్కృతి ఉట్టిపడే నూతన వస్త్రాలు ధరించడం, రుచికరమైన సాంప్రదాయ వంటకాలు ఆరగించడం, ఇండ్లను పరిశుభ్రంగా రంగులతో అలంకరించడం, ఆలయాల్లో ప్రార్థనలు చేయడం, తీపి చేదు షడ్రుచుల (వేప పువ్వు, కారం, చింతపండు, బెల్లం, ఉప్పు, మామిడి కాయ ముక్కలు) ఉగాది పచ్చడిని సేవించడం లాంటి ఆర్భాటాలు చేయడం పరిపాటి. రాబోయే వసంత రుతువును కూడా సాగుబడి కాలానికి రైతులు స్వాగతం పలుకుతారు. ఉగాది పర్వదిన శుభవేళ బ్రహ్మ, గణేశుడు, లక్ష్మి దేవి, మాతాపార్వతి, విష్ణువు, రాముడు లాంటి దేవతలను ఉగాది రోజున పూజిస్తారు.

క్రోధి నామ సంవత్సరం:

ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణాలు, జాతక విశేషాలు తెలుసుకోవడం ఆచారంగా వస్తున్నది. 60 సంవత్సరాల చక్రంలో "ప్రభవ" నుంచి "అక్షయ" సంవత్సరాల జాబితాలో 38వ "క్రోధి" నామ సంవత్సర ఆరంభం 09 ఏప్రిల్ 2024న ఉగాది పండుగను జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాం. క్రోధి నామ సంవత్సరంలో సూర్యుడు ధాన్యాధిపతిగా పంటల ధరలు పెరుగుతాయని, చమురు బావుల్లో ప్రమాదాలు పెరుగవచ్చని, నీట మునిగిన పురావస్తు కోటలు బయట పడతాయని, అధిక వర్షపాతంతో పంటలు బాగా పండుతాయనే పలు పంచాంగ శ్రవణ సూచనలు చేయడం జరుగుతోంది. "శోభకృత"కు సాదర వీడ్కోలు పలుకుతూ, "క్రోధి" నామ సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ, వచ్చే ఏడాది "విశ్వావసు" ఉగాదికి ఆశావహ దృక్పథంతో ఎదురుచూస్తూ, రాబోయే సాధారణ ఎన్నికల్లో అర్హులైన నిస్వార్థ సేవకులను ఎన్నుకొని శాంతి సౌభాగ్యాలతో భారతీయ జనులు జీవనయానం చేద్దాం, క్రోధి లేదా కోపాన్ని జయించి సుఖ జీవనం గడుపుదాం.



# డబ్బున్నోడికే టీడీపీలో టికెట్ ...
# అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ.



అనంతపురం, ఏప్రిల్ 7 : (వుదయం ప్రతినిధి ) ఐదేళ్లలో దగ్గుపాటి ప్రసాద్ ఏనాడైనా ప్రజల్లో ఉన్నాడా? హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకునే వ్యక్తిని తెచ్చారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా వైసీపీ వైపే ప్రజలు. మరోసారి వైఎస్ఆర్‌సీపీ విజయకేతనం ఖాయం. అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ ధీమా. 32వ డివిజన్‌లో ఎమ్మెల్యే అనంతతో కలిసి 'ఇంటింటికీ వైసీపీ'తెలుగుదేశం పార్టీలో డబ్బున్నోడికే టికెట్లు ఇస్తున్న పరిస్థితి ఉందని వైసీపీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర నారాయణ అన్నారు. అనంతపురం టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఈ ఐదేళ్లలో ఏనాడైనా ప్రజల్లో ఉన్నాడా? అని ప్రశ్నించారు. నగరంలోని 32వ డివిజన్‌లో ఆదివారం 'ఇంటింటికీ వైసీపీ' నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అనంతపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి శంకర నారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కమల్‌భూషణ్ పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా శంకర నారాయణ మాట్లాడుతూ "14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క పథకం లేదు. అనంతపురం నియోజకవర్గంలో ఏనాడూ ప్రజల బాగోగుల గురించి పట్టించుకోని వ్యక్తిని తీసుకొచ్చి పెట్టడం సిగ్గుచేటు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు, తెలుగుదేశం పార్టీకి అభ్యర్థులు దొరక్క హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకునే వ్యక్తిని తెచ్చిపెట్టారు.

కేవలం డబ్బులు ఉన్న కాంట్రాక్టర్లు, వ్యాపారులకే టీడీపీలో టికెట్లు ఇస్తున్నారు. ఇదంతా ఓట్లు కొనాలన్న ఆలోచనతోనే. ఎన్ని ట్రిక్కులు చేసినా, ప్రలోభాలకు గురి చేసినా ఓటర్లు ఇప్పటికే వైసీపీకి ఓటు వేయాలని ఫిక్స్ అయ్యారు. జగన్ సీఎంగా ఉంటేనే తమ జీవితాలు బాగుపడతాయని ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి వైసీపీ విజయకేతనం ఎగురవేస్తాం. రానున్న ఎన్నికల్లో టీడీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని శంకర నారాయణ స్పష్టం చేశారు.

# తహసీల్దార్ సార్.....!
# అక్రమ ఇసుక రవాణా పై చర్యలు ఏవి......?

**జోరుగా ముజాహిద్ పురం, కాకరవాయి పరిధిలోగల పాలేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా..!**

**చట్టంలోని లొసుగులకే ప్రాధాన్యత....! అక్రమ ఇసుక రవాణాకు రెవిన్యూ ఊతం....!**

**అక్రమ ఇసుక రవాణా తో అడుగంటిపోతున్న భూగర్భ జలాలు..!.**

**లంచాలకు దాసోహం..! నీటి ఎద్దడికి ప్రత్యక్ష కారకులు ..... అధికారులే....**



పాలేరు ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): రెవెన్యూతెలంగాణ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కొత్తగా కొలువు తీరిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు ఆదేశించింది. కానీ తిరుమలాయపాలెం మండలం రెవిన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారనే విమర్శలకు తావిస్తోంది. ఓవైపు ఎలక్షన్ కోడ్ నిబంధనలను తుంగలో తొక్కుతూ.. రేయింబవళ్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. అందుకు ప్రధాన కారణం రెవెన్యూ, పోలీస్,మైనింగ్ అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లకు తూతూ మంత్రంగా చలాన వేసి వదిలేయడం..! రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు చట్టంలోని లొసుగులకే ప్రాధాన్యత ఇస్తూ..! అక్రమ ఇసుక మాఫియా కు తెర వెనుక నుండి ప్రాధాన్యత ఇస్తున్నారని సర్వత్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని నిత్యం పత్రికల్లో పత్రికల్లో వార్తలు వచ్చిన..! చర్యలు తీసుకోకుండా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామపంచాయతీ ముందు గ్రామ సహాయ కార్యదర్శిలను ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయా... అక్రమ రవాణా ఆగిపోతుందా..? గాయం ఒకచోట ఉంటే వైద్య మరొక చోట చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా..! కేవలం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కాదు..! సహకారంతోనే జరుగుతోందని బహిరంగనే ప్రజలు చెప్పుకుంటున్నారు ఇకనైనా ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు కళ్లెం వేసి, భూగర్భ జలాలను పరిరక్షించాలని నివారించాలని అధికారులు నిష్పక్షపాతంగా ఇది నిర్వహణ జరిపి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజల కోరుకుంటున్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేసి నిరూపించు



లింగాల ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి గెలుపొంది ముఖ్యమంత్రి అవ్వడం జరిగింది.గత ఎన్నికల్లో ప్రజలకు ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతానని హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి,ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు టార్గెట్ చేసి జైలుకు పంపుతా చిప్పకూడు తినిపిస్తా అది మాయమాటలు చెప్పడం,పక్కన పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నిరూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు డీకే మాదిగ ఆదివారం ప్రెస్ నోట్లో తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల సమస్యలను వారు పట్టించుకోని ముందుకు తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి,ప్రజాపాలన కొనసాగించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు.

ఈ ప్రభుత్వం మీది రకంగా వ్యవహరిస్తే త్వరలో జరగబోయే పాలరమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.

# మోదీని ఓడిద్దాం .. దేశాన్ని రక్షిద్దాం...

**ఆమ్‌ఆద్మీపార్టీ సామూహిక సత్యాగ్రహం లో వక్తల ఉద్ఘాటన.**



ఖమ్మం ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): అప్రకటిత ఎమర్జెన్సీ నడుపుతున్న మోదీని ఓడించి, దేశాన్ని రక్షించాలని వివిధ పార్టీల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఆమ్‌ఆద్మీపార్టీ ఆద్వర్యంలో జాతీయ కమిటీ పిలుపు మేరకు కేజ్రీవాల్ అరెస్టు కు నిరసనగా స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్దగల ధర్నాచౌక్ లో జరిగిన సామూహిక సత్యాగ్రహ దీక్షల లో పాల్గొని వివిధ పార్టీల నేతలు మోదీ నిరంకుశ పాలన పై ధ్వజ ముంచెత్తారు.సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రకటన రాగానే కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం , బిజేపి కుట్రపూరిత రాజకీయాలు కు నిదర్శనం అన్నారు.కేజ్రీవాల్ చరిష్మాకు బయపడే లిక్కర్ కుంభకోణం పేరుతో వెనక్కు తీసుకున్న పాలసీపై రాజకీయ కుట్రలు చేసి కేజ్రీవాల్ ను అక్రమం గా నిర్బంధం లో ఉంచారన్నారు.దేశానికి అప్రతిష్ట కూడగట్టి మోదీ ఇలాంటి అప్రజాస్వామిక విదానాలు అవలంబిస్తున్నాడని ఈ ఎన్ని కల్లో ఇండియా కూటమి ని ప్రజలు బలపర్చాలని కోరారు.కేజ్రీవాల్ ను వెంటనేవిడుదల చేసి తప్పు సరిదిద్దు కోవాలనిబిజేపిని హెచ్చరించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆమ్‌ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ ఆమ్‌ఆద్మీపార్టీ, కేజ్రీవాల్ ప్రతిష్ట ను దెబ్బతీయడానికే కేజ్రీవాల్ పై అక్రమ కేసు మోపారని అన్నారు.కేజ్రీవాల్ రాజకీయ ప్రత్యర్దిగా రాజీలేని పోరాటం మోదీపై చేయబట్టే ఇండియా కూటమి తరపున స్టార్ క్యాంపెయిన్ చేయకుండా కేజ్రీవాల్ ను నిర్బందించారని విమర్శించారు.స్వతంత్ర ప్రతిపత్తి గల రాజ్యాంగ సంస్థల ను తమ అక్రమ వసూళ్ల కు రౌడీ గ్యాంగ్ గా వినియోగించుతున్నతీరు, ఎలెక్టోరల్ బాండ్ల వ్యవహారం చూస్తే దేశానికి ప్రమాదకరం అయిన సంకేతాలు కనబడుతున్నాయని అన్నారు .ప్రజలు పోరాటం ద్వారా నే నియంతలనుండి రాజ్యాంగం, సంస్థలు,చట్టాలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మోదీ కేజ్రీవాల్ ను జైలులో పెట్టగలిగే ఆరే కాని ఆయన భావజాలం నుండి తప్పించుకోలేరని అన్నారు.కేజ్రీవాల్ విడుదల అయ్యే వరకు,మోదీనిగద్దె దించేవరకు తమపోరాటం కొనసాగుతోంది అన్నారు.తెలంగాణా జనం సమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ విదానాలు అప్రకటిత ఎమర్జెన్సీ ని తలపిస్తున్నాయని అన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు సంఘటితమై ప్రజాస్వామ్య రక్షణకై ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు.. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమి ని బలోపేతం చేసి మోదీ నిరంకుశ పాలన అంతం చేయాలని అన్నారు.కేజ్రీవాల్ అరెస్టు అక్రమమని,ఆయన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సామూహిక సత్యాగ్రహం దీక్షల్లో ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు,ప్రదాన కార్యదర్శి గంధం పుల్లయ్య, ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, కొత్తగూడెం -భద్రాద్రి జిల్లా కన్వీనర్ చరపా పాపారావు దొర, నాగేంద్ర బాబు, సంగమేశ్వర ప్రసాద్ తదితరులు ఆప్ దీక్షలలో ప్రసంగించారు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్రశ్రీకాంత్,టిజేయస్ జిల్లా ప్రదానం కార్యదర్శి యస్కే సర్దార్, సిపిఐ నాయకులు మేకల శ్రీనివాస్ రావు,కార్మిక నాయకులు మందావెంకటేశ్వర్లు తదితరులు శిబిరం లో పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు.బిఆర్యస్ నేత నామ నాగేశ్వరరావు పోన్ ద్వారా నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించారు.దీక్షలో పాల్గొన్న వాలెంటీర్లు" రఘుపతి రాఘవ రాజారాం,పతిత పావన సీతారాం!నబ్కోనమ్మతి దేబగువాన్,ఈశ్వర్ అల్లాతేరేనాం"అంటూ చప్పట్లతో దీక్ష కొనసాగించారు.

# రంజాన్ మాసం పవిత్రమైనది

**-ఈ మాసంలో నిష్ఠతో మెలిగిన వారికి స్వర్గ లోకం ప్రాప్తిస్తుంది**

**-రంజాన్ మాసం లో కోరుకున్న కోరికలు అల్లా తీరుస్తాడు**

**- షబ్ ఏ ఖదర్ లో మౌలానా**

**-భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా షబ్ ఏ ఖదర్**





నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి):రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని మౌలానా మహమ్మద్ రెహమాన్ అన్సారి ఖాదిరి అన్నారు. శనివారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామియా మస్జిద్ నిర్వహించిన షబ్ ఏ ఖదర్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక బోధన చేశారు. అల్లా ముస్లింలకు స్వర్గలోక ప్రాప్తి కలిగే విధంగా ఈ నెలలో ఆధ్యాత్మిక చింతనతో మెలిగితే మానవునికి అంతటి సువర్ణ అవకాశాన్ని కల్పిస్తానని ఖురాన్ లో చెప్పడం జరిగిందన్నారు. ఇంతటి పవిత్రమైన రంజాన్ మాసంలో అల్లా చెప్పిన విధంగా నడుచుకున్నవారు దేవుడికి దగ్గర అవుతారని తద్వారా స్వర్గలో కం ప్రాప్తిస్తుందన్నారు. భూమిపై ఉన్నంతకాలం ఏ లోటు రాకుండా సమాజంలో మీ బాగోగులు చూసుకుంటానని అల్లా ఖురాన్ లో చెబుతున్నాడు అన్నారు. నిష్ఠతో రోజా, జకాత్, ఫిత్రా, నమాజ్ నిబంధనలు పాటిస్తే అల్లా అనుగ్రహం భక్తులపై ఉంటుందన్నారు. ఈ నెలలో పేదలకు దాన ధర్మాలు చేయడం అన్నదానం చేయడం కచ్చితంగా అమలు చేస్తూ ఈ మాసం యొక్క పవిత్రతను పొందాలని ఆయన సూచించారు. తమ వద్ద ఉన్న బంగారం,స్థిరాస్తులపై ఖురాన్ లో చూపిన విధంగా జకాత్ ద్వారా పేదలకు దాన ధర్మాలు చేయాలని ఆయన సూచించారు. షబ్ ఏ ఖదర్ రోజు రాత్రి చేసే నమాజ్ ఇతర ధార్మిక కార్యక్రమాలతో అల్లా అనుగ్రహం పొందుతారన్నారు. ఈ రాత్రికి అల్లా తమ దూతలను భూమిపైకి పంపుతాడని తాను మొదటి ఆకాశంలో భక్తుల విన్నపాలను వినడానికి సమీపంగా వస్తాడని ఆయన వివరించారు. ఈ రాత్రికి భక్తులు కోరిన కోరికలు తీర్చడానికి అల్లా ముందుకు వస్తాడన్నారు.

ఇలాంటి పవిత్రమైన రోజు భక్తితో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ బాధ్యులు, ముస్లిం మత పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరుకే పశువైద్యశాల అందుబాటు లేని సిబ్బంది





ఊరుకొండ ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): ఊరుకొండ పేట బిజెపి రేపాని శ్రీనివాస్. జిల్లా అధికారులు స్పందించి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్

నాగర్ కర్నూలు జిల్లా కోరుకొండ మండలం ఊరుకొండ పేట లో ఉన్నటువంటి పశువుల దవఖాన ఎప్పుడు చూసినా మూతనే పడి ఉంటది ఊరుకొండ పేట నర్సంపల్లి జకినాలపల్లి ఠాగూర్ తండా రెడ్యా తాండ. వివిధ గ్రామాలకు సంబంధించిన ఈ హాస్పిటల్ ఏదోకొచ్చిన పశు వు లు.వివిధ రకాలైన రోగాలు వచ్చిన పశువులు దవాఖానకై వచ్చిన. దవఖాన ఎప్పుడు చూసినా మూతపడే ఉంటది. జిల్లా ఉన్నతాధికారులు ఊరుకొండ మండలానికి పట్టించుకునే నాథుడే లేదు గాలకుంటి వ్యాధులతో పశువులు వేసవికాలంలో వివిధ రోగాల బారిన పడు పశువుల డాక్టర్ అందుబాటులో లేకపోవడం వలన రైతులు ఎప్పుడొస్తాడో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నారు. పశువులకు సిమన్ చేయాలన్న పశువుల దవఖాన దగ్గరికి పశువులను కొట్టుకొని వచ్చిన డాక్టర్ లేవకపోవడంతో కాంపౌండర్ లేకపోవడంతో రైతులు ఆవేదనతో వెనిదిరిగి వెళ్లడం జరుగుతుంది దవఖానలో మందులు కూడా సరిగా ఉండక ఏ రోగానికి ఏ మందులు ఉంటాయో కూడా తెలియని పరిస్థితి గతంలో ఒకప్పుడు గతంలో ఒకప్పుడు ఊరుకొండ పేట దవఖానలో ఇలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో కళకళలాడేది అలాంటి దవఖాన ఈ రోజు వెలవెలబోతున్నది పాడి పరిశ్రమనే జీవనాధారంగా చేసుకున్న పాడి రైతులు తమ ఆవులకు వ్యాధి సోకినప్పుడు దవఖానకు వెళితే అక్కడ డాక్టరు ఉండదు కాంపౌండర్ ఉండదు సరైన మందులు ఉండవు మాలాం పౌడర్ తప్ప ఈ పశువుల దవకాలలో ఏ మందులు దొరకడం లేదు ప్రతి సంవత్సరము మందులు ప్రతి దవాఖానకు గవర్నమెంట్ కేటాయించిన క్యాల్షియం బాటిల్ కేటాయించిన వివిధ రకాలైన మందులు కేటాయించిన ఇలాంటి మందులు ఎక్కడ పోవుచున్నవో ఎవరికీ తెలియడం లేదు. ఉరుకొండ పేట పాడి రైతు బుడుమ జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు మా రైతుల పరిస్థితి చూసి జిల్లా అధికారులు దవాఖానపై. సిబ్బందిపై. స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు. బిజెపి నాయకుడు రేపాని శ్రీనివాసులు. కోరుతున్నారు. ఊరుకొండ పెట్ బీజేపీ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులు ఉరుకొండ మండలం ఊరుకొండ పేట పశువైద్యశాల పరిస్థితి చూసి వెంబడి స్పందించి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా జిల్లా ఉన్నంత అధికారులను తెలిపారు

# అంబటి శ్రీనివాస్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



నర్సంపేట ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ కి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమనేత నాడు జేఏసీ కన్వీనర్ గా సబ్బండ వర్గాల ప్రజల మన్ననలు పొంది బడుగు బలహీన వర్గాల ప్రజాగొంతుక గా విప్లవ భావాలను పునికిపుచ్చుకొని ఎందరో నేలకొరిగిన అమరవీరుల ఆశయ సాధకుడు నేడు సమాజంలో ప్రజా సమస్యల సాధన కోసం ప్రతిఘటించే యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న అంబటి శీనన్న నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ప్రజాక్షేత్రంలో ప్రజలకు మరింత సేవలు అందించాలని వారికి భగవంతుడు ఎల్లవేళలా తోడుండాలని మనసారా కోరుకుంటూన్నాను అని అన్నారు. వారికి మరొక్క మారు పుట్టినరోజు శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగం, దండం రతన్ కుమార్, ఖానాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, ఆదివాసి నాయకులు కొట్టెం నర్సయ్య, కటారి ఉత్తమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ వేములపెల్లి.



ఖానాపురం ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోడ మంగ్యనాయక్ భద్రమ్మ దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్కు ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై నూతన వధూవరులు బోడ శ్రీకాంత్ మానసలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షుడు గంగాపురం రాజు, నాయకులు ఎస్.కె మౌలానా, గంగాపురం అనిల్, మర్రి రామస్వామి, బోడ దేవ, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్, బోడ పున్నం, పాలకొండ ఐలయ్య, తుక్కాని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ అసిస్టెంట్స్ కి రెమ్యునరేషన్ పెంచాలి. టీ పీ టీ ఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి డిమాండ్



కరీంనగర్,ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి):ఈ నెల 3వ తేది నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సంబంధించి స్పాట్ మూల్యాంకనం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లా ల్లో జరుగుతుంది. ఈ నేపథ్యంలో స్పెషల్ అసిస్టెంట్స్ గా జిల్లా లోని హెచ్ అర్ ఏ పరిధి లో మాత్రమే పని చేస్తున్న ఎస్ జీ టీ,పి ఈ టీ లను తీసుకోవాలి, కానీ సరిపడని పక్షంలో జిల్లా కేంద్రం నుండి 20కిలోమీటర్ల దూరం లో పని చేసిన వారిని కూడా తప్పని సరి చేసి విధులను కేటాయించారు. 8కిలోమీటర్ల దూరం దాటితే వారికి టీ ఏ"డి ఎ మంజూరు చేయాలని టీ పి టీ ఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.అంతేసరు డబ్బులు చెల్లిస్తే వారికి అన్యాయం జరుగుతుందని ప్రస్తుతం చెల్లిస్తున్న రెమ్యునరేషన్ కేవలం 250 మాత్రమే ఉందని ఇది వారు చేస్తున్న విధులకు సరిపోదు అని , వెంటనే వారికి రెమ్యునరేషన్ 250 రూపాయల నుండి 5 వందల రూపాయలకు పెంచాలని,వీరికి టీ ఏ"డి ఎ కూడా వర్తింపజేయాలని వారు తెలిపారు.

అలాగే స్పాట్ కేంద్రం పని చేసిన స్పెషల్ అసిస్టెంట్స్ కు సెలవు దినాల్లో పని చేసినా కాలానికి సి సీ ఎల్స్ మంజూరు చేయాలని వీరుఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ మధుసూదన్ చారి కి రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు కు ఫాక్స్ ద్వారా టీ పి టీ ఫ్ సంఘం తరుపున వినతి పత్రం సమర్పించారు

# దగ్గుబాటి దుష్ప్రచారం మానుకో ... మేయర్ మసీమ్ సలీం.



అనంతపురం, ఏప్రిల్ 07 : ( వుదయం ప్రతినిధి ) అనంతన్న గురుంచి మీ బాబాయి అనంతయ్యను అడిగి తెలుసుకో. అర్ధరాత్రి ప్రజలకు సేవలు అందించిన నాయకుడు ఎమ్మెల్యే అనంత.జిల్లాలో 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కించపరిచేలా టీడీపీ అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ చేస్తున్న వ్యాఖ్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని నగర మేయర్ మహమ్మద్ వసీం హెచ్చరించారు. ఆదివారం అనంతపురంలోని తన నివాసంలో నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని 9 నెంబర్లు అంటూ మాట్లాడుతున్న దగ్గుబాటి ప్రసాద్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వ్యక్తిత్వం,ప్రజా సమస్యలపై ఆయన స్పందించే తీరును మీ బాబాయి అనంతయ్యను అడిగితే చెపుతారని సూచించారు. ఎక్కడో హైదరాబాద్ లో వ్యాపారాలు చేస్తూ చంద్రబాబు, లోకేష్ కు కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్న నీకు అనంతపురం నగరంలో పట్టుమని పది డివిజన్ల పేర్లు అవి ఎక్కడ వస్తాయో కూడా నీకు తెలియవు అని ప్రశ్నించారు. కనీసం నీవు ఏ డివిజన్లో ఉన్నావో ఆఖరికి అనంతపురంలో ఓటు హక్కు ఉందో లేదో ఓసారి తెలుసుకోవాలని హితవు పలికారు. నన్ను గెలిపిస్తే నేను స్థానికంగానే ఉంటాను అర్ధరాత్రి అయినా ఫోన్ చేస్తే స్పందిస్తాను అని దగ్గుపాటి చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంబం గత 40 ఏళుగా నిత్యం ప్రజలలోనే ఉందని అర్ధరాత్రి కూడా ప్రజలు నేరుగా వెళ్లి తమ సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వారి వద్ద ఉందన్నారు.కరోనా విపత్తులో తన వయసుని సైతం లెక్కచేయకుండా ఐసీయూ వార్డులలోకి సైతం వెళ్లి కోవిడ్ బాధితులతో మాట్లాడి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి భరోసా నింపిన తీరును నగర ప్రజలను ఎవరిని అడిగినా చెపుతారన్నారు.అదేవిధంగా అనంతపురం నగరంలో మూడు రోజులపాటు వరద ప్రభావిత ప్రాంతాలలోనే వరద నీటిలోనే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పర్యటిస్తూ బాధితులకు అండగా నిలిచిన తీరును ఆ ప్రాంత ప్రజలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేసిన అభివృద్ధి నీవు ప్రచారానికి వెళ్లే ఏ ప్రాంత ప్రజలను అడిగినా చెపుతారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు పని చేయలేదని గాలివాటం టికెట్ తెచ్చుకున్నవని నీకు నీ పార్టీ నేతలే సహకరించని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కించపరిచేలా మాట్లాడితే ప్రజలే సరైన రీతిలో బుద్ధిచెపుతారని హెచ్చరించారు. అనంతపురం నగరంలో ఎప్పుడూ లేని అభివృద్ధి జరిగింది. గత పాలకవర్గము, గత ఎమ్మెల్యే హయాంలో నిత్యం పర్సెంటేజ్ ల కోసం, అవినీతి సొమ్ముల కోసం ఘర్షణ పడింది విమర్శలు చేసుకున్నది వాస్తవమో కాదు ఓసారి తెలుసుకోవాలన్నారు. ప్రస్తుత పాలకవర్గము, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి సహకారంతో అభివృద్ధి ధ్యేయంగా, అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తుంటే ఎన్నికల్లో టిక్కెట్టు పొందిన అనంతరం అనంతపురం కు వచ్చిన నీవు అవినీతి గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు.

# బ్రహ్మాచారి కుటుంబాన్ని పరామర్శించిన :తీన్మార్ మల్లన్న



పాలకుర్తి ఏప్రిల్ 7 (వుదయం ప్రతినిధి ): మండలం గూడూరు గ్రామానికి చెందిన తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ బ్రహ్మాచారి తండ్రి కాసోజు లక్ష్మయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు మరణం వార్త విని తీన్మార్ మల్లన్న పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటా అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజని కుమార్
, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి గాడి పెల్లి యాకన్న వారి కుటుంబ సభ్యులు జిల్లా టీం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు





హనుమకొండ, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ శాఖ అధ్వర్యంలో ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ లోని పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు ఈసీజీ, 2%ణ% –ఇకో, షుగర్ ఇతర పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ డా.అశ్విని తానాజీ వాఖడే గుండె శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు గుండె వైద్య శిబిరం నిర్వహించినందుకు ఐఎంఏ వరంగల్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డా.అన్వర్ మియా మాట్లాడుతూ త్రినగరంలోని పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికుల ఆరోగ్య బాధ్యత మాది అని, వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా దృష్టికి తీసుకొస్తే పూర్తి ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ గుండె వైద్య నిపుణులు పాల్గొని 820 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈకార్యక్రములో సేవలంచిన గుండె వైద్య నిపుణులు డా.మమతా రెడ్డి, డా.రామ్ రెడ్డి, డా.షఫీ,డా. రామకృష్ణ రెడ్డి, డా .మాధవి భోగల్, డా .భగీరథ్, డా.ఫణీంద్ర , డా.మల్లికార్జున్ లను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. కాళీ ప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏఅధ్యక్షులు డా.కాళీ ప్రసాదరావు, కోశాధికారి డా.దిడ్డి శ్రావణ్ కుమార్, రావు, డా.నాగార్జున రెడ్డి, డా.వెంకటస్వామి డా.అజిత్, డా.వేములపల్లి నరేష్, డా.తెలుగు రామకృష్ణ, డా.శిరీష్,డా.తిరుపతి రెడ్డి, డా బందెల మోహన్,డా.పోలా నటరాజ్, మున్సిపల్ వైద్యాధికారి డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాదాన్ని ఓడించండి!

**ఈనెల 11న వామపక్షాల జిల్లా సదస్సును జయప్రదం చేయండి.!**
**– వాపక్ష పార్టీల పిలుపు**



హనుమకొండ, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మతోన్మాదానికి వ్యతిరేకంగా హనుమకొండ జిల్లాలోని హరిత హెూటల్లో వామపక్షాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న ఉదయం 10 గంటలకు జరిగే జిల్లా సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సిపిఐ జిల్లా కార్యదర్శిలు బోట్ల.చక్రపాణి,కర్రే బిక్షపతి ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈరోజు సిపిఎం జిల్లా కార్యాలయంలో వామపక్షాల సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల పైన విపరీతమైన నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతుందన్నారు గతంలో ఇచ్చిన హామీలు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు బ్యాంక్ అకౌంట్ లో 15 లక్షలు వారు విమర్శించారు రైతులకు రుణమాఫీ చేయకుండా కార్పొరేట్ పెట్టుబడుదారులకు 60 కోట్లు రాయితీలు ప్రకటించిందని వారు పేర్కొన్నారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ఎల్ఐసి బొగ్గు విమానయానం బిఎస్ఎన్ఎల్ బ్యాంకు లను ప్రైవేటుపరం చేస్తుందని వారు మండిపడ్డారు ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో బిజెపి అవినీతికి పాల్పడిందని, రాజ్యాంగబద్ధమైన ఈ డి, సి బి ఐ ఎలక్షన్ కమిషన్ లాంటి సంస్థలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీలను నాయకులను ఇబ్బందులకు గురి చేస్తుందని వారు మండిపడ్డారు.బిఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి కొడగని.శివాజీ, ఎం సిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం.నాగార్జున, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల. బాలరాజ్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రొయ్యల.రాజు, %ఎశ్రీజూ% రెడ్ ఫ్లాగ్ జిల్లా కార్యదర్శి సుదమల్ల భాస్కర్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ హాకీమ్ నవిద్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం చుక్కయ్యలులి మాట్లాడుతూ.....ప్రజాస్వామ్యం లౌకికత్వ విలువలు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్ర బీజేపీ చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను నుండి ప్రజలను పక్కదారి పట్టించడం కోసం దేశంలో కుల మతాల మధ్య వైశ్యామ్యాలు పెంచుతూ మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని వారు మండిపడ్డారు ఈ విధానాలను నిరసిస్తూ నెల 11న ఉదయం 10 గంటలకు హరిత హెూటల్ లో జరుగుతున్న సదస్సులో రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు కావున ప్రజలు మేధావులు, విద్యార్థి నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు

# జ్ఞానేశ్వర ఆరక్షిత బాలురకు సంప్రదాయ దుస్తుల పంపిణీ..











నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని జ్ఞాన సరస్వతి దేవలయ ప్రాంగణంలోని జ్ఞానేశ్వర అరక్షిత బాలుర ఆశ్రమంలో ఆదివారం నాడు కంచర్ల విక్రాంత్ ఆనంద్ పుట్టినరోజు వేడుక జరిగింది.ఉగాది పర్వదినం సందర్భంగా అరక్షిత బాలలకు సాంప్రదాయ దుస్తులను జ్ఞాన వికాస భారతి సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేటకు చెందిన కంచర్ల ఆనంద్, విక్రంత్ లు 15మంది అనాధ బాలలకు సంప్రదాయ దుస్తుల పంపిణీ చేశారు. అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు పండుగలను సాంప్రదాయ దుస్తులలో చేసుకోవడం ప్రారంభించాలని సూచించారు. జన్మదిన,వివాహ వేడుకలను అనాధ ఆశ్రమంలో జరుపుకోవాలని,అరక్షితలకు సామాజిక సేవ దృక్పథంతో కంచర్ల ఆనంద్ సేవను కొనియాడారు.ఈకార్యక్రమంలో జ్ఞాన వికాస భారతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మాచారి,అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సోమ ప్రగతి గౌడ్,ప్రధాన కార్యదర్శి సుధారాణి ప్రచార కార్యదర్శి సురేందర్ జ్ఞానేశ్వర్ ఆశ్రమ ట్రస్టు కన్వీనర్ ఆకారపు విశ్వనాథం,ఆశ్రమ నిర్వాహకులు దొడ్ల నారాయణరెడ్డి,జ్ఞాన వికాస భారతి సభ్యులు,ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది సంబరాలు.





నర్సంపేట ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం ఆర్యవైశ్య శుభకార్య వేదిక ప్రాంగణంలో ఆర్యవైశ్య మహిళా విభాగ్ నర్సంపేట అధ్యక్షురాలు శింగిరికొండ రజనీ గుప్త ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన వేడుకలు నిర్వహించినారు. ఆదివారం ఉదయం వేడుకలు ఏర్పాటు చేయగా ఆర్యవైశ్య మహిళా విభాగ్ సభ్యులు అందరూ పాల్గొనీ పిండి వంటలు, ఉగాది బచ్చాలు, ఉగాది పచ్చడి, మామిడి ఆకులు, వేపాకు పిండి వంటలతో స్వీట్ బచ్చాలు హాట్ బచ్చాలతో ఉగాది సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది వేడుకలు ఆనంద ఉత్సవాలతో ప్రతిరోజు పండుగలాగా పండుగ పర్వదినం నా తల్లిదండ్రులను స్మరిస్తూ వయసులో పెద్దవారిని గౌరవ సాంప్రదాయంలో గౌరవిస్తూ అక్క చెల్లెలు బంధుమిత్రులు పాడిపంటలు పశువు గోదా పచ్చగా అన్నదాత రైతు ఆనందాన్ని గుర్తు చేస్తూ పండుగ వేడుకలు తంబోలా గేమ్స్ తోఆనందంగా జరుపుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చందా స్రవంతి గుప్త, ఇమ్మడి పద్మ, ఇరుకుల్ల రజిత, వజినెపల్లి శారద, వేములపల్లి ఉమాదేవి,
చకిలం శారద, రాజ కళ, ప్రతిమ, అనూష సువర్ణ సుజాత, సంగీత, స్వరాజ్యం, మంజుల సునంద సాగరిక పుష్పలత, మద్దేనపల్లి రమాదేవి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి.

**–జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**



ఖమ్మం ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి):మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కోరారు. శనివారం లకారం టాంక్ బండ్ వద్ద జిల్లా యంత్రాంగంచే ఓటరు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఓటు ఎంతో కీలకమైందని మీరు ఖమ్మం ఎంపీని ఎన్నుకుంటే ఎంపీలంతా కలిసి ప్రధానమంత్రిని ఎన్నుకుంటారని పేర్కొన్నారు. దేశాన్ని శాసించే ప్రధాని ఎవరు ప్రభుత్వం ఏది అనేది మీ ఓటు ద్వారానే తెలుస్తుందన్నారు. మన దేశ భద్రత ఎలా ఉండాలి ఫారెన్ పాలసీ ఎలా ఉండాలి అనేది కూడా ప్రధానమంత్రి స్థాయిలో నిర్వహిస్తారు అన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమే అన్నారు. ఓటు హక్కు ఉన్న వారు తప్పకుండా ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవాలన్నారు. మరో వారం రోజులు కొత్త ఓట్లకు నమోదుకు అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరిణి తాండవం నృత్యం, ఆర్కెస్ట్రా, మిమిక్రి, సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యూవరాజ్, ఆర్డీఓ జి.గణేష్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె. శ్రీరామ్, పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బపై అవగాహన కల్పించిన వైద్యులు

వికారాబాద్, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మాధురి ఉపాధి కూలీలకు, ప్రజలకు వడదెబ్బ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఉపాధి కూలీలు ఉదయం సమయంలోనే పనిచేయాలన్నారు.
ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ చంద్రప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్యంలో చిన్నారి ప్రతిభ




నిర్మల్ జిల్లా ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): శనివారం హైదరాబాదులో మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో భారతదేశ గౌరవ పురస్కారాలు 2024 కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలో పట్టణంలోని విజయనగర్ కాలనీ చెందిన జి ప్రవీణ్ రజిత దంపతుల కూతురు శరణ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి భారత దేశ గౌరవ పురస్కారం తోపాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి శరణ్యను నాట్య గురువు నవ్య, కాలనీ వాసులు అభినందించారు .

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి ఘన సన్మానం



హైదరాబాద్,ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య శ్రీశైల పుణ్యక్షేత్రానికి వెళ్తున్న సందర్భంగా ఆదివారం వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి నివాసానికి విచ్చేసిన సందర్భంగా, ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, , నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ. లు ఎమ్మెల్యే ఐలయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ నాయకులు సంజీవ యాదవ్,జక్కుల చిన్న జంగ య్యా యాదవ్ , సంజీవరెడ్డి, అంజయ్య,
ఉప్పు ఆంజనేయులు, మిరియాల రాజయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆది శ్రీనివాస్



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం ఊట్పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు మల్లన్న జాతర ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలం..




కొండపాక/వుదయం:
కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,ఆదికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి కరువును తీసుకొచ్చిందని మాజీ ఎఫ్డిసి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని దుద్దెడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని వైష్ణవి గార్డెన్ లో ఈ నెల 11 వ తేదీన మండల స్థాయి నేతలు, కార్యకర్తలతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి లు, బిఆర్ఎస్ పార్టీ నేతలు హాజరవుతారని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపరించిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ అధికారంలో రావడానికి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలైన రెండు లక్షల రుణమాఫీ, 4 వేల పెన్షన్, మహిళలకి 2,500, రైతాంగానికి కావాల్సినటువంటి 24 గంటలు కరెంటు గానీ సాగునీరు అందించడంలో, గ్రామీణ ప్రాంతాలలో మంచినీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కప్పిపుచ్చుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ కేసుల రూపంలో ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఎండగట్టాలంటే వెంకటరామిరెడ్డి నీ రెండు లక్షల పైచిలుకు మెజార్టీ ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ రైబాస మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య,బారాస మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్,పెద్దంకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# షడ్రుచుల నూతన సంవత్సరాది ఉగాది

## –జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్





మంచిర్యాల జిల్లా ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): షడ్రుచుల సంవత్సరాది ఉగాది పండుగను ఘనంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా సాహితీ సంరక్షణ సమితి, సంగీత సాహిత్య సుధా వాహిని సంయుక్తంగా నిర్వహించిన ఉగాది స్వాగత కవి సమ్మేళనం కార్యక్రమానికి ఉభయ సంస్థల అధ్యక్షులు దండ నాయకుల వామన్ రావు, డా. దాసరి శ్రీనాథ్ గౌడ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొల్పడం, ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కవులు, క్రాంత దర్శకుల పాత్ర ఎనలేనిదని అన్నారు. సమాజంలో జరుగుతున్న దృశ్యాలను తనదైన శైలిలో దర్శించి, విశ్లేషించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించే అద్భుతమైన కళ నైపుణ్యం గల కవులు ఎందరో ఉన్నారని, తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. బాల్యంలో తెలుగు కవితలు రాయడం అలవాటు ఉందని, తెలుగు పండితుల సాహితీ గోష్టిలో పాల్గొనే వాడినని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాహితీ సంరక్షణ సమితి, సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థల సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో శతావధాని డా. ఎం.వి. పట్వర్ధన్,
యువ కళా సమితి అధ్యక్షుడు బోనగిరి రాజరెడ్డి, సంస్థల ప్రధాన కార్యదర్శులు అల్లాడి శ్రీనివాస్, దుర్గం రాజేశం గౌడ్, అడ్డగూరి శ్రీలక్ష్మి, దాసరి పద్మ, రాగావధాని పొనకంటి దక్షిణామూర్తి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, కవయిత్రులు పాల్గొన్నారు.

# హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మాతృమూర్తికి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) తెలంగాణ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మునుగోటి నవీన్ రావు మాతృమూర్తి విమలాదేవి గత నెల 25న మరణించగా ఆదివారం కరీంనగర్ లో జరిగిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని నవీన్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్ర పటం వద్ద నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడు కృష్ణారావుతో పాటు రాజోజు సదానందాచారి తదితరులు పాల్గొన్నారు

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్

## – అభ్యర్థి అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం కృషి చేయాలి

## –మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



నాగర్ కర్నూల్ 07(వుదయం ప్రతినిధి) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసంకృషి చేయాలి అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం నాడుజిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్
పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ యువజన, పార్టీ సోషల్ మీడియా సభ్యుల సమావేశానికి హాజరై యువకులకు, సోషల్ మీడియా సభ్యులకు దిశానిర్దేశం చేసిన మాజీ శాసన సభ్యులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో బళ్ళలు గుద్దే వాళ్ళు కావాలా, ప్రశ్నించే వాళ్ళు కావాలా ఒకసారి ఆలోచించండి..మన నాగర్ కర్నూల్ లో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరాలి,మన పార్టీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలి...నాగర్ కర్నూల్ లో గెలిచేది కేవలం బి ఆర్ ఎస్ పార్టీ మాత్రమే...
రాబోయే ఎన్నికల్లో యువకులు అందరూ కష్టపడి పనిచేయాలి,సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, ఫేక్ ప్రచారానికే కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు
కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి..
సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్, బిజెపి పార్టీ తప్పుడు నిర్ణయాలను ప్రజలకు వివరించాలి..
యువకులను ,మన సోషల్ మీడియా యూత్ ను పోలీస్ అధికారులు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సహించము..
తెలంగాణలో ఈరోజు రైతులు చాలా కష్టాల్లో వున్నారు...టైమ్ కు కరెంట్, సాగునీరు లేక పంటలు ఎండిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నారు...ప్రజలు ,రైతులు మార్పు కోరుకున్నారు..
వాళ్ళ జీవితాల్లో మార్పులు వస్తాయి అని వాళ్ళు అనుకోలేదు...
అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. అరచేతిలో వైకుంఠం చూపించి హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసే పరిస్థితి లేదు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ మోసం చేశారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. వంద రోజుల తర్వాతే కోడ్ వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోంది.
వీటిపై పార్లమెంట్ లో ప్రశ్నించాలంటే బీఆర్ఎస్‌కు బలమివ్వాలి. ప్రశ్నించే గొంతును గెలిపించండి. తెలంగాణ అభివృద్ధి కోసం కష్టపడిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి.
కేసీఆర్ చేసిన అభివృద్ధిని, పథకాలను అడ్డుకుంటున్నారు.
నీళ్లు రావడం లేదు, కేసీఆర్ కిట్ అందడం లేదు. అన్ని వర్గాలను కాంగ్రెస్ కష్టాలపాలు చేసింది. బీజేపీ పాలనలో గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయి. ఆ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు.
కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. దేవుడితోపేరుతో రాజకీయాలు చేయడం కాదు, చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి. కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదు. అవసరమైతే మా ప్రాణాలను అడ్డుపెట్టి కాపాడుకుంటాంఈ సమావేశంలో అన్ని మండలాల, గ్రామాల పార్టీ యువజన విభాగం నాయకులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# బిసి సంక్షేమ సంఘం కోరుట్ల మండల నూతన కార్యవర్గ ఏర్పాటు..



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల కమిటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు నల్ల వెంకటేశ్వర్ రాష్ట్ర కార్యదర్శి బొమ్మిల శంకర్ ఉప్పరపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేశారు ఇందులో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి బలుసు రాజిరెడ్డి ఉపాధ్యక్షులు లోరక శ్రీకాంత్ కార్యదర్శి దోనె రాజ్ కుమార్ సంయుక్త కార్యదర్శి బోదుకం చంద్రశేఖర్ లకు నూతనంగా నియమించడమైనది ఇట్టి కార్యక్రమంలో బీసీ నాయకులు పోతు సత్యనారాయణ మాచర్ల సదానందం ఆవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సమాజ జాగ్రుతంలో జర్నలిస్టులు కీలకం..





కొండపాక/వుదయం:
సమాజాన్ని జాగృతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ చిట్టీ దేవేందర్ రెడ్డి లు అన్నారు.కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఉమ్మడి కొండపాక మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యాలయాన్ని ఉమ్మడి కొండపాక మండలం జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చిలుముల వెంకటేశం తో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి,సమాజానికి మధ్య వారధిగా ఉంటూ,ప్రజల సమస్యలను నిరంతరం ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా కృషి చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.జర్నలిస్టు వృత్తి చాలా సాహసోపేతమైనదని అన్నారు. జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కీ రెడ్డి ప్రభాకర రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి,రైభాస మండల మాజీ కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్,అరేపల్లి మహదేవ్ గౌడ్,దుద్దెడ దేవా సంఘం అధ్యక్షులు బాకీ ప్రభాకర్,పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్ట పరశురాములు ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ నీ పరామర్శించిన మాజీమంత్రి దయాకర్ రరావు



జగిత్యాల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తండ్రి హన్మంతరావు (న్యాయవాది) ఇటీవల అనారోగ్యంతో మరణించగా జగిత్యాల హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల ఎమ్మెల్యే సంజయ్ నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు


# ప్రజల్లో ఆధ్యాత్మిక భావన అలవాడడం చాలా మంచిది...

## –కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) సమాజంలో ఆధ్యాత్మిక భావన అలవడి తేనే భావి సమాజం క్రమశిక్షణతో ముందుకు పోతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముందస్తు ఉగాది ఉత్సవాల్లో జువ్వాడి నర్సింగరావు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను జువ్వాడి నర్సింగరావు కొనియాడారు అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు అనంతరం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ సత్య సాయి సేవ సమితి తరపున నిర్మించబోయే సాయి ఆలయానికి తమవంతుగా వ్యక్తిగత తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు చిదురాల అశోక్ చిరాల నారాయణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు కర్ణాకర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడు లక్ష్మీనారాయణ నాయకులు సంఘ లింగం లక్కాకుల సద్గురు శంభోజి మధు తెడ్డు విజయ్ చిట్యాల సందీప్ భువనే సదానంద్ రామ్మోహన్ నీలి శ్రీనివాస్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో లేగ దూడే మృతి



కొత్తగూడ ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) : విద్యుత్ తీగలు తెగిపడి షాక్ తగిలి ఓ లేగ దూడ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.పశుగ్రాసం కోసం అడవికి వెళ్లి మేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ తీగ తెగి పడి లేగ దూడ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలలోకి వెళితే మండలంలోని ముస్మి గ్రామనికి చెందిన కూస సూరయ్యకు గల రెండు లేగ దూడలు ఆదివారం రోజున పక్కనే ఉన్న ముస్మి గ్రామ పంచాయితీ పరిధిలోని అడవి ప్రాంతానికి మేత మేసుకుంటూ వెళ్లాయి.ఆ సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ లైన్ తెగి పడడంతో ఒక లేగ దూడ అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన లేగ దూడ సుమారు 25 వేల రూపాయలు విలువ కలిగి ఉంటుంది అని గ్రామస్తులు తెలిపారు.ఈ అడవి ప్రాంతంలో నిత్యం ప్రజలు, రైతులు సంచరిస్తూ ఉంటారు. ఆ సమయంలో అటుగా ఎవ్వరు వెల్లకపోవడంతో పెనుప్రమాదం తప్పినట్లైంది. కాగా నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 07( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి,సెక్రటరీ జి. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న జరుపుకుంటామన్నారు. 1948న ఏర్పాటైన ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవంనిర్వహిస్తున్నారు. ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ముఖ్య ఉద్దేశం. నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, బిజీ బిజీ ఉన్న లైఫ్లో ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించలేకపోతున్నారు. దీంతో చాలా మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు 5 అలవాట్లు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు.పౌష్టికాహారం, వేళకు భోజనం,విటమిన్లు, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే కూరగాయలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవు అన్నారు.



రోజూ క్రమం తప్పకుండా నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలామంచిది అన్నారు .ఈ అలవాటు వల్ల బరువు తగ్గుతుంది.డిహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. జీర్ణక్రియ, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మిమ్మల్ని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యాయామం చేయడం వల్ల చురుగ్గా ఉంటారు. మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు దరిచేరవు. వ్యాయామం చేసేందుకు సమయం లేనట్లయితే మీ ఇల్లు లేదా ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులు మెట్లు ఉపయోగించండి.తగిన నిద్ర అవసరం రాత్రివేళ్లలో నిద్రపోవడం ఆరోగ్యానికి చాలామంచిది. మారుతున్న జీవన విధానంలో చాలామంది రాత్రిళ్లు ఎక్కువ సేపు మేల్కొని, తక్కువ నిద్రపోతున్నారు. మీరు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా 7 నుంచి 8 గంటలు సేపు నిద్రపోవాలి. తగిన నిద్రలేకపోతే ఊబకాయం, గుండె నొప్పి, రక్తపోటు, మ ధుమేహం సమస్యలు వస్తాయి.

ఒత్తిడి దూరం చేసుకోండి ఇటీవల ప్రతి ఒక్కరినీ వేదిస్తున్న మరో అతి పెద్ద సమస్య ఒత్తిడి దీనివల్ల మనసు ప్రశాంతత కోల్పోవడమే కాదు, ఆరోగ్యం కూడా అదుపుతప్పుతుంది. మీరు అతిగా ఒత్తిడికి గురైతే అది మీ ప్రాణానికే ప్రమాదకరం. ఈ నేపథ్యంలో ఒత్తిడి తగ్గించేందుకు అవసమైన విధానాలను తప్పకుండా పాటించండి. యోగా, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందొచ్చు. మనలో వచ్చే కొవ్వు గడ్డలు, వివిధ వ్యాధుల గురించి తెలియపరిచారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మిపతి గౌడ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి , బాలాజీ రావు, పావని, డాక్టర్ నరసింహారావు, హాస్పిటల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఉన్నత వ్యక్తిత్వం అలవర్చుకోవాలి.

## .. ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజ







లక్షెట్టిపేట్ ఏప్రిల్ 7:( వుదయం విలేకరి ):పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఆదివారం ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలు చేసి హొరెత్తించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ.... విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనదని పట్టుదలతో చదివి రాణించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ గురించే తమ జీవితాలను త్యాగం చేస్తారని అలాంటప్పుడు ప్రతి విద్యార్థి బాగా చదివి తమ ఆశయాన్ని నెరవేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా డిగ్రీ స్థాయి దశ ఎంతో కీలకమైనదని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి తొలి మెట్టుగా అభివర్ణించారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ... చదువుతో పాటు ఆల్ రౌండర్ లక్షణాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, అంకిత భావంతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని వారు పలు ఉదాహరణలతో వివరించారు.అనంతరం పలు రకాల సాంప్రదాయ నృత్యాలు, ఇతర కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రపాణి, లక్షెట్టిపేట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పరిగుడ పిఏసియస్ సందర్శించిన బయ్యారం పిఏసియస్ చైర్మన్.

## మూల మధుకర్ రెడ్డి.



బయ్యారం ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): తుక్కుగుడ జన జాతర మీటింగ్ సందర్భంగా తుక్కుగుడ పక్కనే ఉన్న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ పిఏసియస్ ను సందర్శించిన బయ్యారం సొసైటీ చెర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్స్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాకేష్ సంగం సీఈఓ గణేష్ తో సీనియర్ అధికారి సరస్వతి సమావేశంలో పాల్గొని ఉప్పరిగూడ సొసైటీలో జరిగే రైతులకు అందించే సేవలు. రైతులు,వారి బాధ్యతలను ఏ విదంగా నెరవేరుస్తున్నారో తెలియజేసారు. అదే విదంగా సంఘం చేస్తున్న పలు వ్యాపారలను వాటి పైన వస్తున్నా లాభ నష్టాలను సవివరంగా తెలియజేసిన సీఈఓ వారి సిబ్బంది.మేము తెలుసుకున్న విషయాలు అన్ని కూడా మన సంఘ సభ్యులకు ఇతర ముఖ్యమైన వారికీ తెలియపర్చి.మనం కుడా వారి మాదిరిగానే ముందడుగు వేసి ముందుతరాల వారికీ ఆదర్శంగా నిలువలనీ ఆకాంక్షిస్తూన్నాను.రైతుకు మేలు కోరుకునేవారితో సమాలోచనలు చెసి, సంఘ అభివృద్ధి కోసం సమావేశం ఏర్పాటు చేసుకుందాం.

# ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## రక్త పరీక్షలకు బయట ల్యాబ్ కు పంపడం పై ఆగ్రహం





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 07( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటల పాటు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి పై అంతస్తు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డును పరిశీలించి వర్షం వస్తే వార్డు లోపలికి వర్షపు నీరు వస్తుందా ? లేదా అని సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మెటర్నటి వార్డు, ఆపరేషన్ థియేటర్, సీ సెక్షన్ వార్డు, ఆర్థోపెడిక్, సర్జికల్ వార్డు, జీ వార్డు, జనరల్ వార్డును పరిశీలించారు. ఆర్థోపెడిక్ వార్డులో ఉన్న ఐదు మంది పేషెంట్లలో ముగ్గురు పేషంట్ల రక్త పరీక్షలను ప్రైవేట్ ల్యాబ్ కు పంపించి చేయించినట్లు ఆ పేషంట్ల కే – సీట్లను చూసి గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించకుండా ప్రైవేట్ ల్యాబ్ కు ఎందుకు పంపించారని అక్కడ ఉన్న నర్సులను ప్రశ్నించారు. ప్రైవేట్ ల్యాబ్ లో రక్త పరీక్షలకు ఎంత మేర ఖర్చు అయ్యానని పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడిక్ విభాగాన్ని ఎవరు పర్యవేక్షిస్తున్నారని? ప్రైవేట్ ల్యాబ్ కు రక్త పరీక్షల కోసం ఎందుకు రెఫర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇది పునరావృతం కారాదని అక్కడి నర్సులను హెచ్చరించారు. ఇక సర్జికల్ వార్డులో నర్వ కు చెందిన ఓ తల్లి తన కొడుకును అపరేషన్ కోసం తీసుకురావడంపై కలెక్టర్ ఆరా తీశారు. వనపర్తి ఆసుపత్రి దగ్గరగానే ఉన్నా ఇక్కడికి ఎలా వచ్చారని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల కే – షీట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రోగుల వద్ద దురుసుగా మాట్లాడవద్దని నర్సులకు సూచించారు. ఆయా వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం పంపిణీ చేస్తున్నారా ? లేదా అని నేరుగా వార్డులలో చిక్సిత పొందుతున్న రోగులనే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి డైట్ రూం కి వెళ్లి అక్కడున్న మెనూ ను పరిశీలించి మెనూ ప్రకారం అరటిపండు ఎందుకు ఇవ్వలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. మెనూ ప్రకారం ఇవ్వకపోతే నిర్వాహకులకు ఇచ్చే అమౌంట్ లో కట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత ఆసుపత్రి అవరణలో మరుగుదొడ్లు, స్నానపు గదులు వినియోగంలో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి భవనంలో రోగుల బ%శీ%దువులకు నీటి వసతి, అదనంగా ఫ్యాన్లను అమర్చాలని సూపర్డెంట్ కు చెప్పారు. చివరగా ఆసుపత్రి అవరణలో ఉన్న తాగునీటి ట్యాంకును పరిశీలించారు. నీటి సరఫరా సరిగ్గా లేకపోవడం, ఆసుపత్రిలో పవర్ బోరు ద్వారా ఉప్పు నీరు వస్తుందని తెలుసుకున్న కలెక్టర్ ఆస్పత్రి ఆవరణలో ఆర్ఓబి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేయాలని సూపర్డెంట్ రంజిత్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ పావని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశపరీక్షకు హాజరైన విద్యార్థులు

నిజాంసాగర్, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట ఆదర్శ పాఠశాలలో 6 నుండి 10 తరగతి వరకు ఆయా తరగతులలో ప్రవేశానికి గాను విద్యార్థులకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతిలో ప్రవేశానికి 206 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 182 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 24 మంది గైర్హాజరయ్యారు. 7 నుండి 10 వ తరగతి వరకు 141 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 117 మంది విద్యార్థులు హాజరై 24 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. పరీక్ష సజావుగా సాగేందుకు సహకరించిన అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



# భాగ్యనగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పాటు.

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 07 (వుదయం):నగరంలోని భాగ్యనగర్ ప్రాంత రెడ్డి కులస్థుల సంక్షేమం కోసం రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకున్నారు.ఇందు కోసం కొంతమందితో సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యవర్గాన్ని ప్రకటించారు.అధ్యక్షులుగా పాకాల వెంకటేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పటేల్ శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శిగా నర్రా నరోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులుగా బారాజు మోహన్ రెడ్డి, కోశాధికారిగా పిన్నింటి నారాయణ రెడ్డి, సలహాదారులుగా దాసరి తిరుపతి రెడ్డి,సంది రాజిరెడ్డి,కొంగల రాజిరెడ్డి, అర్.ఎస్.పి. రెడ్డి,గోలి సత్యనారాయణ రెడ్డి,దామెర రాజేందర్ రెడ్డి,సాదు నర్సింహా రెడ్డి, ఆకారపు శ్రీనివాస్ రెడ్డి లను ఎంపిక చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు అయిన భాగ్యనగర్ రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఇటీవల (సూడా) శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా నియామకమైన కోమటి రెడ్డి నరేందర్ రెడ్డిని సన్మానించారు.



# పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మెయిన్ రోడ్డులో హెచ్ఎండబ్ల్యూఎస్ వారు నూతనంగా చెప్పాడుతున్న వాటర్ మెయిన్ లైన్ పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ సాయి రామ్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు.

డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పైప్ లైన్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ లైన్ మెన్ లు సమరసింహారెడ్డి, మేకల బాలకృష్ణ, యువ నాయకుడు ఆనంద్ రెడ్డి, కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కె హెచ్ అర్...




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ లోని టీ ఎన్ అర్ నార్త్ సిటీ రెసిడెన్సీ, భీమా ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ లలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహీధర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జోష్న శివారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, పటాన్ చేరు ఇంఛార్జ్ బండి శ్యామ్ గౌడ్, ఏ – బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్,132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, డివిజన్ ఇంఛార్జ్ పూర్ణ చందర్, సెక్రెటరీ పుల్లం రాజు, గొరిగే బాలప్ప, నార్త్ సిటీ రెసిడెన్సీ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్, అనూప్, నికాంత్, కిరణ్ కుమార్, భీమా ప్రైడ్ రెసిడెన్సీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, సచిన్ రావ్, బాలాజీ, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పొనకల్ గ్రామ సభ



జన్నారం,ఏప్రిల్ 7(వుదయం ప్రతినిధి) నేడు పొన్కల్ గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించనున్నామని ప్రత్యేక అధికారి సింగిడి రమేష్,ఈవో రాహుల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున వారు మాట్లాడుతూ సోమవారం రోజున ఉదయం పొన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక గ్రామ సభ ఉంటుందని ప్రజా సమస్యలపై చర్చిస్తామన్నారు.ఈ ప్రత్యేక గ్రామ సభకు ప్రజాప్రతినిధులు,నాయకులు, ప్రజలు తప్పకుండా పాల్గొనాలని వారు కోరారు.

## సీఎంను కలిసిన రైలాపూర్ కాంగ్రెస్ నాయకులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని అయన నివాసంలో మండల రైలాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బండ నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని అన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

నాంపల్లి, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జలంధర్ రెడ్డి తన అనుచరలతో కలసి హైదరాబాద్ గాంధీ భవన్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ ఆదం సంతోష్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ. కాంగ్రెస్లో నేతలందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. సీఎం ఆధ్వర్యంలో ప్రజాపాలన సాగుతుందని తెలిపారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాయల నాగేశ్వరరావు



పాలేరు ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి ):పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెకోల నాగార్జున నూతన గృహప్రవేశ వేడుకలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి....

## : కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని స్ప్రింగ్ వ్యాలీ లో ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్చార్జ్ కొలన్ హనుమత్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి, భూపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీవాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరగాలంటే

మన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్టం సునీత మహేందర్ రెడ్డిని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# శాంతి స్వరూప్ కు నివాళు లర్పించిన ప్రెస్ క్లబ్ నేతలు...



కోరుట్ల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి) దూరదర్శన్ న్యూస్ రీడర్ తొలితరం న్యూస్ యాంకర్ శాంతి స్వరూప్ అకాల మరణాన్ని చింతిస్తూ కోరుట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం రాత్రి కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు శాంతి స్వరూప్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించాడు ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ పాత్రికేయులు బలిజ రాజిరెడ్డి షికారి గోపికృష్ణ శ్రీకాంత్ బలిజ సంతోష్ రాచర్ల సుమన్ తోగిటి లక్ష్మణ్ విజయ్ పాటిల్ సాయి హైమద్ సతీష్ గజం శంకర్ గంగాధర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సేంద్రియ ఎరువులు వాడాలి

కోదాడ, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): సేంద్రియ ఎరువులు వా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ప్రకృతి వ్యవసాయ ప్రచారుకులు మొలుగూరి గోపయ్య అన్నారు. శనివారం చిలుకూరు మండలం శీతల తండా లో సేంద్రియ ఎరువులతో కూరగాయలు సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సేంద్రియ ఎరువుల సాగుతో పంటలు పండించే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. వేసవిలో కూరగాయల సాగుతో అధిక దిగులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పలువురుకి ఎంపీలు నామ నాగేశ్వరరావు , వద్దిరాజు రవిచంద్ర , ఎంఎల్సీ తాతా మధుసూదన్ లు పరామర్శ



ఖమ్మం, ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)ఖమ్మం నగరం లోని న్యూవిజన్ విద్యాసంస్థల డైరెక్టర్ చుంచు గోపి గారికి ఇటీవల గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స చేపించుకొని బైపాస్ రోడ్డు లోని వారి నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు గారు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ గారు, ఎంఎల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు అలానే ప్రముఖ సీనియర్ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి గారి నివాసానికి కూడా వెళ్లి ఆయన గారితో మాట్లాడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో వారి వెంట నాయకులు తాళ్లూరి జీవన్ గారు , పుసులూరి నరేందర్ గారు, చుంచు విజయ్ గారు తదితరులు ఉన్నారు

# ఓటర్ గా నమోదు, ఓటుహక్కు వినియోగం పై ప్రజలకు అవగాహన చైతన్యం కల్పించాలి.

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, ఏప్రిల్ 07( వుదయం ప్రతినిధి):ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రధానకార్యస్థానాల్లో 2కె రన్ లు నిర్వహించి, యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నేలకొండపల్లి, ఖిల్లా తదితర చారిత్రక స్థలాల్లో స్వీప్ కార్యాచరణ చేయాలన్నారు. పెట్రోల్ బంక్ లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పెద్ద వాణిజ్య సముదాయాల్లో సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచార స్టాండీలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రచార సంబంధ బ్యాడ్జీలు, టూ వీలర్ స్టిక్కర్ల రూపొందించి అందజేయాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టటాలన్నారు. విద్యార్థులచే ఇట్టి పెయింటింగ్ వేయించాలన్నారు. గ్రానైట్, రైస్ మిల్లర్లు, వర్కర్లు, ఎస్ హెచ్ జి మహిళలతో ఓటర్ అవగాహన ఫోరమ్ సమావేశాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. వచ్చే రెండు వారాలు పూర్తిగా స్వీప్ కార్యాచరణ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్సీఓ లు ప్రత్యూష, అరుణకుమారి, సిఎంఓ రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్లు వేణు, షఫీయుల్లా, రవి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమం కోసం పనిచేసే పార్టీ బిఆర్ఎస్ పార్టీ...

## : ఎమ్మెల్యే కేపీ వివేకానంద




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు కేఎం.గౌరీష్ అధ్వర్యంలో నిర్వహించిన 131- కుత్బుల్లాపూర్ డివిజన్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్లు లేక ఎడారిగా మారిన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో సస్యశ్యామలం చేసిన అపర భగీరధుడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమైతే, తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వము వంద రోజుల్లోనే తిరిగి తెలంగాణ ప్రాంతాన్ని తమ నీచ రాజకీయాలకై ఎడారిగా మారుస్తుందన్నారు. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మన అభ్యర్థి - మన అభివృద్ధి పేరుతో ప్రజల్లో గడపగడపకు తిరుగుతూ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహించాలన్నారు. పదవుల కోసం రాజకీయాల్లో ఉంటూ ప్రజలను మోసం చేసే నాయకులను కాకుండా పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లాంటి అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే యం. గౌరీష్, బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, యాదిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలమడుగు బిజెపి గ్రామ కమిటీ నియామకం



జన్నారం,ఏప్రిల్ 7(వుదయం ప్రతినిధి) మండలంలోని కలమడుగు గ్రామ బిజెపి నూతన కమిటీ నియామకం చేసినట్లు మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు తెలిపారు.అధ్యక్షునిగా గడ్డి విష్ణుమూర్తి,ప్రధాన కార్యదర్శిగా కోడూరి గంగాధర్,ఉపాధ్యక్షులుగా తిరుమల సురేష్,చుక్కన్న,కోశాధికారిగా ఎల్కాసి రవి, కార్యదర్శులుగా తిరుపతి, మల్లేష్,నలహాదారులుగా మల్లేష్, వెంకటేష్,గోపాల్,సంగ వెంకటేష్,సభ్యులుగా సుదర్శన్,గంగమల్లు,మల్లేష్,శ్రీనివాస్, భూమన్నలను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిని గెలిపించే విధంగా కృషిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ప్రశాంతంగా ముగిసిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష





మందమర్రి, ఏప్రిల్ 7 (వుదయం విలేకరి) మందమర్రిలో ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) నందు 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశ పరీక్ష ఆదివారం రోజు మందమర్రి మోడల్ స్కూల్, కార్మెల్ హై స్కూల్ నందు, సింగరేణి హై స్కూల్ ప్రశాంత వాతావరణంలో పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష కు 6 నుండి 10 వ తరగతి వరకు మొత్తం 877 మంది దరఖాస్తు చేసుకోగా 766 మంది విద్యార్థులు హాజరయ్యారు. 111 మంది విద్యార్థులు హాజరు కాలేదు అని మందమరి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మేయర్ నీలా గోపాల్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7,(వుదయం ప్రతినిధి ),రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి 30వ డివిజన్ స్ప్రింగ్ విల్లే లో స్థానిక కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని, ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే వ్యక్తి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, అందుకు మనమందరం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, నిజాంపేట్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి,మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, జర్నలిస్ట్ కాలనీ ప్రెసిడెంట్ మారుతి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లాలయ్య, స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ ముఖ్య సభ్యులు, స్థానిక నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో లిక్కర్ పట్టివేత



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 07( వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బొమ్మన్ పాడు గ్రామానికి చెందిన కాశప్ప అనే వ్యక్తి అక్రమంగా లిక్కర్ తీసుకొని నారాయణపేట నుండి బొమ్మన్ పాడు వెళ్తుంటే నారాయణపేట శివారులో టాస్ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ దాడులలో 17.4 లీటర్ల లిక్కర్ వాటి విలువ 5800 రూపాయలు ఉంటుందని అట్టి మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న కాశప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకువెళ్లరాదని ఒకవేళ అలాంటివి తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు

## మున్నేరు చెక్ డ్యామ్ వాటర్ లెవెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి):ఖమ్మం అర్బన్ మండలం ఖమ్మం కార్పొరేషన్ లో గల దానవాయిగూడెం మున్నేరు చెక్ డ్యామ్ వాటర్ లెవెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్.ఆదివారం సాయంత్రం కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెం ఫిల్టర్ బెండ్లను, వాటర్ లెవెల్ ను పరిశీలించి అధికారులకు, ఇంజనీర్ లకు తగు సూచనలు చేశారు, కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింహారావు, ఇ ఇ మంగళపూడి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇ. ఇ. రంజిత్, మిషన్ భగీరథ ఇ ఇ వాణిశ్రీ, అర్బన్ తాసిల్దార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కలమడుగు బిజెపి గ్రామ కమిటీ నియామకం



జన్నారం,ఏప్రిల్ 7(వుదయం ప్రతినిధి) మండలంలోని కలమడుగు గ్రామ బిజెపి నూతన కమిటీ నియామకం చేసినట్లు మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు తెలిపారు.
అధ్యక్షునిగా గడ్డి విష్ణుమూర్తి,ప్రధాన కార్యదర్శిగా కోడూరి గంగాధర్,ఉపాధ్యక్షులుగా తిరుమల సురేష్,చుక్కన్న,కోశాధికారిగా ఎల్కాసి రవి, కార్యదర్శులుగా తిరుపతి, మల్లేష్,నలహాదారులుగా మల్లేష్, వెంకటేష్,గోపాల్,సంగ వెంకటేష్,సభ్యులుగా సుదర్శన్,గంగమల్లు,మల్లేష్,శ్రీనివాస్, భూమన్నలను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిని గెలిపించే విధంగా కృషిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి

నారాయణపేట, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అధికారులను ఆదేశించారు. శనివారం నారాయణపేట కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో మూడు పదవ తరగతి, నాలుగు ఇంటర్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# నడక సాధకుల మానవతా హృదయం మరపురానిది

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం**

**పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు**



ఖమ్మం, ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): నడక సాధకుల మానవతా హృదయం మరపురానిదని వాకర్స్ ఇంటర్నెషనల్ 303 వరంగల్ జిల్లా గవర్నర్ ఎల్లా గౌడ్, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాకం శ్యామ్ బాబులు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకుని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా వ్యాధి గల చిన్నారుల కోసం 50 మంది నడక సాధకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన వాకర్స్ ఇంటర్నెషనల్ 303 వరంగల్ జిల్లా గవర్నర్ ఎల్లా గౌడ్ మాట్లాడుతూ... ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకుల మానవతా హృదయం మరపురానిదని, వారు చేస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు.

"రక్తదానం ప్రాణదానం"

20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కిస్తేనే మరో 20 రోజులపాటు జీవించే నిరుపేద తలసేమియా చిన్నారులకోసం, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అస్సోసియేషన్ సభ్యులు సంకల్ప ఫౌండేషన్ కు వయసుతో సంభంధం లేకుండా 50 మంది నడక సాధకులు రక్తదానం గావించారు. ఈ సందర్భంగా సీనియర్ వాకర్ డాక్టర్ సీతయ్య రక్తదానం పట్ల అవగాహన కలిగించారు. అనంతరం అధిక సంఖ్యలో పురుషులు, స్త్రీలు, యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, కొండమీద వెంకట్, సంకల్ప సభ్యులు అనిత, రవిలతో పాటుగా వాకర్స్ డిప్యూటీ గవర్నర్లు దామోదర్ రెడ్డి, పూర్ణచ్చందర్, కుమారస్వామి, భారతి, రామనాథం, శైలంద్ర, విజయ్ కుమార్, నర్సింహారావు, రవి, వెంకట్ బాబు, మాధవి, పద్మ, రాణి, హేమలత, మంగ, రమ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు





నిజాంసాగర్, ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలకేంద్రంలో ఆదివారం నాడు రంజాన్ ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీం సోదరులు ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యేను వారు ఆహ్వానించగా వారి ఆతిథ్యం మేరకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. అంతకుముందు నిజాంసాగర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీలతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు, అమలు కాని హామీలను ప్రజలు నమ్మరాదని ఆయన సూచించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజాంసాగర్ మండల అధ్యక్షునిగా మల్లికార్జున్, మహ్మద్‌నగర్ మండల అధ్యక్షునిగా రవీంధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పండరి, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ప్రచారాన్ని జయప్రదం చేయండి

**– మండల పార్టీ అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య**



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : నేడు రామన్నపేట మండలంలో జరిగే బిజెపి ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సోమవారం నాడు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. కావున ప్రచార కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఇఫ్తార్ విందు



కరీంనగర్, ఏప్రిల్07(వుదయం ప్రతినిధి): మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎల్ ఎం డి కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సక్రమ మార్గంలో నడుచుకుంటూ, దేవుని యందు భక్తి విశ్వాసాలు కలవారికి వారి కర్మానుసారం మంచి జీవితం పొందగలుగుతార న్నారు. అల్లా అనుగ్రహం మీకు ఎల్లవేళలా ఉండాలని, మీరంతా జీవితాన్ని సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే కి దీవెనలు అందజేశారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

**– తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్**



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల సురమాంబ సమేత శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల వరండాలో గ్రిల్స్ ఏర్పాటుకు గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైరు వెంకటేష్ గౌడ్, చైతన్య 50 వేల రూపాయల విలువ చేసే గ్రీల్స్ ను ఆదివారం నాడు గౌడ కులస్తుల సంక్షంలో గుడికి అందజేయడం అభినందించ దగ్గ విషయమని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంట మహేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణంలో భాగంగా దేవాలయం చుట్టూ రూపాయలు 50 వేల విలువ చేసే గ్రిల్స్ ను గుడికి అందజేయడం గొప్ప విషయమని గౌడ కులస్తులతో కలిసి అభినందించారు. కార్యక్రమంలో దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షుడు పాల జమ్మయ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎరుకల స్వామి గౌడ్,గౌడ సంఘం సభ్యులు పాల బాల్ శెట్టి గౌడ్, కొండ%శీ% వెంకటేష్ గౌడ్, పాల నర్సింలు గౌడ్,పాల చంద్రయ్య గౌడ్, కొండ%శీ% బాలయ్య గౌడ్,పాల సత్తయ్య గౌడ్, పాల రమేష్ గౌడ్, పాల హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులు ను సన్మానించిన గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నాయకులు



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి): జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులు ను గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర కోఆర్డినేటర్ గుల్లపేల్లి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గౌడ కులస్తుల సమస్యలు పరిష్కార కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో దుడల వీరస్వామి గౌడ్, రాగిరు బాలయ్య గౌడ్, జామ చెట్టు పండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ నిర్ణయాలలో బిజెపి పాత్ర శూన్యం

**. అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమా.**

**మాదిగ ఉద్యమంలో టిడిపి బీఆర్ఎస్ కాంగ్రెస్ పాత్ర.**

**రెఫరండం సవాల్ ను విపక్షాలు స్వీకరించాలి. ఇండియా కూటమికే అధికారం.**

**వర్గీకరణ కోసం కాదు టిక్కెట్ కోసమే బిజెపిలోకి.**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 07(వుదయం ప్రతినిధి) వర్గీకరణ కోసం ఎంపీ రాములు ఆయన కుమారుడు భరత్ బిజెపిలో చేరినట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొనడం దారుణమని వర్గీకరణ అంశంలో బిజెపి మోసం చేయడం ఖాయమని కాకినాడ తీర్మానం లాంటిదే వర్గీకరణ అంశమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ మాదిగదండోరా వ్యవస్థాపక అధ్యక్షులు దేవని సతీష్ మాదిగ అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లురవి అందరివాడని ఏ ఒక్క సామాజిక వర్గానికి ఆయన సేవలో అందించలేదని అన్ని వర్గాలను సమాన దృష్టితో ఎప్పుడు ఎవరికీ ఏ సమస్య ఏర్పడిన అండగా నిలిచి వాటిని పరిష్కరించిన నాయకుడని అన్నారు. 1991లో మరియు 98లో ఎంపీగా గెలుపొందిన మల్లురవి అందించిన సేవలతో ఈ ప్రాంత ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు అన్ని వర్గాలను కులాలను సమదృష్టితో చూడడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు రేవంత్ రెడ్డికి అండదండగా ఉంటూ పాదయాత్రలో కూడా ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు మాదిగలకు మోసం చేయలేదని వర్గీకరణను దృష్టిలో ఉంచుకొని గతంలో ఉషా మెహరా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని సుప్రీంకోర్టు లో కేసు కొనసాగుతుందని తీర్పులో ఈ కమిటీ నివేదిక ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. గతంలో అనేక పర్యాయాలు ఈ స్థానంలో మాదిగలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని కొందరు దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని మల్లురవి మాల సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేయలేదని ఆయన భార్యా మరియు కోడలు కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారని గుర్తించుకోవాలన్నారు. మాల మాదిగల అంశం పక్కనపెట్టి సేవకుడిగా పేరు ఉన్న మల్లు రవికి మాదిగలు మద్దతుగా నిలవాలని కోరారు. వర్గీకరణ ఉద్యమంలో బిజెపి ఏనాడు అండగా నిలవలేదని టిడిపి మద్దతుగా ప్రకటన చేయగా బిఆర్ఎస్ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేసి కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఎంపీ రాములు మరియు ఆయనకు కుమారుడు టికెట్ కోసమే బిజెపిలో చేరారు తప్ప వర్గీకరణ కోసం కాదని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. గతంలో కాకినాడలో బిజెపి చేసిన తీర్మానాన్ని కట్టుబడి లేదని అదేవిధంగా వర్గీకరణ అంశానికి కూడా బీజేపీ చిత్తశుద్ధితో కృషి చేయదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టి పదవిలో ఉన్న పది సంవత్సరాలలో అనేక అంశాలను కమిటీలు లేకుండానే చట్టసభలలో తీర్మానం చేయడం జరిగిందని మరి వర్గీకరణ అంశంపై ఎందుకు చేయలేదని నిలదీశారు హైదరాబాదులో నిర్వహించిన మోడీ సభకు బిజెపి నాయకులు సహకరించాలని రాజకీయ లబ్ధి కోసమే పాకులాడడం తప్ప ఎందుకు పార్లమెంటులో ఇల్లు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ పార్టీ కాదని అన్నారు. తుక్కుగూడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూవందరోజుల పాలన లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు అని ఆయన గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 14 స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 400 సీట్లు గెలుస్తామని అంటున్నారు కానీ నాలుగు సీట్ల పడిపోవచ్చని ఆయన అన్నారు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని నేడు దొరకాళ్ల వద్దకు చేరాడని విమర్శించారు రాష్ట్రంలో బిఆర్ఎస్ కి క్లీన్ చిట్ ఇచ్చినట్టే వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో దేశంలో కూడా బిజెపి పార్టీకి ఇవ్వాలని ఆయన కోరారురాష్ట్రంలో ఆరు గ్యారెంటీ లకు ఐదు గ్యారెంటీలు అమలవుతున్నాయని ఆయన అన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లొకి వస్తే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఐదు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి వంకేశ్వరం మణెమ్మ లక్ష్మయ్య,మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు,శ్రీనివాస్ బహదూర్, వంకేశ్వరం లక్ష్మయ్య,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మాదిగ దండోరా ఇంచార్జ్ మిద్దె మల్లేష్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దానం బాలరాజు, తెలంగాణ మాదిగ దండోరా వనపర్తి జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాములు, ఇంద్రకల్ వెంకటయ్య, మహేందర్,తైలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# తీగల గుట్టపల్లి లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుక



కరీంనగర్, ఏప్రిల్07(వుదయం ప్రతినిధి) కరీంనగర్ లోని తీగలగుట్టపల్లిలో పోచమ్మ తల్లి బోనాల వేడుక ఘనంగా జరిగింది. పోచమ్మ దేవాలయంలో జరిగిన బోనాల వేడుకలలోబిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి చల్లని చూపు , దయ ప్రజలందరిపై ఉండాలని, సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరు జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్టు బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్,గాండ్ల శ్రీనివాస్ తీగల గుట్టపల్లి ప్రజలు , మహిళలు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి సిర్గాపూర్ విద్యార్థి ఎంపిక

నారాయణఖేడ్, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): సిర్గాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి కుమ్మరి నిశాంత్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశానికి శనివారం ఎంపిక పొందాడు. సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న కుమ్మరి నిశాంత్ నవోదయ విద్యాలయ ప్రవేశానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహా అందరూ సంతోషం వ్యక్తం చేసారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు తోడ్పడాలి

## : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్, ఏప్రిల్07(ఉదయం ప్రతినిధి):ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు కూడా తమవంతు తోడ్పాటునందించాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మానకొండూర్ నియోజవర్గంలోని ఆరు మండలాల మీడియా మిత్రుల ఆత్మీయ సమ్మేళంలో ఆయన మాట్లాడారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ,ప్రైవేటు భూముల ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగాయని, మానకొండూర్ నియోజకవర్గంలోనూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఆ పార్టీ నాయకులు పెద్దఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో నిర్నిరోధంగా సాగించిన రసమయి భూకబ్జాలు, అక్రమాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ,ప్రైవేటు భూములను కబ్జా చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని,ఆస్తుల సంపాదించుకోవాలన్న తపన తనకెంత మాత్రం లేదన్నారు. తాను ఉద్దేశపూర్వకంగా తప్పిదాలకు పాల్పడబోనని, నా వల్ల ఏదేని తప్పిదం జరిగితే సవరించుకోవడానికి కూడా సంశయించబోనన్నారు. నియోజవర్గంలోని పాత్రికేయులందరితో తనకు సత్సంబంధాలున్నాయని, వృత్తిపరంగా వారు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, సమస్యల గురించి తనకు తెలుసునన్నారు. ఎన్నికల అనంతరం జర్నలిస్టుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 2014 నుంచి ప్రధాని నరేందర్ మోడీ గ్రాఫ్ పడిపోతున్నదని, స్కామ్ లతో ఆయన పాలన అవినీతిమయమైందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. ఎలక్ట్రోరల్ బాండ్ల వ్యవహారం అతి పెద్ద స్కామ్ గా అవతరించిందని, లిక్కర్ వంటి స్కామ్ లలో నిందితులుగా ఉన్న వ్యక్తులకు సంబంధించిన సంస్థలు, కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో జరిగిన ఎన్నికల బాండ్ల కొనుగోళ్లకు చెందిన డబ్బు బీజేపీ ఖాతాలో జమ కావడమే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వేళ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పార్టీలపై ఎగదోయడం, బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, బాధ్యులు పాల్గొన్నారు.



# ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు సూచనలు పాటించ

## –జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి




మహబూబాబాద్ జిల్లా ,ఏప్రిల్ 07 (ఉదయం ప్రతినిధి): జిల్లాలోని పట్టణ మరియు గ్రామాలలో ప్రథమ చికిత్స వైద్యముచేయు వ్యక్తులు (ఆర్ఎంపి) వారి స్థాయికి మించి వైద్యము చేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు చేయబడుతున్నా యని వారు అందజేయు వైద్యము వలన అనేక మంది రోగులు వివిధ రకములగా అనారోగ్యం పాలగుట కొన్ని చోట్ల రోగులు మృతిచెందినట్లుగా ఆరోపణలు చేయ బడుతున్నా యని కనుక ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు ఈ క్రింది సూచనలు తప్పక పాటించ వలేనని ప్రథమ చికిత్స వైద్యముచేయు వ్యక్తులు తమ పేరు ముందు "డాక్టర్" అని వ్రాసుకొనకూడదని వారు నిర్వహించు చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డ్ లపై "ఫస్ట్ అయిడ్ సెంటర్" లేదా "ప్రథమ చికిత్స కేంద్రము" అని మాత్రమే ప్రధర్శించవలెనని క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్ లను ప్రధర్శించరాదని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

వారు స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని స్వయముగా రోగులకు యెటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లీప్) వాడకూడదు.

వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ యెక్కించుట గాని బెడ్స్ నిర్వహణ గాని చేయరాదు.

వారు రోగులకు ఇన్ పెషంట్ వైద్యం, ల్యాబ్ ల నిర్వహణ (రక్త, మూత్ర పరీక్ష కేంద్రం) చేయరాదని, రోగులకు అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం, అబార్షన్లు చేయుట, కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని వారు రోగులను ప్రలోభ పరచి అనవసరమైన వైద్యం కొరకు ఉన్నత కేంద్రములకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని తెలిపారు అందువలన ప్రథమ చికిత్స వైద్యముచేయు వ్యక్తులు పై సూచనలను పాటిస్తూ, యే విదమైన సూచనల ఉల్లంగన చేయరాదు. యెవరైనా ప్రథమ చికిత్స వైద్యముచేయు వ్యక్తులు పై సూచనలను ఉల్లంగించిన యడల తెలంగాణ క్లినికల్ యస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ %ు% రెగ్యులేషన్) యాక్ట్ 2010(రూల్స్ 2011) ప్రకారం కఠినమైన చర్యలు తీసుకొనబడునని పేర్కొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షునికి మెమెంటో ఇచ్చి సత్కరించిన వరంగల్ జిల్లా కమిటీ.



చెన్నరావుపేట .,ఏప్రిల్ 07 (ఉదయం ప్రతినిధి): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు జెంగిడి శ్రీనివాస్ ముదిరాజ్ సన్మానించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు సాధబోయిన రాజు అసెంబ్లీ ఇంచార్జి కూస సుదర్శన్ పటేల్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి వర్ధన్నపేట ఇంచార్జ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 32కిలోల గంజాయి స్వాధీనం



హైదరాబాద్: గంజాయి తరలిస్తున్న ఓ యువకుడి నుంచి మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న యువకుడిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 32కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం%ా%సంగారెడ్డి జిల్లా, నాగల్‌గిద్ద మండలం, ఇరక్‌పల్లికి చెందిన బానోత్ లక్ష్మణ్ పటాన్ చెరువులో ఉంటు మేస్త్రీ పనిచేస్తున్నాడు.సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేసి నిందితుడు గంజాయి రవాణా చేస్తున్నాడు. ఈ విషయం తెలియడంతో కొల్లూరు టోల్‌గేట్ వద్ద ఉన్న ఓఆర్ఆర్ వద్ద నిందితుడిని మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 32 కిలోల రూ. 10,50,000 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు కోసం కొల్లూరు పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భారత తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే

బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం అలనాడు జరిగిన పోరాటంలో ఎందరో ధీరులు ప్రాణాలర్పించారు. తెల్లదొరలపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. ప్రాణాలకు లెక్కచేయక బ్రిటీష్ వారి మీద తుపాకీ ఎక్కు పెట్టిన ధైర్యవంతుడు.బ్రిటిష్ వారి పెత్తనానికి తలవొగ్గి వారు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వైపు మళ్లించిన ఘనత మంగళ్ పాండేదే.బ్రిటిష్ పాలన నుండి దేశాన్ని విడిపించేందుకు తన ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడుగా మంగళ్ పాండే భారత చరిత్రలో నిలిచి పోయాడు. 1857 నాటి తిరుగుబాటులో అతను కీలక పాత్ర పోషించాడు. మూడుపదుల వయసుకు చేరకుండానే ఉరికంబం ఎక్కేందుకు ఏ మాత్రం వెనకడుగు వేయని ధైర్యవంతుడు, తన త్యాగం దేశంలోని యువతను మేల్కొలుపు తుందని, విశ్వసించాడు. తన ఆత్మ బలిదానం మరెందరో వీరులకు స్ఫూర్తిని కలిగిస్తుందని, అలా స్ఫూర్తిని పొంది భరతమాత దాస్య విముక్తికి అంకితం అవుతారని, ఆ దిశగా యత్నం చేస్తారని భావించాడు. సుమారు రెండు శతాబ్దాలు మన దేశాన్ని పాలించిన శ్వేత జాతీయులపై తిరుగు బాటును ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. మంగళ్ పాండే 1827 జూలై 19 న నేటి ఉత్తరప్రదేశ్ నందు గల ఫైజాబాద్ జిల్లాలోని సుర్హుపుర అను గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. 22 సంవత్సరాల వయసులో మంగళ్ పాండే తనకు తెలిసిన వ్యక్తి ద్వారా తాను సిపాయిగా చేరాడు. శిక్షణ అనంతరం పాండేని 34 బెంగాల్ రెజిమెంట్ లోని 6వ కంపెనీకి సిపాయిగా పంపించారు. సెలవులకు ఇళ్లకు వెళ్లి వచ్చిన సైనికుల ద్వారా బ్రిటీషు వారి దోపిడీలు, దేశమంతటా చెలరేగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం గురించి వార్తలు అందుతుండేవి. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న స్థానిక పాలకులు సంఘటితంగా బ్రిటీషు వారిపై 1857 మే 31 న తిరుగుబాటు జరపాలని నిర్ణయించు కున్నారు. ఈ తిరుగు బాటుకు నాయకత్వం వహించిన వారిలో ఝాన్సీ రాణి లక్ష్మిబాయి, తాంతియా తోపె, బహుదూర్ షా తదితరులు ఉండిరి. తుపాకీ తూటాల తయారీలో గోవు, పంది కొవ్వు వాడుతున్న విషయం సైనికులకి తెలిసి లోలోపల రగిలి పోయారు. గోమాంసం వాడకం గురించి తెలుసుకున్న మంగళ్ పాండే ఉడికిపోయి, తోటి సైనికులతో తిరుగు బాటుకు పథకం వేశాడు. ఈ విషయం బ్రిటీషు అధికారులు మార్చి 29 న గుర్తించారు.తమ తమ తుపాకీలని సిద్ధంగా ఉంచుకొని, కన్పించిన బ్రిటీషు అధికారినల్లా కాల్చి పారేయాలని తోటి సైనికులందర్నీ ఉత్తేజ పర్చాడు పాండే . ఈ లోగా అధికారి వాగ్ రావటం మంగళ పాండే అతనిమీద తూటా పేల్చటం జరిగింది, కానీ అది గురితప్పి అతని గుర్రానికి తగిలింది. చేతి పిస్టల్ తో కాల్పులు జరిపాడు వాగ్. తప్పించుకున్న మంగళ్ పాండే తిరగబడి, తన తుపాకీ తో కొట్టబోయాడు. అప్పటికే చేరుకున్న శార్జంట్ హ్యూసన్ వచ్చి పాండే చేతిలోని తుపాకీని నెట్టి పారేశాడు. పాండే ని అరెస్ట్ చేయమని అధికారులు ఆదేశించినా ఎవ్వరూ ముందుకు రాలేదు. తెల్లవారి చేతికి చిక్కటం ఇష్టం లేక, తన తుపాకీతో తానే కాల్చుకాగా, ఆ బుల్లెట్ గాయం చేసింది కానీ ప్రాణం తీయలేదు. తర్వాత భయంతో అతన్ని బ్రిటీషు అధికారులు సమీపించి ఆస్పత్రికి తరలించారు. వారం రోజుల్లో కోలుకున్న మంగళ్ పాండే మీద రాజద్రోహం, తిరుగుబాటు నేరాలు మోపి కోర్టులో హాజరు పరిచారు. వీలైనంత త్వరగా విచారణ ముగించటం, ఉరిశిక్ష విధించటం ఆంగ్లేయ పాలకుల దుర్నీతికి పరాకాష్ఠ. విచారణలో మంగళ్ పాండే ధైర్యంగా ఇలా ప్రకటించాడు... "నేను చేసిన తిరుగుబాటు నా దేశం కోసం, నా ధర్మం కోసం చేశాను. ఇది నా స్వప్రేరణతో నా మాతృభూమి కోసం చేశాను, అంతే కానీ దీనికి మరెవ్వరినీ బాధ్యులని చేయొద్దు". విచారణ పూర్తిచేసి, ఏప్రిల్ 18న ఉరితీయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికే తిరుగుబాటు వార్త వ్యాపించి, అనేక రెజిమెంట్లలో చైతన్యం మొదలయ్యింది. మరోవైపు అనేక రాజ సంస్థానాలు, సంస్థానాల్లోని ప్రజలు తిరుగుబాటుకు ఏకమయ్యారు. భారత దేశమంతా ప్రథమ స్వతంత్ర్య సంగ్రామానికి తెర లేచింది. మంగళ్ పాండే ఉరి ప్రభావంతో సైనికుల్ని అణచి వేయటానికి ఏప్రిల్ 8 నే ఉరిశిక్షను అమలు చేశారు. మంగళ్ పాండే ప్రభావమున్న సైనిక కంపెనీని పూర్తిగా రద్దు చేశారు. 2005 లో మంగళ్ పాండే పై ఒక హిందీ సినిమా తీసారు. భారత ప్రభుత్వం మంగళ్ పాండే గౌరవార్థం, అక్టోబరు 5, 1984 న ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. భారత దేశ స్వాతంత్ర్య పోరాటపు తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వీరుడు మంగళ్ పాండే. 1857 నాటి తిరుగు బాటుకు మూలమై, బ్రిటీష్ సిపాయిగా పనిచేస్తూ బ్రిటీష్ పాలకుల మీద తిరుగు బాటు చేసిన సాహసిగా, తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా పాండే చిరకాలం గుర్తుండి పోతాడు.

# సేవాలాల్ మందిరం లో అన్నదానం



కాసిపేట ఏప్రిల్ 7 (ఉదయం విలేకరి) సోమగుడెం టాంక్ బస్తి లోని సేవాలాల్ మందిరం లో హనుమాన్ మాల ధరించిన భక్తులకు,గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సేవాలాల్ భక్తులు ఈ సందర్భంగా కుల పెద్దలు నాయక్ అజ్మీరా శ్రీనివాస్ , బుక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ బంజార కుల దైవం సేవాలాల్ చూపిన మార్గం సదా ఆచరణీయం అని మద్యం,మాంసాహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని చెడు అలవాట్లు దూరంగా ఉంటూ ముందు తరాల వారికి మంచి బుద్దులు,విద్య అందిస్తూ బంజారా సంస్కృతి ని కాపాడుతూ జాతి ఐక్యత కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, సేవ కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ తమ జీవన శైలిలో అలవర్చుకోవాలని గ్రామ యువతకు హితోపదేశం చేశారు ఈ కార్యక్రమం లో సపట్ అశోక్ , విజయ్ నాయక్, లకవత్ అంబదాస్, శ్రీనివాస్, హరిచంద్,మోహన్, శ్రీనివాస్,మొగిలి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి...

## కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

కోరుట్ల ఏప్రిల్ 07 (ఉదయం ప్రతినిధి) రాయికల్ గ్రామానికీ చెందిన కటుకం లక్ష్మికాంతం (64 సంవత్సరాలు) పద్మశాలి కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో వివాహానికి వచ్చి వివాహ వేడుకలు అనంతరం తిరిగి రాయికల్ వెళ్తున్న సమయంలో సుమారు మూడు గంటల ప్రాంతాన జోగినిపల్లి శివారులో బైక్ అదుపుతప్పి బైక్ పై నుండి రోడ్డు పక్కన పడి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి కొడుకు కటుకం కిషోర్ ఫ్రియాద్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

## ఖమ్మం స్తంభాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు



ఖమ్మం ఏప్రిల్ 07 (ఉదయం ప్రతినిధి):ఖమ్మం స్తంభాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి విశేష పూజ కార్యక్రమం మహోత్సవంలో పాల్గొని విశేష పూజలు చేయించుకున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ పూజా కార్యక్రమం అనంతరం కలెక్టర్ కి వేద ఆశీర్వచన చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ నరసింహ స్వామి దేవస్థానం నుంచి సత్యార్థ ఆచార్యులు, యజ్ఞేష్ ఆచార్యులు, దేవస్థానం ఈవో , ఆలయ అర్చకులు రామకృష్ణ ఆచార్యులు... తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడిలో బోనాలు మొక్కులు చెల్లింపు



కాసిపేట ఏప్రిల్ 7 (ఉదయం విలేకరి) సోమాగూడెం పాతబస్తీ పట్టణంలో ఆదివారం పోచమ్మ గుడిలో మహిళలు ఉపవాసంతో ఉంటూ ఇంటికో బోనాలు పెట్టుకుని . ఊరంత చల్లగా, ఉండాలని పాడి పంటలు బాగుండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు

# మావోయిస్టుల కోటలో తొలిసారి పోలింగ్



రాంచీ : మావోయిస్టుల కంచుకోటగా పేరున్న ఝార?ండ్ సింహ్‌భూమ్ పార్లమెంట్ నియోజక వర్గం లోని మారుమూల ప్రాంతాల్లో 118 పోలింగ్ బూత్‌లను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేస్తోంది. ఇక్కడికి పోలింగ్ బృందాలను , సామగ్రిని హెలికాప్టర్లలో తరలించనున్నారు. ఇక్కడ మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఆసియా లోని అత్యంత చిక్కటి సాల్ అడవి కేంద్రమైన సరండేలో ఈ సారి పోలింగ్ నిర్వహించడం ఈసీకి సవాలే. పశ్చిమ సింహ్‌భూమ్ ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది.ఇక్కడ గతేడాది మొత్తం 46 తీవ్రవాద సంఘటనలు చోటు చేసుకోగా, 22 మంది మరణించారు. గతంలో మావోలు ఇక్కడి తాల్కోబాద్ ప్రాంతం లోని 22 గ్రామాలను విముక్త ప్రదేశాలుగా ప్రకటించారు. కానీ భద్రతా దళాలు నిరంతరం ఆపరేషన్లు నిర్వహించి పట్టు సాధించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 15 క్యాంపులను ఏర్పాటు చేశాయి.ప్రజలకు ఓటు హక్కువ కల్పించేందుకు అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. "118 బూత్‌లున్న రోబోకేరా, బింజ్ , తాల్కోబాద్, జరాయికేలా, హంస బేడా, రెంగ్రాథూ, ఛోటా నగర్ వంటి చోట్ల సామగ్రిని ఎయిర్‌డ్రాప్ చేస్తాం.

కొన్ని పోలింగ్ పార్టీలు రోడ్డు మార్గంలో వెళ్లనున్నాయి. ఇక 121 బృందాలను రైళ్లలో తరలించనున్నాం. డ్రైరన్స్ పూర్తయ్యాయి. ఈ ప్రాంతంలో 100 ఏళ్లు దాటిన 62 మంది ఓటర్లు ఉండటం విశేషం. ఇక్కడి వృద్ధులు, వికలాంగులు ఇళ్ల వద్దే ఓటు హక్కు వినియోగించుకొనేలా ఏర్పాట్లు చేశాం. ప్రజలకు అవగాహన కల్పించేందుకు 1,284 చునావ్ పాఠశాలలను నిర్వహించాం" అని జిల్లా కలెక్టర్ కుల్దీప్ వెల్లడించారు. సింహ్‌భూమ్ ఎస్టీ నియోజకవర్గం నుంచి మాజీ సిఎం మధుకోడా సతీమణి గీతా గతంలో గెలిచారు. ఈసారి బీజేపీ టికెట్‌పై ఆమె బరిలోకి దిగనున్నారు. ఇండియా కూటమి ఇంకా అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.

# మాస్ లైన్ మండల కార్యాలయం శంకుస్థాపన చేసిన గుమ్మడి



వైరా ఏప్రిల్ 0 (ఉదయం ప్రతినిధి)::సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి మండల కార్యాలయం కు అమరుడు గండి యాదన్న భవన్ గా నామకరణ చేసి శనివారం నాడు మండల కేంద్రంలో ఆఫీస్ నిర్మాణాన్ని శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని కార్యాలయ స్థలంలో ఎర్రజెండాని ఆవిష్కరించి కార్యాలయానికి యాదన్న స్మారక భవన్ గా పేరు నామకరణం చేశారు .ఈ సందర్భంగా గుమ్మడి నరసన్న మాట్లాడుతూ కామ్రేడ్ యాదన్న దశాబ్దాల కాలం పాటు ఈ ప్రాంత ప్రజల దైనందిన సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అనేకమందికి అండదండగా ఉన్నారని ఆయన స్మారకంగా ఆఫీస్ నిర్మాణం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు . ప్రజ సమస్యలపై పోరాట కేంద్రంగా వర్ధిల్లాలని ఆయన అభిలాషించారు. యాదన్న పేరిట స్మారక భవన్ కు స్థలాన్ని దానంగా ఇచ్చిన బాలు కు ఆయన విప్లవ వందనాలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రజల తరపున నిజాయితీగా పోరాడేందుకు ఇవాళ కమ్యూనిస్టుల అవసరమని ఇలాంటి కమ్యూనిస్టులకు ఒక కేంద్రం కూడా అవసరమని ఈ విప్లవ కేంద్రం నుండి మండల ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించేందుకు అణువుగా మారాలని ఈ బిల్డింగ్ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆదుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు ఈ యాదన్నస్మారక భవనం నుండి మండలంలో ఉన్న ప్రజలందరికీ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల కేంద్రంగా అభివృద్ధి కావాలని అన్నారు. యాదన్న జీవితాంతం అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ఆరోగ్యాన్ని కుటుంబాన్ని సైతం వదిలి పని చేశాడని ఆయన చేసిన త్యాగం మరవకుండా మనందరం ప్రజల తరపున పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో చంద్ర అరుణ ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ నాయని రాజు ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ శివలింగం జాటోత్ కృష్ణ గుమ్మడి సందీప్ రాకేష్ వడ్డే వెంకటేశ్వర్లు తేజ నాయక్ సత్తిరెడ్డి వీరన్న గుమ్మడి సరోజిని సత్తిరెడ్డి నాగేశ్వరరావు యాకోబు షావలి యాదన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రుదయం

సోమవారం, ఏప్రిల్ 08, 2024

# కడియం టార్గెట్‌గా గులాబీ వ్యూహాలు



**వరంగల్ :** వరంగల్ జిల్లా అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలకు కడియం శ్రీహరి టార్గెట్‌గా మారారు. కొంత మంది బాహాటంగా.. మరికొంతమంది సైలెంట్‌గా ఆయనకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేకు రాజకీయంగా ఉచ్చు బిగించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక పార్టీ మారారనే అక్కసు బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తుండగా.. తమ టికెట్టుకు ఎసరు పెట్టి కాంగ్రెస్ లో కీలకమవుతున్నారనే ఆగ్రహం 'హస్తం' నేతల్లో కనిపిస్తున్నది.అనుహ్యంగా కాంగ్రెస్ లోకి జంప్ అయిన కడియం శ్రీహరిని రాజకీయంగా దెబ్బకొట్టేందుకు బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తున్నది. కడియం కావ్యను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. వరంగల్ పార్లమెంట్ సన్నాహాక సమావేశంలో కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకుని నేతలు మాట్లాడటం గమనార్హం. ఈ సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, సారయ్య, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కడియంపై ఓ రేంజ్‌లో ఫైరయ్యారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అయితే కడియం శ్రీహరిని రాజకీయాల్లో ఓడించేది తానేనంటూ వేదిక మీద నుంచి ప్రకటించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలంతా కడియం శ్రీహరి వ్యక్తిగత వ్యవహారం, రాజకీయ జీవితంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రాజకీయంగా అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు. కడియం శ్రీహరి పార్టీకి ద్రోహం చేశారని, ఇదే అంశాన్ని ప్రచారాస్త్రంగా మలుచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తున్నది.కాంగ్రెస్ లోకి వచ్చి.. కూతురికి టికెట్ ఇప్పించుకుంటున్న కడియంపై కాంగ్రెస్ నేతలు సైతం ఆగ్రహంతో ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం కడియం రాకపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. కడియం రావడంతో తమకు ఇబ్బంది అనే భావనలో ఉన్నట్లు సమాచారం. మంత్రులుగా ఉన్న సీతక్క, కొండా సురేఖలు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చ. తన కూతురి రాజకీయ భవిష్యత్తు కోసమంటూ తమ నోటికాడి ముద్ద లాగేసుకున్నారని ఆశావహులు భావిస్తున్నారు. కొందరైతే కడియం పేరెత్తితేనే అగ్గి మీద గుగ్గిలమవుతున్నట్లు చర్చ జరుగుతున్నది. జిల్లా రాజకీయ సమీకరణాలను పట్టించుకోకుండా అధిష్ఠానం తీసుకున్న నిర్ణయానికి తాము విధేయత చూపించాల్సిన అవసరం లేదన్న భావనతో ఎమ్మెల్యేలు ఉన్నారనే చర్చ జరుగుతున్నది. కడియం శ్రీహరి చేరికను ఓ మంత్రి, నలుగురు ఎమ్మెల్యేలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. అయితే పార్టీ పెద్దలు సర్దుబాటు ముచ్చటతో వారు అప్పుడు సరేనన్నా.. ఇప్పుడు సహకరించేది లేదనే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.కాంగ్రెస్ బలంగా ఉన్న వరంగల్ నుంచి కూతురును ఎంపీగా గెలిపించుకునేందుకు శ్రీహరి ఆరాటపడుతున్నారు. దీనికోసం పోరాటం మొదలు పెట్టారు. బీఆర్ఎస్ విమర్శలు, ఆరోపణలపై ఎదురుదాడి చేస్తున్నారు. బీఆర్ఎస్ లక్ష్యాన్ని, కాంగ్రెస్ అంతర్గత ప్రతికూలతలను పసిగట్టిన వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం పెద్దల సూచనలతో కడియం శ్రీహరి తన సీనియారిటీ పక్కన పెట్టి.. కూతురు కావ్యను గెలిపించే బాధ్యతను తీసుకోవాలంటూ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయినిరాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డిల ఇంటికి స్వయంగా వెళ్లి మద్దతు కోరడం గమనార్హం. వరంగల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆరూరి రమేశ్ బరిలో దిగుతుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది స్పష్టత రాలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ బలంగా కనిపిస్తున్న ఈ సెగ్మెంట్లలో టఫ్ ఫైట్ ఉండనుందన్న విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో వరంగల్ స్థానంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొన్నది.

# మరో నలుగురు గ్యారంటీ




**హైదరాబాద్ :** పార్లమెంటు ఎన్నికల వేళ తెలంగాణలో అత్యంత గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది పదేళ్లు రాష్ట్రాన్ని ఏలిన బీఆర్ఎస్సే. అధికారం కోల్పోయిన వెంటనే ఇన్నాళ్లూ ఆ పార్టీలో పదవులు అనుభవించిన నేతలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. అధికారం ఎక్కడ ఉంటే.. తాము అక్కడ అన్నట్లు చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీ మారుతున్నారు. ఇప్పటికే ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు జంప్ అయ్యారు. ఇక కీలక, సీనియర్ నాయకులు సైతం సెలవంటూ వెళ్లిపోతున్నారు. ఇంకా అనేక మంది అధికార పార్టీతో టచ్‌లో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది.ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక విషయంలో అధికార కాంగ్రెస్ కూడా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. గోప్యత పాటిస్తోంది. తుక్కుకూడ సభలో చేరేవారి పేర్లు వెల్లడించడంలేదు. ఇటు గులాబీ భవన్, అటు గాంధీ భవన్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పది మంది వరకు ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ఈమేరకు ఇప్పటికే చర్చలు, సంప్రదింపులు పూర్తయినట్లు గాంధీ భవన్ నుంచి సమాచారం అందుతోంది.గతంలో కాంగ్రెస్‌లో పనిచేసి పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించి పదేళ్ల క్రితం బీఆర్ఎస్‌లోచేరిన నేత కే.కేశవరావు. ఇటీవలే మళ్లీ సొంతగూటికి వచ్చారు. ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరే నేతలు, ఎమ్మెల్యేలను చూసుకోవాల్సిన బాధ్యతలను కేకేకు అప్పటించినట్లు తెలుస్తోంది. ఆ పార్టీతో పదేళ్లు తనకు ఉన్న పరిచయాలతో వీలైనంత ఎక్కువ మందిని కాంగ్రెస్‌లోకి తీసుకురావాలని యత్నిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు కేకే మంతనాలు జరుపుతున్నారని తెలుస్తోంది. టీడీపీ నేతలను కూడా కాంగ్రెస్‌లో చేరుందకు కేకేతో చర్చలు జరుతున్నట్లు సమాచారం.10 సంవత్సరాలు ఒక వెలుగు వెలిగి.. అంతకుముందు ఉద్యమ పార్టీగా మన్ననలు అందుకున్న భారత రాష్ట్ర సమితికి ఇంతటి దుస్థితి రావడానికి కారణం ఏంటి? అసలు ఏం జరిగింది? వీటన్నింటికీ గులాబీ శ్రేణులు నోరు మెదపక పోయినప్పటికీ.. తాజా పరిణామాలను చూస్తే తెలంగాణ భవన్ కు వాస్తు మార్పులు చేయాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల అరెస్టు, ఎమ్మెల్యే, ఎంపీలు వలస వెళ్తుండడంతో.. కేసీఆర్ తెలంగాణ భవన్ వాస్తు పై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ భవన్లోకి ఎంట్రీ తో పాటు ఎగ్జిట్ మార్గాలలో సమూల మార్పులు చేస్తున్నట్టు తెలుస్తోంది.. ఇప్పటివరకు తెలంగాణ భవన్ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలకు భారత రాష్ట్ర సమితి నేతలు వాయవ్య గేటును ఉపయోగించేవారు. ఇకపై వాయవ్య గేటు నుంచి కాకుండా ఈశాన్య గేటు నుంచి రాకపోకలు సాగించాలని కేసీఆర్, ఇతర భారత రాష్ట్ర సమితి కీలక నేతలకు వాస్తు పండితులు సూచించారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈశాన్యం గేటు నుంచి రాకపోకలు సాగించేలా కొత్తగా ర్యాంప్ ఏర్పాటు చేశారు. వాయవ్య గేటు కూడా మూసి వేసినట్టు తెలుస్తోంది. సో.. మొత్తానికి భారత రాష్ట్ర సమితి ఓటమికి ఆ గేటు సరిగా లేకపోవడమే కారణమా? ఇప్పుడు గేటు సరి చేశారు కాబట్టి ఇకపై భారత రాష్ట్ర సమితికి అంతా లాభమే జరుగుతుందా.. పార్లమెంటు ఎన్నికల్లో గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలుచుకుంటుందా? ఏమో దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

# ప్రపంచంలో భారత్ కు అత్యున్నత గౌరవం పెరిగింది

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు దిశనిర్దేశం చేసారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలకు, బిజెపి కార్యకర్తలకు ప్రధాని నరేంద్ర మోదీ, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 1980 ఏప్రిల్ 6వ తేదీన అటల్ బిహారీ వాజ్ పేయి, లాల్ కృష్ణ అద్వానీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగింది. నేడు నరేంద్ర మోదీ నేతృత్వంలో గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రతి కార్యకర్త చాలా సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో పనిచేస్తున్నారు. 1980లో కశ్మీర్ హిందుస్థాన్ కా నహీ కిసి బాప్ కా నినాదంతో ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం అయింది. కాంగ్రెస్ హయాంలో కశ్మీర్ లో జిన్నా రాజ్యాంగం నడిచేది. ఆర్టికల్ 370ని రద్దు చేసి.. నేడు జమ్మూ కశ్మీర్ లో కూడా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు జరుగుతోంది. నరేంద్ర మోదీ గారి నాయత్వంలో ఆర్టికల్ 370 రద్దు చేసి జమ్ము కశ్మీర్ ప్రజలకు అనేక రకాల హక్కులు కల్పించి, అభివృద్ధి చేస్తున్నాం. లాల్ కృష్ణ అద్వానీ హిమాచల్ ప్రదేశ్ లో ఇచ్చిన హామీ ప్రకారం మోదీ నేతృత్వంలో అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగింది. ముస్లిం ఆడబిడ్డలకు సోదరుడుగా మోదీ అన్నిరకాల హక్కులు కల్పించి అండగా నిలబడ్డారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ విధానం ద్వారా ప్రభుత్వ ఫలాలు ప్రతి పేదవాడి అందాలనే లక్ష్యానికి అనుగుణంగా.. నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో పేద మహిళలకు ఇండ్ల నిర్మాణం, వంట గ్యాస్ కనెక్షన్లు, బ్యాంకు అకౌంట్లు ఇవ్వడం, మరుగుదొడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ కార్డులు వంటి అనేక పథకాల ద్వారా సంక్షేమం అందుతోంది.మోదీ ప్రపంచంలో అత్యధిక ప్రజాధరణ కలిగిన నాయకుడిగా నిలిచారు. ప్రపంచంలో భారత్ కు అత్యున్నత గౌరవం పెరిగింది. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిచేలా మోదీ కృషి చేస్తున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీయే కు 400 సీట్లు సాధించే లక్ష్యంతో ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్.. అబ్ కీ బార్ 400 పార్ నినాదాన్ని దేశంలో ప్రతి ఇంటింటా నినదిస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకీ కనుమరుగవుతోంది. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను గాలికొదిలేశారు. గారడీ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీలు ఇచ్చి 100 రోజుల్లోనే అమలు చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. మీరిచ్చిన హామీలు అమలు జరగలే. తెలంగాణ గడ్డమీదకు వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డికి హామీల అమలుపై దృష్టి లేదు.. కాని, పార్టీ ఫిరాయింపులపై మాత్రమే దృష్టి ఉంది. ఫిరాయింపుల చట్టానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారని అన్నారు.

గ్యారంటీలను నమ్మి ప్రజలు ఓటేస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన బాధ్యతను నిర్వర్తించడంలేదు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతోంది. కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైంది.తెలంగాణలో ఆట ఆడేది భారతీయ జనతా పార్టీ మాత్రమే. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు అండగా, అభివృద్ధికి భరోసాగా భారతీయ జనతా పార్టీ నిలుస్తుంది. మీరెన్ని ఎన్ని తప్పుడు ప్రచారం చేసినా.. రాహుల్ గాంధీ, కేసీఆర్ లాంటివారు బిజెపిని ఏం చేయలేరు. నరేంద్ర మోదీ తెలంగాణ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి డబుల్ డిజిట్ తో మెజారిటీ స్థానాలు గెలుస్తుంది. తెలంగాణ అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం భారతీయ జనతా పార్టీ మాత్రమే చేయగలుగుతుంది. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతోంది. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాలు, అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల్లో బిజెపి ని ఒక శక్తిశాలిగా తీసుకెళ్తాం. అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరుతున్నాను. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మెజారిటీ సీట్ల సాధించేలా అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## 41 శాతం పెరిగిన ఇండియన్ బిలియనీర్స్... ఆదాయం

**ముంబై :** ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితా విడుదలైంది. దేశంలో ఫోర్బ్స్ జాబితాలో 200 మంది భారతీయులకు చోటు దక్కింది. గతేడాది ఈ సంఖ్య 169 మంది భారతీయులు ఈ జాబితాలో ఉండగా ఈ ఏడాది అది 200 కు చేరింది. నివేదిక ప్రకారం.. భారత బిలియనీర్ల మొత్తం సంపద 954 బిలియన్ డాలర్లకు చేరింది. గత ఏడాది 675 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దాదాపు 41 శాతం పెరిగింది. దేశంలోని అగ్ర బిలియనీర్లుగా నిలిచిన వ్యక్తుల సంపదలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 116 బిలియన్ డాలర్ల నికర సంపదతో జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. 84 బిలియన్ డాలర్ల సంపదతో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ రెండో స్థానంలో నిలిచారు. తర్వాత స్థానంలో 36.9 డాలర్లతో శివ్‌నాడార్ ఉన్నారు. 33.5 బిలియన్ డాలర్లు సావిత్రి జిందాల్ ఉన్నారు. భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ సావిత్రి జిందాల్. ఆ తర్వాత స్థానాల్లో 26.7 బిలియన్ డాలర్లతో దిలీప్ సంఘ్వీ ఉన్నారు.ప్రపంచ టాప్-10 సంపన్నుల జాబితాలో భారత్ నుంచి ఒక ముఖేష్ అంబానీ మాత్రమే ఉన్నారు. ప్రపంచంలో తొమ్మిదవ అత్యంత సంపన్నుడిగా అంబానీ నిలిచారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ మె?దటి స్థానంలో ఉన్నారు. రెండోస్థానంలో ఎలాన్ మస్క్, మూడో స్థానంలో జెఫ్ బెజోస్ ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో మార్క్ జుకర్‌బర్గ్, లారీ ఎలిసన్, వారెన్ బఫెట్, బిల్ గేట్స్, స్టీవ్ బాల్మెర్, ముఖేష్ అంబానీ, లారీ పేజ్ ఉన్నారు. తాజాగా ప్రపంచ కుబేరుల జాబితాలో కొత్తగా 25 మంది భారతీయులకు చోటు దక్కింది. నరేష్ ట్రెహాన్, రమేశ్ కున్హికన్నన్, రేణుకా జగ్తియాని చోటుదక్కించుకోగా.. జైజు రవీంద్రన్, రోహికా మిస్త్రీ చోటు కోల్పోయారు.

## తుక్కుగూడకు మందమర్రి కాంగ్రెస నేతలు

**మందమర్రి :** చలో తుక్కుగూడ భారీ బహిరంగ సభ జన జాతరకు మందమర్రి కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ లు మాట్లాడుతూ ఈరోజు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందని చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లడం జరిగిందని ఇప్పటికే ఆరు గ్యారెంటీ పథకాలు అమల్లోకి వచ్చాయని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాటకు కట్టుబడి ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు నిలయ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజిని నూగురి రాధా దాసరి స్రవంతి యువజన కాంగ్రెస్ నాయకులు ఆకుల అంజి ఆకుదారిశ్రీనివాస్ అందుగుల లక్ష్మణ్ చిప్పకుర్తి శశిధర్ సలిగంటి జీవన్ సొప్పరి గౌరయ్య శంకర్ పెంచల రాయలంగు కనకరాజు అలుగుల నాగరాజు నూతి అంజి గోపతి లింగయ్య జుమ్మడి శేఖర్ పెద్దపల్లి సత్యనారాయణ మల్లేష్ శంకర్ తదితరులు వెళ్లడం జరిగింది

## దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ పార్టీ

**-భారత దేశాన్ని ప్రపంచం లో అగ్రగామిగా చేయడమే బీజేపీ లక్ష్యం**

**-ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మంథని :** దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ పార్టీ అని,భారత దేశాన్ని ప్రపంచం లో అగ్రగామిగా చేయడమే బీజేపీ లక్ష్యమని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం బీజేపీ కార్యాలయం లో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ బీజేపీ అని, దేశం లో 2 సీట్ల నుండి 303 సీట్ల తో ఎదిగి మూడోసారి ఘన విజయం సాధించనుందని అన్నారు.ఎలాంటి అవినీతి, అక్రమలు లేని ఒకే ఒక పార్టీ బీజేపీ యేనన్నారు. దేశ అభివృద్ధి, ప్రగతి కొరకు మళ్ళీ ప్రజలు బీజేపీ అవకాశం ఇస్తారని ఎందరో త్యాగ జనుల పోరాట ఫలితం బీజేపీ పార్టీ అని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండపాక సత్య ప్రకాష్,సబ్బని సంతోష్, నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, చిలువేరు సతీష్ లతో పాటు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## తెలంగాణలో మరో కొత్త పథకం.. వారికి ఏడాదంతా పని..!



**యాదాద్రి భువనగిరి :** చేనేత కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటీవల లేఖ రాసిన సంగతి తెలిసిందే. నేతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టిందని నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ఆదుకోరా ? ఆయన ప్రశ్నించారు. నేతన్నల బతుకులు ఆగమయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని మండిపడ్డారు. గతంలో మాదిరే నేతన్నలకు చేతినిండా అర్డర్లు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు చేనేత సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు ఈ నేపథ్యంలో ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని నేత కార్మికుల కోసం త్వరలో కొత్తగా ' నేతన్న భరోసా ' పథకాన్ని ప్రవేశపెట్టనుంది. చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సంక్షేమం కోసం కొత్త పథకాన్ని తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు . రాష్ట్రంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ఏర్పాటు, హ్యాండ్‌లూమ్ పార్కు పునరుద్ధరణ, కొత్త పవర్‌లూమ్ క్లస్టర్‌ల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు కొత్త సాంకేతిక వస్త్ర విధానాన్ని ఆవిష్కరించాలనికాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని చేనేత సంఘాలకు పని కల్పించే చర్యలు చేపట్టిందని.. ఇప్పటికే రూ.53 కోట్ల విలువైన వస్త్రాలను కొనుగోలు చేసిందని ఓ ప్రభుత్వ ఉన్నతాధికారి తెలిపారు. గతంలో చేనేత సహకార సంఘాలకు పెండింగ్‌లో ఉన్న రూ.8.81 కోట్ల బకాయిలను విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం టెస్కోలో లభ్యంకాని వస్త్రాలకు నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ తీసుకుంటే తప్ప ప్రైవేటు ఏజెన్సీల నుంచి కొనుగోలు చేసే అవకాశం ఉండదు.

# చక్కని ఆరోగ్యం

## గ్లోయింగ్ స్కిన్ కోసం, గుమ్మడికాయతో ఫేస్ ప్యాక్లు !



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): ఫేస్ మాస్కను తయారు చేయడానికి ఉపయోగించే వాటిలో మూలపదార్థంలో చాలా రకాల పండ్లు %ఁ% కూరగాయలు ఉన్నాయిబీ కానీ కొంతమంది గుమ్మడికాయలను ఎంచుకుంటారు. మరికొంతమంది సాధారణంగా బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బంగాళాదుంప, దోసకాయ, క్యారెట్లు, మొదలైన వాటిని ఎంపిక చేసుకోవచ్చు, కానీ గుమ్మడికాయ అన్ని రకాల చర్మాలకు అనుకూలమైన ఫేస్ ప్యాక్లా అద్భుతంగా పని చేస్తుందని మీకు తెలుసా?అవును, ఇది అన్ని రకాల చర్మాలకు అనుకూలంగా ఉంటుంది. కాబట్టి, మీరు అందమైన చర్మం కోసం మీ ఇంట్లోనే తయారు చేసుకోగలిగే ఫేస్-ప్యాక్ల కోసం ఎదురుచూస్తున్నప్పుడు, మీరు గుమ్మడికాయతో చేసుకోగలిగే ఫేస్-ప్యాక్లను తప్పక ప్రయత్నించండి. మనం ఫేస్-ప్యాక్ల తయారీని ప్రారంభించడానికి ముందు, గుమ్మడికాయ వల్ల కలిగే ప్రయోజనాలను గూర్చి తెలుసుకుందాం !గుమ్మడికాయలో పొటాషియం, కాల్షియం, భాస్వరం, కాపర్, విటమిన్లు %ూ, జు, జ, దీ-6 ఁ% నియాసిన్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల మీ చర్మ ఆరోగ్యాన్ని ఎల్లప్పుడూ కాపాడుతూ ఉంటుంది. గుమ్మడికాయలో ఉండే ఎక్స్-ఫోలియేటింగ్ లక్షణాలు, చనిపోయిన చర్మ కణాలను నెమ్మదిగా తొలగించి, మీ చర్మాన్ని మరింత మృదువుగా, ప్రకాశవంతంగా చేస్తుంది.అలాగే ఇది మీ చర్మ నిర్మాణాన్ని కూడా మెరుగుపరుస్తుంది, అలాగే చర్మంపై ఏర్పడే గీతాలను, ముడుతలను తొలగిస్తుంది. సహజసిద్ధమైన పండ్లు %ఁ% కూరగాయలు మీ చర్మం కోసం అద్భుతాలు చేస్తాయి, ఎందుకంటే ఇవి హానికరమైన రసాయనాలను కలిగి ఉండకపోవడం వల్ల మీ చర్మంపై ఎటువంటి దుష్ప్రభావాలను కలిగి ఉండవు కాబట్టి.ఇక్కడ మీ కోసం, గుమ్మడికాయతో ఇంట్లోనే చేసుకోగలిగే కొన్ని ఫేస్-ప్యాక్ల గురించి తెలియజేశాము. అవేమిటో మీరూ చూడండి !1. గుమ్మడికాయ నిమ్మరసం :నిమ్మకాయలు, విటమిన్-సి సిట్రిక్ యాసిడ్లతో పూర్తిగా నిండి ఉండటం వల్ల అవి సహజమైన బ్లీచింగ్ ఏజెంట్గా పని చేస్తాయి, ఇవి నల్లని మచ్చలను తగ్గించి, మీ చర్మాన్ని ప్రకాశవంతంగా, కాంతివంతంగా మారుస్తాయి.కావలసిన పదార్ధాలు :1 టేబుల్ స్పూన్ గుమ్మడికాయ గుజ్జునిమ్మరసం (కొన్ని చుక్కలు)2-3 విటమిన్ క్యాప్సూల్స్.ఎలా ఉపయోగించాలి:ఒక కప్పులో తీసుకున్న గుమ్మడికాయ గుజ్జుకు, కొన్ని చుక్కల నిమ్మరసాన్ని జోడించి, బాగా కలపండి.ఇప్పుడు, 2-3 విటమిన్ క్యాప్సూల్స్ తెరిచి, పైన ఉన్న మిశ్రమానికి కలపాలి.మీరు ఈ ఫేస్ ప్యాక్ను అప్లై చేసే ముందు, నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి.మీ ముఖము మెడ మీద ఈ ప్యాక్ను సమానంగా అప్లై చేసి, 15-20 నిముషాల పాటు అలానే వదిలివేయండి.ఆ తర్వాత సాధారణ నీటితో మీ ముఖాన్ని శుభ్రంగా కడగాలి.మృదువైన చర్మం కోసం, వారంలో ఒకసారి ఈ ఫేస్-ప్యాక్ను ఉపయోగించండి.2. గుమ్మడికాయ శనగపిండి :శనగపిండి అనేది వివిధ సౌందర్యపరమైన ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఒక అద్భుతమైన చర్మ సంరక్షణ పదార్ధం. శనగపిండిలో ఉండే సహజమైన ఎక్స్-ఫోలియేటింగ్ లక్షణాలు, చనిపోయిన చర్మ కణాలను నెమ్మదిగా తొలగించి, వాటి స్థానంలో కొత్త కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయపడతాయి. ఇది మీ చర్మ టాన్ను తొలగించి, కాంతివంతమైన చర్మం టోన్గా తయారు చేయడంలో సహాయపడుతుంది, అది మీ చర్మాన్ని ప్రకాశవంతముగా, కోమలముగా కనిపించేలా చేస్తుంది.కావాల్సిన పదార్థాలు :1 టేబుల్ స్పూన్ గుమ్మడికాయ గుజ్జు2 టీస్పూన్ల శనగపిండిఒక గిన్నెలో 2 టేబుల్ స్పూన్లు శనగపిండితో, 1 టేబుల్ స్పూను గుమ్మడికాయ గుజ్జును కలపాలి.మీ ముఖము మెడ మీద ఈ ప్యాక్ను సమానంగా అప్లై చేసి, 15-20 నిముషాల పాటు అలానే వదిలివేయండి.అలాగే మీరు కట్ చేసిన దోసకాయ ముక్కలతో మీ కళ్ళను కూడా కప్పుకోవచ్చు.సాధారణ నీటితో మీ ముఖాన్ని శుభ్రంగా కడగాలి.మంచి ఫలితాల కోసం వారంలో ఒక్కసారి ఈ ఫేస్-ప్యాక్ను ఉపయోగించి చూడండి.3. గుమ్మడికాయ, తేనె పాలు :మీ చర్మాన్ని తక్షణమే తేలికగా మార్చడానికి పచ్చిపాలు బాగా సహాయపడుతుంది. ఎందుకంటే ఈ పచ్చిపాలలో ప్రోటీన్లు, ఎంజైమ్లు, ఖనిజాలు %ఁ% లాక్టిక్ ఆమ్లం వంటి వాటితో పూర్తిగా లోడ్ చేయబడుతుంది, ఇవన్నీ చర్మ సౌందర్యాన్ని పెంపొందించేలా దోహదం చేస్తాయి. ఈ పచ్చిపాలు మీ చర్మాన్ని హైడ్రేట్గానూ తేమగానూ ఉంచడంతో పాటు, మీ చర్మం ఎండిపోకుండా కాపాడే ఇతర పదార్ధాలను కలిగి ఉంటుంది.కావలసిన పదార్ధాలు :2 టేబుల్ స్పూన్ల గుమ్మడికాయ గుజ్జుఅర టీస్పూను తేనెఅర టీస్పూను పచ్చిపాలుఎలా ఉపయోగించాలి :అన్ని పైన పేర్కొన్న అన్ని పదార్ధాలను ఒక గిన్నెలో బాగా కలిపి, మృదువైన పేస్టా చేయండి.ఇప్పుడు, మీ ముఖము మెడ మీద ఈ ప్యాక్ను సమానంగా అప్లై చేసి, 15-20 నిముషాల పాటు అలానే వదిలివేయండి.ఆ తర్వాత, గోరువెచ్చని నీటితో మీ ముఖాన్ని శుభ్రంగా కడగాలి.రాత్రి పడుకునే ముందు ఈ ఫేస్ ప్యాక్ను అప్లై చేయాలి.మంచి ఫలితాలను పొందడం కోసం వారంలో 2-3 సార్లు ఉపయోగించండి.

## కొబ్బరినీళ్ల వల్లన ఆరోగ్యానికి హాని

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): కొబ్బరినీళ్లను చాలా ఆరోగ్యకరమైన శీతల పానీయంగా భావిస్తాం. అయితే అటువంటి కొబ్బరినీళ్లు వల్ల మన ఆరోగ్యానికి హాని చేకూరుతుంది అంటే ఎవరూ నమ్మరు. కానీ ఇది వాస్తవం అని అంటున్నాయి పరిశోధనలు. అయితే ఈ కొబ్బరి నీళ్ళలో పోషకాలు ఎక్కువగా ఉండటంతో చాలామంది తమకు నీరసం అనిపించినప్పుడల్లా కొబ్బరి నీళ్ళను ఒక ఆరోగ్య పానీయంగా తీసుకుంటూ ఉంటారు.ఇది మన శరీరంలోని ఎలక్ట్రొలైట్ లెవెల్ ని పెంచుతుంది. తక్కువ క్యాలరీలు ఉండే డ్రింక్ కావడం వల్ల దీన్ని డైట్ ఫాలో అయ్యేవాళ్లు చాలామంది ఉన్నారు. అయితే



ఈ కొబ్బరి నీళ్ళను పరిమితికి మించి తీసుకుంటే చాలా తీవ్ర సమస్యలు వస్తాయి అని అంటున్నారు ఈ కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవడం వల్ల మన శరీరంలోని ఎలక్ట్రొలైట్ లెవెల్స్ అదుపుతప్పి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయని ఈమధ్య జరిగిన పరిశోధనలు తెలియ చేస్తున్నాయి.కొబ్బరినీళ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని పరిమితికి మించి తీసుకోవడం వల్ల కండరాల నొప్పి, అలసట వంటి సమస్యలు ఎదురవుతాయి అని అంటున్నారు. అంతేకాదు కొబ్బరినీళ్లలో ఎక్కువ లాక్సేటివ్ ఉంటుంది కాబట్టి ఈ వాటర్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్నికొన్ని చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఎదురౌడమే కాకుండా యూరినేషన్ ని కూడ బాగా పెంచుతుంది.ముఖ్యంగా డయాబెటిక్ పేషంట్స్ అయితే ఈ కొబ్బరి నీళ్ళకు ఎంత దూరంగా ఉండగలిగితే అంత మంచిది.

ఇందులోని కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండటం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగడంతో అనేక కొత్త అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి. అదేవిధంగా హై టెంపరేచర్ తో బాధపడే వ్యక్తికి మోతాదుకు మించి కొబ్బరినీళ్ళు పట్టించడం కూడ మంచిది కాదు అని వైద్యులు చెపుతున్నారు.అయితే ఆయుర్వేద వైద్యులు మాత్రం కేవలం కొబ్బరి నీళ్ళతో 11 రోజులు ఎటువంటి ఆహారం తీసుకోకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు అని చెప్పే సందర్భాలు కూడ ఉన్నాయి. కానీ ఏది ఎలా ఉన్నా తగు మోతాదులో తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

## శక్తివంతమైన ఆహార పదార్థాలు ఇవే

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): "నేషనల్ హెల్త్ కేర్ అండ్ ది అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ " ప్రకారం, మధుమేహం అనేది ప్రపంచాన్ని వణికిస్తున్న భయంకరమైన వ్యాధి అనడంలో ఆశ్చర్యమే లేదు. ఇది అధిక ఉద్రిక్తత మరియు ఒత్తిడి ఫలితంగా సంభవించవచ్చు లేదా వంశపారంపర్య ప్రాతిపదికన కూడా కలుగవచ్చు. ఒక్కసారి మధుమేహానికి గురైతే దాని పర్యవసానాలు అత్యంత దారుణంగా ఉంటాయి. కనీసం చిన్న దెబ్బ తగిలినా తట్టుకోలేని స్థితికి చర్మం చేరుకుంటుంది. తద్వారా ఏదైనా కీలకమైన ఆపరేషన్లు చేసే సందర్భంలో ఈ మధుమేహం ప్రధాన ఆటంకిగా పరిణమిస్తుంది కూడా. మధుమేహం వేరే ఇతర రోగాలకు కూడా కారణభూతమవుతుంది. మరియు శరీరంలో రోగ నిరోధక శక్తి ని పూర్తిగా హరిస్తుంది అనడంలో అనుమానమే లేదు.కానీ ఏది ఏమైనప్పటికీ, మధుమేహంతో బాధపడుతున్న వారు, ఎప్పటికప్పుడు పరీక్షించుకోవడం ఉత్తమం. ఈ మధుమేహ నియంత్రణా చర్యలలో భాగంగా సరైన పద్ధతుల గురించిన అవగాహన లేకపోతే అనేక ప్రతికూల పరిస్థితులను కూడా ఎదుర్కొనవలసి వస్తుంది. ఒక్కోసారి ప్రాణాతకాలుగా మారే అవకాశాలు లేకపోలేదు.మధుమేహులు పొరపాటున చేసే ఒక తెలియని తప్పు కూడా ప్రమాదకరమైన పరిణామాలను కలిగజేస్తుంది. డయాబెటిస్ రోలర్ కోస్టర్ రైడ్ వంటిది, ఇది మీ ఆలోచనల స్థాయి లేదా అసహజ ఆహారపు అలవాట్లను బట్టి పెరుగుతూ తగ్గుతూ ఉంటుంది.డయాబెటిక్ రోగులు తరచుగా తీసుకునే ఆహార%శీ% విషయంలో ఎప్పుడూ ఒక గందరగోళంలో ఉంటారు. ప్రధాన లక్ష్యం మధుమేహం నియంత్రించడానికి కాదు, తీసుకునే ఆహారాలు మధుమేహానికే కాకుండా గుండె సంబంధిత సమస్యలు కూడా తలెత్తకుండా చూసుకోవలసి ఉంటుంది.క్రింద ఇవ్వబడిన 11 ఉత్తమ ఆహారాలు మధుమేహం నియంత్రించడంలో సహాయపడతాయి మరియు మీరు సంతోషకరమైన జీవితాన్ని ఆస్వాదించడంలో సహాయం చేస్తాయి.ఫాటీ ఫిష్ : కొవ్వు కలిగిన చేపలైన ఆంకోవీస్, సాల్మన్, హెర్రింగ్, మెకెరెల్, మరియు సార్డినెస్ డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరమైన ఆరోగ్యకర కొవ్వు చేపలలో కొన్ని. ఈ.పి.ఎ, మరియు డి.హెచ్.ఎ వంటి ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలతో సమృద్ధిగా ఉండే ఈ చేపలు హృదయస్థితిని కూడా కాపాడుతుంది మరియు మధుమేహం ఫలితంగా సంభవించే గుండె సంబంధిత సమస్యల అవకాశాలను తగ్గిస్తాయి. అంతేకాకుండా, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు రక్తనాళాలను సరిచేసే కణాలను కాపాడడంలో కూడా సహాయం చేస్తాయి, ధమనుల యొక్క పనితీరును మెరుగుపరుస్తాయి మరియు వాపును తగ్గిస్తాయి .ఆకు కూరలు : ఆకు కూరలను తినడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అందరికీ తెలిసిన విషయమే. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు చాలా పోషకమైనవి. ముఖ్యమైన పోషకాలు, ఖనిజాలు మరియు విటమిన్ సి కలిగి ఉన్న కాలే, బచ్చలి కూర మరియు ఇతర ఆకు పచ్చని కూరగాయలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు సూచించబడినవి. రక్తంలోని చక్కెరల స్థాయిని తగ్గించడంలో లేదా నియంత్రించుటలో టైప్ - 2 మధుమేహ రోగులకు లేదా రక్తపోటుతో బాధపడుతున్నవారికి ఎంతగానో సహాయపడతాయి.

ఇవి మంటను తగ్గించే గుణాలను కలిగి ఉంటాయి మరియు జియాక్సా%శీ%థిన్ మరియు ల్యూటెన్ వంటి అనామ్లజనకాల యొక్క గొప్ప మూలంగా ఈ ఆకుకూరలు ఉన్నవి. ఈ అనామ్లజనకాలు కంటిశుక్లాలు మరియు మచ్చల క్షీణత నుండి మీ కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి. ఈ కంటికి సంబంధించిన వ్యాధులు మధుమేహం స్థాయిలు పెరుగుట మూలంగా సంభవిస్తాయి. దాల్చిన చెక్క :అత్యంత సాధారణమైన వంటింటి పదార్ధాలలో దాల్చిన చెక్క కూడా ఒకటి. దాల్చినచెక్క రక్త%శీ%లోని చక్కెరస్థాయిని తగ్గించడం మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సమర్ధవంతమైన ఫలితాలు చూపిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉన్న రోగ నిరోధక తత్వ లక్షణాలు, టైప్-2 మధుమేహం మరియు ఊబకాయానికి సంబంధించిన ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. దాల్చిన చెక్కను 3నెలల వ్యవధిలో వినియోగిస్తే, దీర్ఘకాల మధుమేహం యొక్క స్థాయిని నిర్ణయించే హెమోగ్లోబిన్ ఎ1సి ను నియంత్రించటానికి సహాయపడగలదు. ఇది టైప్-1 మధుమేహం స్థాయిని నియంత్రించడానికి కూడా సహాయపడుతుంది, కాని దాని వినియోగం రోజువారీ 1 టీస్పూన్ కు పరిమితం చేయాలి.గుడ్లు : గుడ్లు పిల్లల నుండి పెద్దవారి వరకు ఏ వ్యక్తైనా ఇష్టపడే ఆహారంలో ఒకటిగా ఉంది. ఇవి ప్రోటీన్ యొక్క గొప్ప వనరులు మరియు ఎక్కువ సేపు మీ కడుపుని ఆకలి లేకుండా శాంత పరచడానికి సహాయపడతాయి. రోజువారీ గుడ్లు తినడం ద్వారా, గుండె సంబంధిత వ్యాధులను సైతం నివారించవచ్చు అని నిపుణులు సూచిస్తుంటారు. అంతేకాకుండా, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుటకు, వాపు తగ్గించడానికి మరియు మంచి హెచ్.డి.ఎల్ కొలెస్ట్రాల్ ను పెంచటానికి మరియు చెడు ఎల్.డి.ఎల్ కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో కూడా సహాయం చేస్తాయి. జియాక్సా%శీ%థిన్ మరియు ల్యూటెన్ వంటి అనామ్లజనకాలు సమృద్ధిగా ఉండే గుడ్లు కళ్ళను అనేక సమస్యలనుండి కాపాడగలదు.పసుపు : పసుపు, సామాన్యంగా కనిపించే వంటింటి పదార్ధం, ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా , అనేక ఔషధ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. పసుపు రంగులో ఉండే కుర్క్యుమిన్, రక్త%శీ% లోని చక్కెర స్థాయిలను, వాపును తగ్గించడంలో సహాయపడుతుంది మరియు గుండె జబ్బుల అవకాశాన్ని తగ్గిస్తుంది. ఇది మధుమేహం వలన ప్రభావితం అయ్యే మూత్రపిండాల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.గ్రీక్ యోగర్ట్ (పెరుగు) : రక్త లోని చక్కెర స్థాయిని నియంత్రించడానికి మరియు హృద్రోగం సమస్యల ప్రమాదాన్ని తగ్గించడానికి, ఈ గ్రీక్ యోగర్ట్ తినడం వలన దాని ప్రోబయోటిక్స్ కంటెంట్ ఎంతగానో సహాయం చేస్తాయి. ఈ పాల పదార్ధం ఊబకాయం తగ్గించడంలో కూడా సహాయపడుతుంది అంతే కాకుండా టైప్ 2 డయాబెటిక్ రోగుల శరీర%శీ% తిరిగి పుంజుకునేలా సహాయం చేస్తుంది. అంతేకాకుండా, పెరుగు కంటే గ్రీక్ యోగర్ట్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది మరియు ప్రోటీన్ కలిగి ఉండడం వలన ఆకలి మీదకు దృష్టి వెళ్ళకుండా చూడగలదు.నట్స్ లేదా తృణ ధాన్యాలు : హాజెల్



నట్స్, బాదం, పెకాన్, బ్రెజిల్ నట్స్, పిస్తా పప్పులు, జీడిపప్పు, మకాడమియా, మరియు అక్రోట్లను మీ మధ్యాహ్న స్నాక్స్ ప్రణాళికలో భాగంగా తీసుకోవడం మూలంగా ఎన్నో ఫలితాలను పొందగలరు. ఇవి ఫైబర్ యొక్క గొప్ప వనరులుగా ఉండడమే కాకుండా తక్కువ కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి. ఈ గింజలు రోజువారీ వినియోగం కారణంగా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో మరియు వాపు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంలో, మరియు ఇన్సులిన్ స్థాయిని తగ్గి%శీ%చడంలో సహాయ పడగలవని అనేక అధ్యయనాలు వెల్లడించాయి.ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ :ఒలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం, ఈ ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ నూనె. టైప్-2 డయాబెటిస్ రోగులకు ఆరోగ్యకర కొలెస్ట్రాల్ స్థాయిని మరియు ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. ఈ నూనె యొక్క వినియోగం జి.ఎల్.పి -1 హార్మోన్ల పెరుగుదలను చూపించింది. తద్వారా గుండె జబ్బు యొక్క ప్రమాదాన్ని తగ్గించినట్లుగా అనేక నివేదికల సారాంశం. ఈ ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ నూనె కూడా పాలిఫేనోల్స్ యొక్క గొప్ప వనరుగా ఉంది. ఇది రక్తనాళాలకు అనుసంధానించబడిన కణాలను కాపాడడంతో పాటు, వాపు మరియు రక్తపోటును తగ్గిస్తుంది. మరియు చెడు క్రొవ్వుల స్థాయిని తగ్గించే ఒక ప్రతిక్షకారిణిగా చెప్పబడింది.ఆపిల్ సైడర్ వెనిగర్ :ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ ను తీసుకోవడం మంచి ఎంపిక. పిండి పదార్ధాలతో కూడిన భోజనంతో కలిపి దీనిని తీసుకున్న ఎడల, ఆపిల్ సైడర్ వెనిగర్ దాదాపు 20% రక్త%శీ%లోని చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. నిద్రకు ముందు రెండు టేబుల్ స్పూన్లు ఆపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవడం వలన రక్తంలో చక్కెర స్థాయి 6% తగ్గింపుకు దారి తీస్తుంది. అంతేకాకుండా, ఇది సంపూర్ణతో కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది మరియు గ్యాస్ట్రోపరేసిస్ యొక్క సంభవనీయతను నిరోధిస్తుంది. ఈ గ్యాస్ట్రోపరేసిస్ ముఖ్యంగా టైప్ 1 డయాబెటిస్ రోగులకు సాధారణంగా కలిగే సమస్య (ఖాళీ కడుపుతో ఉన్న ఎడల). అందువలన, దైనందిక చర్యలో భాగంగా ఒక గాజు నీటిలో, వెనిగర్ ఒక టేబుల్ స్పూన్ జోడించి తీసుకోవడం ఉత్తమం.స్ట్రాబెర్రీలు :యాంటీఆక్సిడెంట్ ఆంథోసియనిన్లతో సమృద్ధమైన, స్ట్రాబెర్రీస్ అత్యంత పోషక పదార్థాలు కలిగిన పండ్లలో ఒకటి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ భోజనం తర్వాత ఇన్సులిన్ స్థాయిని మరియు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇది గుండె జబ్బు యొక్క ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మరియు టైప్ 2 డయాబెటిస్ రోగులకు రక్త లోని చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. స్ట్రాబెర్రీస్ విటమిన్ సి కూడా కలిగి ఉంటాయి, ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి అదనపు ఇన్ఫ్లమేటరీ(మంటను తగ్గించే) ప్రయోజనాలను అందిస్తుంది.వెల్లుల్లి :అపారమైన పోషక ప్రయోజనాలతో ఉన్న వంటింటి పదార్ధాలలో వెల్లుల్లి ఒకటి. ఆహార%శీ%లో రుచిని పెంచడమే కాకుండా, టైప్ 2 డయాబెటిస్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయి, వాపు మరియు చెడు క్రొవ్వులను నియంత్రి%శీ%చడంలో సహాయం చేస్తుంది. ప్రతిరోజూ వెల్లుల్లి తీసుకోవడం ద్వారా రక్తపోటు స్థాయిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.ఇవి రక్త లోని చక్కెరల స్థాయిని నియంత్రించడంలో సహాయపడే కొన్ని ఆహారాలు. మరియు రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల ఫలితంగా ప్రభావితమైన ఇతర అవయవాలను కూడా కాపాడతాయి.ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే, మీ ప్రియమైన వారితో పంచుకోండి. మరిన్ని అప్డేట్స్ కోసం మా పేజీని తరచూ సందర్శిస్తూ ఉండండి.

## కీర దోస తింటే శరీరం చల్ల బడుతుంది

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): కీర దోస తినడం వల్ల వేసవి కాలంలో ఎన్నో ప్రయోజనాలున్నాయి. కీర దోస తినడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది. అనేక పోషకాలు ఉండడం వల్ల శరీరం అనారోగ్యాల బారిన కీర దోస తింటే శరీరం చల్ల బడుతుందికీర దోన తినడం వల్ల వేసవి కాలంలో ఎన్నో ప్రయోజనాలున్నాయి. కీర దోస తినడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది. అనేక పోషకాలు ఉండడం వల్ల శరీరం అనారోగ్యాల బారిన పడకుండా ఉంటుంది. కీర దోస ముక్కలు అప్పుడప్పుడు తింటుంటే వేసవిలో జీర్ణ సమస్యలు తలెత్తవు. కీర దోస చర్మాన్ని



కాంతివంతంగా ఉంచడమే కాకుండా కళ్ల కింద నల్లచారలు రాకుండా కాపాడుతుంది. శరీరం డీ హైడ్రేడ్ అవ్వదు. మ్నొండి వ్యాధి క్యాన్సర్కు అడ్డుకట్ట వేసే గుణాలు కీరదోసలో ఉన్నాయి. రోజూ ఒకటి చొప్పున కీరదోసను తింటే క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు.పడకుండా ఉంటుంది. కీర దోస ముక్కలు అప్పుడప్పుడు తింటుంటే వేసవిలో జీర్ణ సమస్యలు తలెత్తవు. కీర దోస చర్మాన్ని కాంతివంతంగా ఉంచడమే కాకుండా కళ్ల కింద నల్లచారలు రాకుండా కాపాడుతుంది. శరీరం డీ హైడ్రేడ్ అవ్వదు. మ్నొండి వ్యాధి క్యాన్సర్కు అడ్డుకట్ట వేసే గుణాలు కీరదోసలో ఉన్నాయి. రోజూ ఒకటి చొప్పున కీరదోసను తింటే క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు.

## కూల్గా... కుల్ఫీ!

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): వేసవిలో పిల్లలు ఎక్కువగా ఇష్టపడేవి.. ఐస్క్రీమ్స్, కేక్స్. ఆ తరువాత వాటి సరసన చేరేది కుల్ఫీ! మండువేసవిలో చల్లచల్లని కుల్ఫీ తింటే ఉండే హాయే వేరు. కానీ బయట షాప్స్లో కుల్ఫీ కొనాలంటే భయం... ఎలా ఉంటాయో? అందులో ఏమేం కలుస్తాయోనని భయపడే తల్లిదండ్రులు పిల్లలకు కొనివ్వడానికి వెనుకంజ వేస్తారు. అలా బయట కొనివ్వడానికి బదులు... ఇంట్లోనే చేసుకుంటే ఆరోగ్యానికి ఆరోగ్యం.. పిల్లల ఇష్టాన్ని



గౌరవించినవారవుతారు. దీనికి అదనంగా కావాల్సింది కుల్ఫీ మౌల్ట్స్ మాత్రమే! ఇంకెందుకాలస్యం? వాటిని తీసుకుని పిల్లలకు ఇష్టమైన ఫ్లేవర్స్లో చేసి పెట్టండి!పుదీనా, కివీతో...కావల్సిన పదార్థాలు: కివీపండ్లు - మూడు, నిమ్మరసం - పెద్ద చెంచా, కొబ్బరిపాలు - నాలుగుకప్పులు, మొక్కజొన్నపిండి - పెద్ద చెంచా, చక్కెర - అరకప్పు, యాలకులపొడి - అరచెంచా, పుదీనా ఆకులు - పన్నెండు.తయారీవిధానం: అడుగు మందంగా ఉన్న గిన్నెలో కొబ్బరిపాలు, మొక్కజొన్నపిండి కలిపి పొయ్యిమీద పెట్టాలి. పాలు సగం అయ్యాక చక్కెర, యాలకులపొడి వేసి మంట తగ్గించాలి. చక్కెర కరిగిందనుకున్నాక దింపేయాలి. ఇందులో కివీపండ్లు, పుదీనా గుజ్జు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. తరవాత ఓసారి మిక్సీ పట్టి.. కుల్ఫీపాత్రల్లోకి తీసుకోవాలి. గట్టిగా అయ్యాక జాగ్రత్తగా తీసుకుంటే చాలు.మ్యాంగో కుల్ఫీకావల్సిన పదార్థాలు: చిక్కనిపాలు - మూడు కప్పులు, చక్కెర - మూడు టేబుల్స్పూన్లు, కోవా - వంద గ్రా, జీడిపప్పు పొడి - పావుకప్పు, మ్యాంగో ఎమల్షన్ - రెండు టేబుల్ స్పూన్లు (ఇది మామిడి రంగులో, రుచిలో ఉండే ఎసెన్స్. బజార్లో దొరుకుతుంది), కుల్ఫీమౌల్డ్స్- రెండుమూడు.తయారీవిధానం: ముందుగా పాలను బాగా మరిగించి అందులో కోవాను తురిమి వేయాలి. రెండు నిమిషాలయ్యాక చక్కెర వేయాలి. అది కరిగాక జీడిపప్పు పొడి వేసి బాగా కలిపి మంట తగ్గించాలి. పాలు సగం అయ్యేవరకూ మరిగించి పొయ్యి కట్టేయాలి. పాలు బాగా చల్లారాక మ్యాంగో ఎమల్షన్ కూడా కలిపి ఓ నిమిషం మిక్సీ పట్టాలి. తరవాత ఈ మిశ్రమాన్ని కుల్ఫీ మౌల్డ్స్లోకి తీసుకుని మూతపెట్టేసి డీప్ ఫ్రిజ్లో ఉంచాలి. ఎనిమిది గంటలయ్యాక బయటకు తీస్తే మ్యాంగో కుల్ఫీ సిద్ధం.ద్రాక్ష కుల్ఫీకావల్సిన పదార్థాలు: చిక్కనిపాలు - మూడుకప్పులు, చక్కెర - మూడు టేబుల్స్పూన్లు, పిస్తా పొడి - పావుకప్పు, కోవా - వంద గ్రాఎం, టూనోవిన్ ఎసెన్సు - టేబుల్ స్పూను (ఇది బజార్లో దొరుకుతుంది).తయారీవిధానం: పాలల్లో చక్కెర కలిపి పొయ్యిమీద పెట్టి, మరిగించాలి. తరువాత అందులో కోవా తురుమూ, పిస్తా పొడీ వేసి మరోసారి కలిపి పొయ్యిమీద పెట్టాలి. పాలు సగం అయ్యాక దింపేసి టోనోవిన్ వేసి మిక్సీ పట్టాలి. దీన్ని కుల్ఫీమౌల్డ్స్లోకి తీసుకుని డీప్ ఫ్రిజ్లో ఉంచాలి. ఆరేడు గంటలయ్యాక ఆ మౌల్డ్స్ని తిరగేస్తే కుల్ఫీ రెడీ.రోజ్ కుల్ఫీకావల్సిన పదార్థాలు: చిక్కనిపాలు- మూడు కప్పులు, చక్కెర - మూడు టేబుల్స్పూన్లు, బాదంపొడి - పావుకప్పు, కోవా - వంద గ్రా, రోజ్ సిరప్ - టేబుల్ స్పూను, రూ అఫ్జా - టేబుల్ స్పూను (ఈ రెండూ బజార్లో దొరుకుతాయి).తయారీవిధానం: పాలల్లో చక్కెర వేసి మరిగించాలి. తరువాత అందులో కోవా తురుము, బాదంపొడి వేసి బాగా కలిపి పాలు సగం అయ్యాక పొయ్యిమీద నుంచి దింపేయాలి. అవి చల్లారాక రోజ్ సిరప్, రూ అఫ్జా వేసి బాగా కలిపి ఓసారి మిక్సీ పట్టాలి. ఇలా చేసుకున్న మిశ్రమాన్ని కుల్ఫీమౌల్డ్స్లోకి తీసుకుని ఎనిమిది గంటలపాటు డీప్ ఫ్రిజ్లో ఉంచితే సరిపోతుంది.చాక్లెట్ కుల్ఫీకావల్సిన పదార్థాలు: డార్క్ చాక్లెట్ తురుము - తగినంత, చక్కెర - తగినంత, కండెన్సడ్ మిల్క్- ఒక్కోటి అరకప్పు చొప్పున, పచ్చికోవా- 3/4 కప్పు, పాలు- 1 లీటరు.తయారీవిధానం: పాలు మూడింట ఒక వంతు అయ్యేవరకూ మరిగించాక కోవా, కండెన్సడ్ మిల్క్లను కూడా వేసి మరో ఐదునిమిషాలు కలుపుతూ ఉడికించాలి. తరువాత చక్కెర, చాక్లెట్ తురుము కూడా వేసి కలిపి మరో రెండు నిమిషాలు ఉడికించాక దించేయాలి. ఈ మిశ్రమం చల్లారాక కుల్ఫీ మౌల్డ్లలో పోసి ఐదారుగంటలపాటు డీప్ ఫ్రీజర్లో ఉంచాలి.

# ‘హిజాబ్’ ఉదంతంలో న్యాయం.. బాధితులకు రూ. 146 కోట్ల పరిహారం!

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 2017లో ఇద్దరు ముస్లిం మహిళలకు అవమానం జరిగింది. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత వారికి న్యాయం లభించింది. ఇందుకు పరిహారంగా బాధితులకు 17.5 మిలియన్ అమెరికన్ డాలర్లు చెల్లించడానికి న్యూయార్క్ పోలీస్ డిపార్ట్ మెంట్ అంగీకరించింది. వివరాల్లోకి వెళితే 2017లో స్థానిక చట్టాలను, నిబంధనలను అతిక్రమించారనే ఆరోపణలతో న్యూయార్క్ పోలీసులు ఇద్దరు ముస్లిం మహిళలను అరెస్టు చేశారు. ఆ తరువాత వారిని జైలుకు పంపే ముందు నిబంధనలలో భాగంగా వారికి ఫొటోలు తీశారు. వీటిని మగ్ షాట్ అంటారు. ఈ ఫొటోల కోసం పోలీసులు ఆ మహిళల హిజాబ్‌ను తొలగించారు. దీనిని బాధిత మహిళలు అవమానంగా భావించారు.




ఈ ఉదంతంపై బాధితులు 2018లో కోర్టును ఆశ్రయించారు. కోర్టులో బాధితురాలి తరపు న్యాయవాది మాట్లాడుతూ బాధితుల మత విశ్వాసాలను పరిగణించకుండా పోలీసులు వారి హిజాబ్ తొలగించి తీవ్రంగా అవమానించారని, వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. ఈ కేసు నేపథ్యంలో మగ్ షాట్ నిబంధనలపై అమెరికా అంతటా చర్చ జరిగింది. దీనిపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో 2020లో మగ్ షాట్ నిబంధనలలో పోలీసులు పలు మార్పులు చేశారు. ఈ ఫొటోల కోసం ముస్లిం మహిళలు హిజాబ్ తొలగించనవసరంలేదని, ముఖం కనిపించేలా ఉంటేచాలని పేర్కొన్నారు. ఈ నిబంధన మిగతా మతాల వారికీ వర్తిస్తుందని, సిక్కులు కూడా తమ టర్బన్‌ను తొలగించాల్సిన అవసరం పోలీసులు వివరించారు. ఆదేళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం పోలీసులు బాధిత మహిళలతో పాటు గతంలో ఈ విధంగా ఇబ్బంది పడిన వారికీ కూడా పరిహారం చెల్లించేందుకు అంగీకరించారు. ఈ ఇద్దరు బాధిత మహిళలకు ఒక్కొక్కరికీ 7 వేల నుంచి పది వేల డాలర్ల చొప్పున మొత్తం 17.5 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు న్యూయార్క్ పోలీస్ డిపార్ట్ మెంట్ అంగీకరించింది. మన రూపాయల్లో ఇది సుమారు రూ. 146 కోట్లకు సమానం.

# ప్రజలకు హై అలర్ట్.. ఈ రాష్ట్రాలవారికి వడదెబ్బ ముప్పు

**ఢిల్లీ:** వేసవి కాలం కావడంతో దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే చాలా చోట్ల ఎండవేడిని తట్టుకోలేక ప్రజలు పిట్టల్లా రాలుతున్నారు. అత్యవసరం అయితే తప్పా బయటకి వెళ్లవద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ తాజా హెచ్చరిక ఆందోళన కలిగిస్తోంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గతంలో ఎన్నడూ లేనివిధంగా పెరుగుతాయని.. వివిధ రాష్ట్రాలకు వడగాలుల ముప్పు ఉందని ఐఎండీ అంచనా వేసింది. వాటిల్లో తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, యానాం తీర ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్, రాయలసీమ, బీహార్, తెలంగాణ, జార?ండ్, ఉత్తర కర్ణాటక, ఒడిశా, విదర్భ సహా వివిధ రాష్ట్రాల్లో ఆది, సోమ వారాల్లో వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. హీట్‌వేవ్‌తో పాటు ఏప్రిల్ 7, 8 తేదీలలో సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లలో వడగళ్ళ వాన కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న ప్రాంతాలను



ఐఎండీ అధికారులు విడుదల చేశారు. కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ.. రాబోయే రెండున్నర నెలల్లో భారత్ తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటుందని అంచనా వేశామన్నారు. “ఇది మనందరికీ సవాలు విసిరే అంశం. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం భారత్. ప్రస్తుతం తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటున్నందునా.. భారత్ అన్నింటికీ ముందుగానే సిద్ధం కావాలి. ఎన్నికల సమయం కావడంతో పోలింగ్ సిబ్బంది ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలి” అని ఆయన అన్నారు. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో వేడిగాలుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ చీఫ్ మోహపాత్ర తెలిపారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. ఏప్రిల్-జూన్ కాలంలో చాలా ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు వచ్చే అవకాశం ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పది నుంచి 20 రోజుల పాటు వేడిగాలులు వీస్తాయని ఆయన చెప్పారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం

జైపూర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ( నిప్పులు చెరిగారు. దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరిస్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు.

**ఈ ఎన్నికలు చాలా కీలకం: సచిన్ పైలట్**

కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా



మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు.

**బీజేపీ హయాంలో విపక్షాలే టార్గెట్: ప్రియాంక**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జారా?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు “న్యాయ్ పాత్ర” అనే పేరు పెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంతమాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.

**దేశం కొందరి సొత్తు కాదు..**

ప్రధాని నరేంద్ర మోదీ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కారని, ప్రతిపక్ష నేతలను బీజేపీలో చేర్చుకునేందుకు రకరకాల వ్యూహాలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈరోజు మన దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తున్నారు, మన రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్ర జరుగుతోంది అని సోనియా గాంధీ ఆరోపించారు. ఇది నియంతృత్వ పరిపాలన, దీనికి మనమందరమూ సమాధానం ఇవ్వాలని అన్నారు. తనకు తానే గొప్పవాడినని భావించుకుంటూ.. దేశం గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని పేర్కొన్నారు. దేశం కొందరి సొత్తు కాదనీ, అందరికీ చెందుతుందని, మన పూర్వీకులు దాని కోసం రక్తాన్ని చిందించారని అన్నారు. విపక్ష నేతలను బెదిరించి బీజేపీలో చేరేలా చేసేందుకు రకరకాల వ్యూహాలు పన్నుతున్నారని సోనియా గాంధీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీని అబద్ధాల నాయకుడు అని అభివర్ణించారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఆయన ఏ చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరారు. మీరు మూడింట రెండొంతుల మెజారిటీ ఇస్తే.. ఈ దేశ రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రధాని మోదీ, ఆయన వ్యక్తులు, ఆర్ఎస్ఎస్ చెబుతున్నాయని ఖర్గే అన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 200 సీట్లలో గెలవడం కూడా కష్టమే

**బెంగళూరు :** ఆర్ఎస్ఎస్ అంతర్గత సర్వే ప్రకారం వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 200 సీట్లు కూడా గెలవదని, రాష్ట్రంలో ఎనిమిది సీట్లు కూడా దాటదని కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ‘లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 200 సీట్లు కూడా రావని ఆర్ఎస్ఎస్ అంతర్గత సర్వే చెబుతోంది. అంతర్గత పోరుతో రాష్ట్ర బీజేపీ పద్నాలుగు,పదిహేను సీట్లలో ఎలా గెలుస్తుందని ప్రశ్నించారు. కమలం ఎనిమిది లోక్‌సభ స్థానాలు దాటడం కష్టమేనని’ జోస్యం చెప్పారు.

ఇన్ని అబద్ధాలా?

కర్ణాటకకు కరువు సాయం విషయంలో హోం మంత్రి అమిత్ షా అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించిన ఖర్గే.. కరువు సాయం కోరుతూ సీఎం సిద్ధరామయ్య ‘ప్రధాని, కేంద్ర హోంమంత్రి, ఆర్థిక మంత్రి (సహాయం కోరుతూ)తో భేటీ అవ్వడం అబద్ధమా? ఐఎంసీటీ (ఇంటర్ మినిస్ట్రీరియల్ కేంద్ర బృందం) కర్ణాటకలో సర్వే చేసి కేంద్రానికి నివేదిక సమర్పించడం అబద్ధమా? ఆ తర్వాత నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశాన్ని నిర్వహించి, కర్ణాటకలో కరువును అధిగమించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను లిఖితపూర్వకంగా ప్రశంసించడం అబద్ధమా? అని ప్రశ్నలు సంధించారు. అమిత్ షా ఎందుకు ఇలా అబద్ధాలు ఆడుతున్నారోనని అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు

## అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి



**న్యూయార్క్:** అమెరికాలో మరో భారతీయ విద్యార్థి మృతి చెందాడు. ఓహియో స్టేట్ క్లీవ్‌లాండ్‌లో ఉమా సత్యసాయి గద్దె అనే విద్యార్థి చనిపోయాడు. ఈ విషయాన్ని న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం తెలిపింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు ‘ఎక్స్’ ఖాతాలో పేర్కొంది. ఉమా సత్యసాయి గద్దె స్వస్థలం, ఇతర నేపథ్యం గురించి తెలియాల్సి ఉంది. అయితే విద్యార్థి మృతదేహాన్ని సాధ్యమైనంత త్వరగా స్వస్థలానికి పంపేందుకు అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది. ఇదిలా ఉంటే.. ఈ ఏడాదిలో ఇది పదవ భారతీయ విద్యార్థి మరణం. మరీ ముఖ్యంగా.. ఇండియానా పర్డ్యూ యూనివర్సిటీ స్టూడెంట్ నీల్ ఆచార్య, జార్జియాలో వివేక్ సైనీ హత్య ఘటనలు షాక్‌కి గురి చేశాయి. అదే సమయంలో భారతీయ, భారత సంతతి విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని దాడులు సైతం జరిగాయి. మరోవైపు అమెరికా ప్రభుత్వం సైతం ఈ ఘటనల్ని సీరియస్‌గా తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

## కాంగ్రెస్ మేనిఫెస్టోపై కేరళ సీఎం తీవ్ర విమర్శలు



**తిరువనంతపురం:** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శలు గుప్పించారు. మత, హిందుత్వ రాజకీయాలను ఎదుర్కొవటంలో కాంగ్రెస్ పార్టీ విఫలైమైందన్నారు. సీఎం పినరయి శనివారం అలప్పుజలో మాట్లాడారు. ‘సీపీఐ(ఎం) మేనిఫెస్టోలో దేశంలో విభజన సృష్టించే? సీఏఏను రద్దు చేయాలనే ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మాత్రం దానికి సంబంధించి ప్రస్తావన లేదు. సీఏఏ విషయంలో కాంగ్రెస్ మౌనం వహించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం, మనీలాండరింగ్ చట్టం (పీఎంఎల్ఏ) వంటి కఠినమైన చట్టాలను రద్దు చేస్తామని సీపీఐ(ఎం) హామీ ఇచ్చింది’ అని సీఎం విజయన్ తెలిపారు. సీఏఏ చట్టంపై కాంగ్రెస్ పార్టీ కనీసం బహిరంగ విమర్శలు కూడా చేయలేదన్నారు. సీఏఏపై కాంగ్రెస్ పార్టీ వైఖరిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు కూడా సింఘ్ పరివార్ విధానాలకు దగ్గరగా ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయటం వల్ల భవిష్యత్తులో దేశ ప్రజలకు ఏ ఉపయోగం ఉండదని అన్నారు. బీజేపీ తీసుకువచ్చిన పలు చట్టాలను లెఫ్ట్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, వాటికే ఓటు వేయాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని తెలిపారు. మొత్తం 20 స్థానాలు ఉన్న కేరళలో రెండు దఫాల్లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగి.. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## గుళ్లో వేడుక.. కుప్పకూలిన 120 అడుగుల రథం

**బెంగళూరు:** బెంగళూరు రూరల్ పరిధిలోని అనేకల్‌లో శనివారం(ఏప్రిల్ 6)జరిగిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఘోర ప్రమాదం జరిగింది. ఏకంగా 120 అడుగుల ఎత్తున్న రథం ఒక్కసారిగా కుప్పకూలింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు. హుస్కుర్ మద్దురమ్మ గుడి వార్షికోత్సవ వేడుకలో ఈ ప్రమాదం జరిగింది. రథం కూలిపోయినపుడు అక్కడ వేలాది మంది భక్తులున్నారు. రథాన్ని తాళ్లతో కట్టి పైకి లేపడానికి ప్రయత్నించినపుడు అదుపు తప్పి కిందపడిపోయింది. ఎత్తైన రథాల ఊరేగింపునకు హుస్కుర్ మద్దురమ్మ టెంపుల్ చాలా పాపులర్. దశాబ్దం క్రితం ఈ గుడి వార్షికోత్సవంలో వందల రథాలను ఊరేగించేవారు. అయితే ప్రస్తుతం ఈ సంఖ్య 10కి పడిపోవడం గమనార్హం.



## ఒక్క నిర్ణయం వందేళ్ల గమనాన్ని నిర్దేశిస్తుంది

**రాజస్థాన్:** దేశంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. జాతీయ పార్టీల కీలక నేతలు సైతం నువ్వా నేనా అన్నట్లు ఎలక్షన్ క్యాంపెయిన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోదీ దేశం మొత్తం పర్యటిస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని అజ్మీర్ బహిరంగ సభలో పాల్గొన్నారు. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. కొన్నిసార్లు పౌరులు తీసుకునే నిర్ణయం రాబోయే 100 సంవత్సరాల గమనాన్ని నిర్దేశిస్తుంది. అలాంటి అవకాశం ఇప్పుడు ఎన్నికలు రూపంలో ఒకటి వచ్చిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఏప్రిల్ 6న స్థాపించారు. పార్టీ నేటికి 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా.. పుష్కర్ ప్రాంతాన్ని సందర్శించే అవకాశం రావడం యాదృచ్ఛికమని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించడానికి బీజేపీ పాటు పడుతోందని.. 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యమవుతుందని అన్నారు. బీజేపీ పాలనలో రాజస్థాన్ అభివృద్ధి ఉన్నత శిఖరాలకు చేరుకుందని మోదీ అన్నారు. రాజస్థాన్‌లో ఏప్రిల్ 19, 26న రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. 12 లోక్‌సభ స్థానాలకు మొదటి దశలో ఏప్రిల్ 19న, మిగిలిన 13 స్థానాలకు ఏప్రిల్ 26న రెండో దశలో పోలింగ్ జరగనుంది. మొదటి దశలో, గంగానగర్, బికనీర్, చురు, జుంజును, సికార్ , జైపూర్ రూరల్, జైపూర్, అల్వార్, భరత్‌పూర్, కరౌలీ-ధోల్‌పూర్, దౌసా, నాగౌర్‌లలో ఓటింగ్ జరగనుంది. రెండో దశలో టోంక్-సవాయి మాధోపూర్, అజ్మీర్, పాలి , జోధ్‌పూర్, బార్మర్, జలోర్, ఉదయ్‌పూర్, బన్స్వారా, చిత్తోర్‌గఢ్, రాజ్‌సమంద్, భిల్వారా, కోట, ఝులావర్-బరన్ ప్రాంతాల్లో ఓటింగ్ జరుగుతుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 25 స్థానాలకు గాను 24 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఒకటి గెలుచుకుంది.

**‘ఫ్లాప్ చిత్రం’ రిపీట్.. రాహుల్, అఖిలేష్ జోడీపై మోదీ వ్యంగ్యోక్తులు**

2017లో ఇద్దరి భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ, అప్పటి ‘ఫ్లాప్ ఫిల్మ్’ మరోసారి రిలీజ్ అవుతోందని చమత్కరించారు. తమకు గట్టిపట్టున్న చోట్ల కూడా గ్రేండ్ ఓల్డ్ పార్టీకి అభ్యర్థులు దొరకడం కష్టంగా ఉందన్నారు. “నేను మొదటిసారి ఇలాంటి ఎన్నికలను చూస్తున్నాను. విపక్షాలు గెలుపు కోసం పోటీ చేయడం లేదు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.